www.ninadam.co.in

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం

24-1-2024

సంపుటి : 20 సంచిక : 135

పేజీలు : 12 + 24

వెల : రూ. 6/-

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## రాహుల్ యాత్ర అసోంలో అడ్డగింత

- అడుగుడుగనా బారికేడ్లు ఏర్పాటు
- గౌహతి సిటీలోకి రాకుండా నిషేధాజ్ఞలు
- రాహుల్ నక్సల్స్ పంథా అనుసరిస్తున్నారు
- మండిపడ్డ సిఎం హిమంత బిశ్వశర్మ
- రాహుల్‌పై కేసు పెట్టాలని పోలీసులకు ఆదేశం
- తన యాత్రతో బిజెపిలో భయం పట్టుకుందన్న రాహుల్



**గౌహతి :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో జరుగుతున్న భారత్ జోడో న్యాయ్ యాత్రను అస్సాం పోలీసులు అడ్డుకున్నారు. కాంగ్రెస్ కార్యకర్తలు గువాహటి నగరంలోకి ప్రవేశించకుండా సరిహద్దుల వద్ద బారికేడ్లను ఏర్పాటుచేశారు. అయినప్పటికీ దూసుకురావడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. ఈ క్రమంలో ఇరు వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. సోమవారం మధ్యాహ్నం తర్వాత రాహుల్ యాత్ర అస్సాం నుంచి నాగాలాండ్‌లోకి ప్రవేశించిన విషయం తెలిసిందే. తిరిగి మంగళవారం ఉదయం ఇరు రాష్ట్రాల సరిహద్దుకు చేరుకున్న రాహుల్.. స్థానిక యువతతో సంభాషించారు. అక్కడి నుంచి గువాహటి నగరానికి బయల్దేరారు. అయితే, కాంగ్రెస్ పార్టీ తమ యాత్ర మార్గాన్ని మార్చుకోవాలని అంతకుముందు అస్సాం ప్రభుత్వం ఆదేశించింది. ట్రాఫిక్ కారణాల దృష్ట్యా గువాహటిలో యాత్రకు అనుమతించడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఉదయం వెల్లడించారు. నగర బైపాస్ మీదుగా వెళ్లాలని సూచించారు. కానీ, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున గువాహటి చేరుకున్నారు. దీంతో వారిని అడ్డుకునేందుకు పోలీసులు బారికేడ్లు ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. బారికేడ్లను దాటుకుని కార్యకర్తలు దూసుకొస్తుండగా పోలీసులు వారిని నిలువరించే ప్రయత్నం చేశారు. ఆ సమయంలో రాహుల్ గాంధీ అక్కడే ఉన్నారు. ఈ ఉద్రిక్తతలపై రాహుల్ మాట్లాడుతూ..ఇదే మార్గంలో బజ్‌రంగ్ దళ్ యాత్ర చేపట్టింది. భాజపా చీఫ్ నడ్డాజీ ర్యాలీ నిర్వహించారు. అప్పుడు మిగతా 2వ పేజిలో..

## బిల్లులు రాక అయోమయంలో సర్పంచులు..!




- హామీలు నమ్మి అప్పు చేసాం...
- ఈనెల చివరితో పదవీకాలం పూర్తయ్యేనా..?
- నిధులు విడుదల చేయండి మహాప్రభు...
- సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడో..?

3

## ఆర్థికస్థితి

జీఎస్టీ స్లాబులపై చర్చించాలి - బడ్జెట్ కేటాయింపుల్లో సమతుల్యత రావాలి

# గాడిన పడేనా

*దేశంలో యువతకు ఉద్యోగాలను కల్పించాలంటే ప్రజలకు మౌలిక వసతులు కల్పించే ప్రాజెక్టులు పెద్దఎత్తున చేపట్టడం కీలకం. భవిష్యత్‌లో ప్రభుత్వ ఖజానాకు స్థిర ఆదాయం రావాలన్నా, పెద్దఎత్తున ప్రైవేటు పెట్టుబడులను రావాలన్నా ఇందులో ప్రభుత్వ పెట్టుబడులు ముఖ్యం. ఎన్నికల ముందు ప్రవేశ పెట్టనున్న ఓటాన్ అకౌంట్‌లో ఇలాంటి కసరత్తు జరగాలి. అది కొత్తగా ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత సాకారం కావాలి. ఆర్థిక నిపుణులు సైతం మౌలిక సదుపాయాల కల్పనలో పెట్టుబడుల అవసరాన్ని పలుమార్లు ప్రస్తావించారు. దీంతో పాటు ద్రవ్యలోటును అధిగమించడం, ఆత్మ నిర్భర భారత్ సాధించే దిశగా అడుగులు వేయడం వంటి అంశాలు ఈ బడ్జెట్‌లో కీలకం కావాలి.*




**ఈ సవాళ్లను ఎలాంటి పరిష్కార మార్గాలు చూపుతారో చూడాలి. గత కొంతకాలంగా జీఎస్టీ వసూళ్లు పెరుగుతుండటం ప్రభుత్వం సమర్థతగా అంచనా వేస్తోంది.**

**న్యూఢిల్లీ, జనవరి 23 (నినాదం న్యూస్) :** ఇదంతా ప్రజల జీవనప్రమాణాలు పెరిగాయన్న ధోరణిలో ఉంది. ప్రతి పనికి జిఎస్టీ వసూలు చేయడం దారుణం కాక మరోటి కాదు. ఇన్సూరెన్స్‌పైనా జిఎస్టీ వసూళ్లు సామాన్యులకు భారంగా మారింది. ఇదంతా అభివృద్ధికి సూచిక అన్న రీతిలో ప్రధాని మోడీ భావిస్తున్నారు. ప్రజల ఆదాయాలు మునుపటి స్థాయిలో లేని కారణంగా జిఎస్టీ స్లాబులను తగ్గించాలన్న డిమాండ్ వస్తోంది. అయితే, డిమాండ్‌ను బడ్జెట్‌లో చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకోసం కొన్ని రాయితీలు ప్రకటించడం అనివార్యం కావాలి. కరోనా సంక్షోభం తర్వాత అన్నీ ఇప్పుడిప్పుడే సర్దుకుంటున్నాయి. ఈ సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు బూస్టింగ్ ఇచ్చే బాధ్యత కేంద్ర ఆర్థిక మంత్రిపై ఉంటుంది. ఇలాంటి ప్రతికూల సమయంలో పెడుతున్న బడ్జెట్ తయారీ విషయంలో మంత్రి నిర్మలా సీతారామన్ ఆచితూచి ఆడుగేయాల్సి ఉంది. బాగా దెబ్బతిన్న రంగాలను గాడిలో పెట్టాల్సిన సమయం కావడంతో ముఖ్యంగా ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెంచేందుకు ఎలాంటి నిర్ణయాలు, కేటాయింపులు చేయాలన్నదే చాలా కీలక అంశం. దేశంలో సంఘటిత, అసంఘటిత రంగాలలో అనేక మంది ఉద్యోగాలు, ఉపాధిని కోల్పోయి కనీసం బతుకు బండిని నడిపించడానికి కూడా చాలా అవస్థలు పడ్డారు. వారికి ఆశాదీపంలా బడ్జెట్ ఉంటుందని అందరూ ఆశిస్తున్నారు. బడ్జెట్ అనగానే సగటు మనిషి ఎదురు చూసేది ఆదాయపు పన్ను శ్లాబు గురించే. వార్షికాదాయం రూ. 5లక్షల వరకు పన్ను మినహాయింపు కల్పించాలన్న డిమాండ్ చాలా ఏళ్లుగా ఉంది. అయినా, గత కొన్ని బడ్జెట్‌ల నుంచి ఆ ఊసే లేకుండా పోయింది. 2వ పేజిలో..

## ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం

మేనిఫెస్టో కమిటీ భేటీలో మంత్రి శ్రీధర్ బాబు



**హైదరాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్):** ఎన్నికల ముందు ఒక మంచి మేనిఫెస్టో అందించగలిగామని ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం మంత్రి అధ్యక్షతన టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ... రాష్ట్రంలో మిగతా 2వ పేజిలో..

## పన్నుల హేతుబద్ధతతోనే రామరాజ్యం !

4



## రాముడి స్ఫూర్తితోనే సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్

రాష్ట్రపతి ద్రౌపది ముర్మకు లేఖలో మోడీ



## సిఎం రేవంత్‌తో ఎమ్మెల్యేల భేటీ

సిఎంను నివాసంలో కలుసుకున్న నలుగురు ఎమ్మెల్యేలు



**హైదరాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్) :** సీఎం రేవంత్ రెడ్డిని ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంగళవారం ఆయన నివాసంలో కలిశారు. సీఎం దావోస్ పర్యటన మిగతా 2వ పేజిలో..

## ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు

# ఒక్క సీటూ రాదు

- కాళేశ్వరం అక్రమాలపై విచారణ నడుస్తోంది
- అవినీతిపరులు జైలుకెళ్లక తప్పదు
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



### వచ్చే నెలనుంచే ఉచిత విద్యుత్

- 200 యూనిట్ల వరకు అమలు చేస్తాం
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడి

*కరెంట్ బిల్లులపై రాష్ట్ర ప్రజలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు హామీ అమలు చేస్తామని రాష్ట్ర రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు.*

**హైదరాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్) :**అవినీతి, అక్రమాలకు కేరాఫ్‌గా ఉన్న మాజీ మంత్రి జగదీశ్ రెడ్డికి జైలు తప్పదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. కేటీఆర్, కవితకూ కారాగారం తప్పదని పేర్కొన్నారు. మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. భూ దోపిడీ దారుదు జగదీశ్ రెడ్డికి తనను విమర్శించే స్థాయి లేదని అన్నారు. జగదీశ్ రెడ్డి రేపో, మాపో జైలుకు వెళ్లడం ఖాయమని చెప్పారు. జగదీశ్ రెడ్డి లీడర్ కాదని కేసీఆర్ దగ్గర బ్రోకర్ అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు వేల ఓట్ల మెజార్టీతో బయటపడ్డ జగదీశ్ రెడ్డిది తనపై విమర్శలు చేసే స్థాయి కాదన్నారు. జగదీశ్ రెడ్డి హంతకుడు, దోపిడీదారు, అవినీతి పరుడని విమర్శించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో స్కూటర్ మీద తిరిగిన జగదీశ్ రెడ్డికి మెయినా బాద్ మండలంలో 80 ఎకరాల ఫాంహౌస్ ఎక్కడిదని ప్రశ్నించారు. నాగారంలో రూ. 60 కోట్లు పెట్టి ఇల్లు ఎలా కట్టారన్నారు. కేటీఆర్, హరీశ్ రావు, సంతోష్? రావుకు మతి భ్రమించిందని, మెంటల్ ఆస్పత్రికి పోవడం పక్కా అని అన్నారు. అవినీతి కేసుల్లో విచారణ జరుగుతోందని,ఎంతటి వారైనా ఉపేక్షించమని అన్నారు. ఎంపి ఎన్నికల్లో బిఆర్ఎస్ ఖాళీ కాబోతోందని, ఆ పార్టీకి ఒక్కటంటే ఒక్కసీటు కూడా దక్కదని అన్నారు. బిఆర్ఎస్‌కు అభ్యర్థులు దొరకడం కూడా కష్టమేనని మంత్రి అన్నారు. తాము ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రెండు పథకాలను ప్రారంభించామని, వచ్చే నెల నుంచి 200 యూనిట్ల లోపు వినియోగదారులకు ఫ్రీ కరెంటును అమల్లోకి తెస్తామని అన్నారు. ప్రతి రోజూ దాదాపు రూ. 10 కోట్లు వెచ్చించి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామని చెప్పారు. రెండు నెలల్లో సబ్సిడీపై గ్యాస్ సిలిండర్ అందించబోతున్నామని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం విద్యుత్ వ్యవస్థను నాశనం చేసిందని, నష్టాల ఊబిలోకి నెట్టేసిందని కోమటిరెడ్డి ఆరోపించారు. 82 ఏండ్ల యంగ్ ఆఫీసర్ ప్రభాకర్ రెడ్డిని సీఎండీగా నియమించిన ఘనత బీఆర్ఎస్ మిగతా 2వ పేజిలో..

## నేతాజీ మృతి మిస్టరీ తేల్చరేం

- ఏళ్లు గడుస్తున్నా మయ్యాడో తెలియదు
- దర్యాప్తు చేస్తామన్న బిజెపి నోరు మెదపడం లేదు
- నేతాజీ జయంతి సభలో సిఎంమమతా బెనర్జీ విమర్శలు



**కోల్‌కతా:** నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అదృశ్యమై ఏళ్లు గడుస్తున్నా.. ఆయనకు ఏమైందనే విషయం కాని, ఆయన మరణించిన తేదీ కాని దేశ ప్రజలకు ఇప్పటికీ తెలియకపోవడం అవమానకరమని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పేర్కొన్నారు. నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు చేస్తామని మిగతా 2వ పేజిలో..

## జనవరి 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు

గత చేదు అనుభవాలతో సిఆర్‌పిఎఫ్‌కు భద్రత



2

## సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

- 25న హైదరాబాద్‌తో బూత్ లెవల్ మీటింగ్
- ముఖ్య అతిథిగా హాజరవుతున్న ఖర్గే



2

## నల్లగొండ బిఆర్ఎస్‌లో ముసలం?

- గుత్తా తీరుపై జగదీశ్ ఆగ్రహం
- ఓటమికి కారణం ఆయనేనంటూ వ్యాఖ్యలు
- రంగంలోకి దిగి సర్దిచెప్పిన కెటిఆర్
- కొడుకు ఎంపి సీటు కోసం గుత్తా పట్టు




2

## ప్రత్యేకహోదా కోసం ఏం చేశారో చెప్పండి

- బిజెపికి ఊడిగం చేస్తున్న వారు ఎలా పోరాడతారు
- ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో అధికార పార్టీ విఫలం
- శ్రీకాకుళం పర్యటనలో వైఎస్ షర్మిల విమర్శలు

**శ్రీకాకుళం:**ప్రత్యేక హోదా సాధిస్తామని అన్నవారు ఎక్కడ పోయారని పిసిసి చీఫ్ షర్మిల ప్రశ్నించారు. అధికార పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపిలు బిజెపికి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. ఏపీ ప్రజలు బీజెపికి చెందిన ఒక్క ఎమ్మెల్యేను గాని ఎంపీని గానీ గెలిపించారా అని అడిగారు. కానీ 23 మంది లోక్‌సభ సభ్యులు, రాజ్యసభ సభ్యులందరూ బీజేపీకి మిగతా 2వ పేజిలో..





## భూదాన్‌పోచంపల్లికి నకిలీల బెడద

- ఇక్కత్ ప్రింటెడ్ చీరల అమ్మకం
- నకిలీలపై ఫిర్యాదుతో విజిలెన్స్ దాడులు

**భూదాన్ పోచంపల్లి ఇక్కత్ చీరలకు నకిలీచెద పట్టింది. ఇక్కడి షాపుల్లో చీరలు అంటే నమ్మకంగా కొనుగోలు చేస్తారన్న బరోసాతో కొందరు సూరత్ నకిలీ ఇక్కత్ ప్రింటెడ్ చీరులు అమ్ముతున్నారు.**

మిగతా 2వ పేజిలో..

## భక్తజనసంద్రంగా అయోధ్య

- భారీగా తరలివస్తున్న భక్తులు
- బాలరాముడి కోసం ఉదయం నుంచే క్యూ
- ఉదయం 3లక్షల మందికి దర్శనం



**అయోధ్య:** ప్రాణప్రతిష్ఠ రోజు కేవలం విఐపలకు మాత్రమే దర్శనమిచ్చిన అయో ధ్య బాలరాముడు మంగళవారంన ఉంచి సామాన్యులకు దర్శనమిచ్చారు. భవ్యమంది రంలో కొలువైన బాలరాముడిని దర్శించు కునేందుకు మంగళవారం భక్తులు పోటె త్తారు. అయోధ్య పురవీధులన్నీ రామభ క్తులతో నిండిపోయాయి. శ్రీరాముడి దర్శ నానికి సామాన్య భక్తులకు అనుమతి ఇస్తు న్నారు. దీంతో తెల్లవారుజామున 3 గంటల నుంచే భక్తులు మెయిన్ గేటు వద్ద బారులు తీరారు. ఉదయం ఏడు గంటల నుంచే భక్తుల్ని నిర్వాహకులు అనుమతిస్తున్నారు. మరోవైపు ఆలయం బయట భారీగా భక్తుల ఎక్కువగా ఉంది. అవసరమైతే స్వామివారి దర్శన సమయాన్ని పొడిగించాలని రామజ న్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ యోచిస్తోంది. రామ్ లల్లా దర్శనం కోసం రెండు స్లాట్‌లు కేటాయిస్తున్నట్లు ట్రస్ట్ ప్రకటించింది. 2వ పేజిలో..

# ఆర్థికస్థితి గాడిన పడేనా

ఇటీవల జరిపిన ఓ సర్వేలో బడ్జెట్‌లో 40 శాతం మంది పన్ను ఊరట గురించే ప్రస్తావించడం బట్టి వారి ఆకాంక్షను అర్థం చేసుకోవచ్చు. పైగా కొవిడ్ కారణంగా ఆదాయాలు పడిపోయిన నేపథ్యంలో ఈసారి ఈ డిమాండ్ మరింత బలంగా వినిపిస్తోంది. వేతన జీవికి ఊరట కల్పించే ఈ నిర్ణయంపై ఆర్థికమంత్రి ఆలోచనల ఎలా ఉన్నాయో చూడాలి. అతలాకుతలమైన దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టే విధంగా ఈ బడ్జెట్ ఉంటుందా? కుదేలైన సామాన్య, మధ్యతరగతి ప్రజలకు ఊరటనిచ్చే నిర్ణయాలు ఉంటాయా? వరాలు ప్రకటిస్తారా లేక పన్నులు వడ్డిస్తారా? లాంటి ఎన్నో ప్రశ్నలు ప్రతి ఒక్కరిలో ఉన్నాయి. అటు ప్రభుత్వ, ప్రతిపక్ష, పారిశ్రామిక వర్గాల్లోనే కాకుండా ఇటు సామాన్య ప్రజలు సైతం ఈ బడ్జెట్‌పై ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కూడా ఇంతకుముందెన్నడూ లేనిదిగా ఈ బడ్జెట్ తయారు చేస్తున్నట్లు ప్రకటించడంతో అందరికీ కేంద్ర బడ్జెట్ పై ఆశలు, అంచనాలు పెరిగిపోయాయి. కరోనా పుణ్యమా అని మన ఆరోగ్య సంరక్షణ వ్యవస్థలో లోటుపాట్లు బయటపడ్డాయి. ఈ పరిస్థితుల్లో ఆరోగ్య సంరక్షణకు కేటాయింపులు పెంచాల్సి ఉంది. ఇతర దేశాలతో పోలిస్తే ఆరోగ్య సంరక్షణకు మన దేశం వెచ్చిస్తున్న మొత్తం తక్కువగా ఉందనే చెప్పాలి. భవిష్యత్‌లో కరోనా లాంటి వైరస్‌లు వచ్చే ముప్పును దృష్టిలో ఉంచుకుని ఆరోగ్య సంరక్షణ వ్యవస్థను చక్కదిద్దు కోవాలి. జీడీపీలో కనీసం ఈ రంగానికి 2.5 శాతం కేటాయింపులు జరపాలి. వైద్య రంగానికి విడిగా ఒక 'నిధి' ని ఏర్పాటు చేయడంతో పాటు వైద్య రంగంలో పరిశోధనలకు మరిన్ని నిధులు ఇవ్వాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వ వైద్య రంగంలో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ బలోపేతం చేయాలి. ప్రస్తుతం జీడీపీలో 1.4 శాతంగా ఉన్న వైద్య రంగ వ్యయాన్ని 2024 నాటికి 4శాతానికి పెంచే దిశగా కేంద్ర ప్రభుత్వం విధించుకున్న లక్ష్యాన్ని అందుకునేలా కేటాయింపులు ఉండాలి. ఉపాధి, ఉద్యోగ అవకాశాల పెంపు, అసంఘటిత రంగాలు బలోపేతం చేయడం, మార్కెట్ గిరాకీ పెంచడం, దెబ్బతిన్న అన్ని రంగాలను గాడిలో పెట్టడం, పన్నుల భారం వేయకుండా, జనాల కొనుగోలు శక్తి పెంచేలా నిర్ణయాలు, కేటాయింపులు ఉండాల్సిన కీలక బడ్జెట్ ఇది. కరోనా కారణంగా ఎక్కువ దెబ్బపడింది టూరిజంపైనే. ప్రత్యేకించి విమానయానం, హోటళ్ల బిజినెస్ దారుణంగా దెబ్బతిన్నది. లక్షల మంది నిరుద్యోగులుగా మారారు. ఆ రంగాలను ఆదుకునేందుకు వాటిలో ఈక్విటీ పెట్టుబడులు పెట్టడం, పన్ను రిబేట్లు, పన్ను రాయితీలు కల్పించడం చాలా అవసరం. అదేవిధంగా భారీ వివాహాల వంటి ఎలాంటి వేడుకలు లేకపోవడంతో ఈవెంట్ మేనేజ్‌మెంట్ రంగం కుంగిపోయింది. ఆ రంగానికి అండగా నిలిచే ప్రయత్నం కూడా ప్రభుత్వం చేయాలి. ఉపాధి కల్పనకు మరో ప్రధాన రంగం రియాల్టీ ,హౌసింగ్. దేశంలో అసంఘటిత రంగానికి చెందిన కోట్లాది మంది కార్మికులు ఈ రంగంపై ఆధారపడి ఉన్నారు. ముఖ్యంగా ఎంఐజీల అర్హత, ప్రిన్సిపల్, వడ్డీ తిరిగి చెల్లింపు పరిమితులు పెంచితే ఈ రంగంలో డిమాండ్ పెరుగుతుంది. రియాల్టీ, హౌసింగ్ రంగంపై ఆధారపడ్డ సిమెంట్, ఐరన్, పెయింట్ వంటి ఇతర ఉప రంగాలు ప్రభావితమై ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. దీని ద్వారా మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి జనాలకు పనులు పెరిగితే వాళ్లకు కొనుగోలు శక్తి మెరుగ వుతుంది. దీని ద్వారా మార్కెట్‌లో డిమాండ్ పెరుగుతుంది. పారిశ్రామిక రంగంలో ఉపాధి పెంచే ఉద్దీపనాలు ఈ బడ్జెట్ లో ఉండాలని ఆ వర్గాల ప్రతినిధులు ఆశిస్తున్నారు. ముఖ్యంగా మైక్రో, స్మాల్, మీడియం స్కేల్ పరిశ్రమ పన్నుల చెల్లింపుల విషయంలో ఒక ఏడాది పాటు రాయితీలు ప్రకటించాలని కోరుకుంటున్నారు. మన దేశంలో 50 శాతంఎగుమతులు మైక్రో, స్మాల్, మీడియం స్కేల్ సంస్థల ద్వారా జరుగుతున్నాయి. కాబట్టి వాటి ఉత్పత్తులపై ఎక్స్‌పోర్ట్ ట్యాక్స్ తగ్గించాలి. గడిచిన కొన్ని నెలలుగా జీఎస్టీ వసూళు పెరిగినప్పటికీ, మార్కెట్లో గిరాకీ లేకపోవడంతో పరిశ్రమల టర్నోవర్ పెరగడం లేదు. ఉపాధి అవకాశాలు పెరిగితేనే మార్కెట్లో కొనుకోలు శక్తి పెరిగి గిరాకీ ఏర్పడుతుంది. బీమా, పింఛన్ విభాగాల్లో 49శాతం వరకు విదేశీ పెట్టుబడులను అనుమతిస్తున్నారు. ఈ రంగంలో ఎఫ్‌డీఐలను 75 శాతం వరకు అనుమతించాలన్నది దీర్ఘకాల డిమాండ్. ఈ నేపథ్యంలో ఆ రంగంలోకి విదేశీ పెట్టుబడులు మరింతగా వస్తే ఉపాధి అవకాశాలు పెరుగుతాయి. మరోవైపు ప్రస్తుత సంక్షోభ పరిస్థితులలో పరిశ్రమలకు కావలసిన 'వర్కింగ్ కాపిటల్'ను సమకూర్చడానికి ప్రభుత్వ రంగ బ్యాంకులను బలోపేతం చేయాలి. అలాగే ప్రభుత్వ బ్యాంకుల్లో మొండి బాకీలు మార్చి నాటికి 12.5 శాతానికి పెరుగుతాయన్న అంచనాలు ఉన్నా యి. వాటి నిరోధానికి సంబంధించి కూడా బ్జడెట్‌లో ప్రస్తావిం చాల్సిన అవసరం ఉంది. ప్రస్తుత పరిస్థితులలో పన్నులు పెంచి ప్రజ లపై భారం వేయడం ఏమాత్రం మంచి ఆలోచన కాదు. ట్యాక్సులు పెంచితే మార్కెట్‌లో డిమాండ్ పడిపోయే ప్రమాదం ఉంది. అందు కని కేంద్రం ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా ఆదాయం పెంచు కోవాలి. ఇన్‌ఫ్రాస్టక్చర్, ఆటోమొబైల్, రిటైల్, ఇతర రంగాలపై పన్నుల విధానంలో మార్పులు చేయకపోవడమే మేలు. తిరిగి ఆర్థిక పరిస్థితి పట్టాలెక్కాలంటే ఈ సమయంలో ఉద్యోగ అవకాశాలు పెంచేవిధంగా, మార్కెట్ గిరాకీ పెరిగే బడ్జెట్ రావాలి.

## ప్రత్యేకహోదా కోసం

# ఏం చేశారో చెప్పండి

బానిసలు అయ్యారని ఘాటుగా స్పందించారు. ఏపీనీ ఈరోజు బీజేపీ ఏలుతోందన్నారు. ప్రత్యేక హోదా ఎందుకు ఇవ్వరని బీజేపీని జగన్ ఒక్కరోజైనా ప్రశ్నించింది లేదన్నారు. కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హోదా తెస్తామన్నారు.. మరి ఇచ్చిన హామీ ఏమైంది.. దీనికి సమాధానం చెప్పాలని నిలదీశారు. వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టి రాజకీయంగా దూకుడు పెంచారు. ఇచ్ఛాపురం నుంచి తన యాత్రను చేపడతానన్నారు. అందులో భాగంగా ఇచ్ఛాపురంలో ప్రజలతో మమేకమయ్యారు. కాంగ్రెస్ పార్టీ వైఎస్ఆర్ పై కేసు పెట్టిందని ఆరోపిస్తున్నారు. కానీ అది నిజం కాదు. వాస్తవం వేరే ఉందన్నారు. సోనియా గాంధీ, రాజశేఖర్ రెడ్డిని ఎంతగా గౌరవిస్తుందో ఆమెను కలిసినప్పుడు నాకు అర్థం అయిందన్నారు. రాజీవ్ గాంధీ చనిపోయాక ఆయన పేరు కూడా సీబీఐ లిస్టులో చేర్చారు అన్నారు. ఆ బాధ ఎలా ఉంటుందో నాకు తెలిసికూడా రాజశేఖర్ రెడ్డి పేరు పెట్టగలనా అని తన చేతిలో చేయి పెట్టి కళ్ళల్లోకి చూసి చెప్పారన్నారు. ఇది తెలియక చేసిన పొరపాటు కావచ్చు, తెలిసి చేసింది అయితే కాదన్నారు. ఇది రాజశేఖర్ రెడ్డి రక్తం, రాజశేఖర్ రెడ్డి బిడ్డ చెబుతున్న మాట అని ప్రజలకు తెలియజేశారు. రాజశేఖర్ రెడ్డి ఏ రోజు బీజేపీ సిద్ధాంతాలతో ఏకీభవించలేదు. ఎందుకంటే బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని ఆరోపించారు. ఈరోజు ఏపీలో జరుగుతున్న పరిస్థితులు గమనిస్తే చాలా బాధాకరంగా ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ఎమ్మెల్యేలందరూ బీజేపీకి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. అంతే కాకుండా ఆ పార్టీకి బానిసలు అయిపోయారని స్పందించారు. ఏపీ ప్రజలను కూడా ఆ పార్టీకి బానిసలు చేయాలని చూస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్ మేలు కోరుకుంటున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని చెప్పుకొచ్చారు. రాజశేఖర్ రెడ్డి గారి ఆఖరి కోరిక రాహుల్ గాంధీని ప్రధాని చేయడం అని పేర్కొన్నారు. మనసుపెట్టి ప్రజలంతా ఆలోచించండి.. రాజశేఖర్ రెడ్డి బిడ్డను ఆశీర్వదించండని కోరారు.

# నేతాజీ మృతి మిస్టరీ తేల్చరేం

హామీ ఇచ్చిన భాజపా ప్రభుత్వం.. దాన్ని ఇంతవరకు నిలబెట్టుకోలేదని విమర్శించారు. 'ఎన్నో ఏళ్లు గడుస్తున్నా.. నేతాజీ చనిపోయిన తేదీ తెలియకపోవడం దేశ దురదృష్టం. ఆయనకు ఏమైందో మనకు తెలియదు. నిజంగా దేశానికి ఇది సిగ్గుచేటని మమతా బెనర్జీ పేర్కొన్నారు. నేతాజీ 127వ జయంతి సందర్భంగా కోల్‌కతాలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించిన ఆమె.. భాజపా ప్రభుత్వంపై విరుచుకు పడ్డారు. నేతాజీ అదృశ్యంపై దర్యాప్తు చేస్తామని అధికారంలోకి వచ్చే ముందు భాజపా హామీ ఇచ్చింది. 20 ఏళ్లుగా నేతాజీ జన్మదినం నాడు జాతీయ సెలవు ప్రకటించాలని ప్రయత్నాలు చేస్తున్నా అవి విఫలమయ్యాయి. నన్ను క్షమించండి' అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. రామమందిరంలో బాల రాముడి విగ్రహ ప్రాణప్రతిష్ఠ సందర్భంగా కేంద్ర ప్రభుత్వ కార్యాలయాలకు ఒక పూట సెలవు ప్రకటించడాన్ని ప్రస్తావించిన దీదీ.. ఈ రోజుల్లో రాజకీయ ప్రచారానికీ సెలవు ప్రకటిస్తున్నారంటూ విమర్శలు గుప్పించారు. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన వారికి మాత్రం ఏమీ చేయడం లేదని విమర్శించారు. భారత స్వాతంత్య్ర సమరంలో కీలక పాత్ర పోషించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ అదృశ్యమైన ఘటన ఏడు దశాబ్దాలుగా మిస్టరీగానే మిగిలిపోయింది. 1945, ఆగస్టు 18న తైపిలో విమాన ప్రమాదంలో బోస్ మరణించారనే వాదన ఉంది. నేతాజీకి చెందినవిగా చెబుతోన్న చితాభస్మం నింపిన పాత్రను 1945 సెప్టెంబరు నుంచి టోక్యోలోని రెంకోజి ఆలయంలో భద్రపర్చారు. నేతాజీ మరణంపై భారత ప్రభుత్వం ఇప్పటివరకు మూడు దర్యాప్తు కమిషన్లు వేసింది. కాంగ్రెస్ హయాంలో రెండు, భాజపా ప్రభుత్వంలో ఏర్పాటుచేసిన ఓ కమిటీ ఇచ్చిన నివేదికలు భిన్నంగా ఉన్నాయి. దీంతో అస్థికలను భారత్‌కు తెప్పించి, డీఎన్ఏ పరీక్ష నిర్వహించాలని బోస్ కుటుంబీకులు డిమాండ్ చేస్తున్నారు.

## సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ సన్నద్ధం

**హైదరాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్) :**రానున్న సార్వత్రిక ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సన్నాహాలు మొదలుపెట్టింది. దీనిలో భాగంగా ఈనెల 25వ తేదీ నుంచి రాష్ట్రస్థాయిలో కార్యకర్తల సమావేశాలు ప్రారంభించనుంది. సంస్థాగతంగా కార్యకర్తలను ఉత్తేజపర్చేందుకు పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే స్వయంగా ఆఫీస్ బేరర్ల మీటింగ్‌ల్లో పాల్గొననున్నారు. వీటిలో భాగంగా తొలి సమావేశం తెలంగాణలో జరగనుంది. ఇటీవలే ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎల్‌బి స్టేడియంలో జరిగే బూత్‌లెవర్ మీటింగ్‌లో ఖర్గే పాల్గొంటారు. జనవరి 28వ తేదీన ఉత్తరాఖండ్, 29న ఒడిస్సా, ఫిబ్రవరి 3న ఢిల్లీ, 4న కేరళ, 10న హిమాచల్ ప్రదేశ్, 11న పంజాబ్, 13న తమిళనాడు, 15న ఝార్ఖండ్ సమావేశాలు నిర్వహించ నున్నారు. ఈ విషయాన్ని ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. బూత్ నుంచి రాష్ట్రస్థాయి వరకు కేడర్‌తో ఖర్గే సమావేశమవుతారని తెలిపారు. వచ్చే ఎన్నికలకు వారిని సమాయత్తం చేస్తారన్నారు. ఇటీవల జనవరి 4వ తేదీన జరిగిన ఓ సమావేశంలో ఖర్గే మాట్లాడుతూ రేయింబవళ్లూ శ్రమించి 2024లో ప్రజలకు ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఇవ్వాలని పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. విభేదాలను పక్కన పెట్టాలని, మీడియాలో పార్టీ అంతర్గత విషయాలను ప్రస్తావించవద్దని ఆయన శ్రేణులకు సూచించారు.

# భక్తజనసంద్రంగా అయోధ్య

ఉదయం 7గం. నుంచి 11.30 వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 7 గం. వరకు రెండు దఫాలుగా భక్తులను అనుమతిస్తామని ప్రకటించారు. దీంతో భక్తులు భారీగా తరలివచ్చారు. ఇప్పటికే అయోధ్యలో ఉన్న భక్తులు కాకుండా కొత్తగా వస్తున్న భక్తులతో అయోధ్య కిటకిటలాడింది. ఇకపోతే రామ్‌లల్లాకు రోజుకు ఆరుసార్లు హారతి నిర్వహిస్తారు. ఇందుకోసం భక్తులకు పాస్‌లు జారీ చేస్తారు. ఇప్పటి వరకు రామ్‌లల్లాకు రోజుకు రెండు హారతులు ఉండేవి. ఇకపై రోజుకు ఆరు హారతులు ఉంటాయని రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తెలిపింది. అలాగే రోజుకో వస్త్ర అలంకార విశేషం ఉంటుందని ప్రకటించింది. అంచనాలను నిజం చేస్తూ తొలి రోజునే అయోధ్య రామమందిరానికి భక్తులు పోటెత్తారు. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ఉదయం సమయంలో సుమారు మూడు లక్షల మంది భక్తులు బాలరాముడిని దర్శనం చేసుకున్నారు. అంతే సంఖ్యలో భక్తులు ఆలయం బయట దర్శనం కోసం వేచి చూస్తున్నారు. భక్తులు భారీగా పోటెత్తడంతో అధికారులు రద్దీని నియంత్రించేందుకు ఏకంగా 8 వేల మంది భద్రతా సిబ్బందిని మోహరించాల్సి వచ్చింది. దర్శనాన్ని వాయిదా వేసుకోవాలని కూడా అధికారులు విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తోంది. తెల్లవారు జామున మూడు గంటల నుంచే భక్తులు రామాలయానికి క్యూకట్టారని స్థానికులు తెలిపారు. అయోధ్య వాసులే కాకుండా, పొరుగు జిల్లాలైన లఖ్‌నవూ, బారాబంకీ, గొండా, బహ్రెయిచ్, ఉన్నావ్, గోరఖ్‌పూర్ నుంచి భక్తులు బాలరాముడి దర్శనం కోసం తరలివచ్చారు. ఉదయం ఏడు గంటలకు ఆలయ ద్వారాలు తెరుచుకోగానే భక్తులు పోటెత్తారు. భక్తుల రద్దీని నియంత్రించేందుకు అయోధ్యలో ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేశారు. రద్దీ నియంత్రణ కోసం ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేశారు. భక్తులు వేచి చూసేందుకు ఓ ప్రాంతం సిద్ధం చేశాం. అక్కడి నుంచి క్రమపద్ధతిలో భక్తులను ఆలయంలోకి అనుమతిస్తున్నట్లు అయోధ్య డివిజనల్ కమిషనర్ గౌరవ్ దయాళ్ మీడియాకు తెలిపారు. రద్దీ నిర్వహణ కోసం యూపీ స్పెషల్ ఫోర్సెస్‌కు, ఇతర భద్రతా సిబ్బందికీ ప్రత్యేక సూచనలు చేశామని అయోధ్య ఐజీ ప్రవీణ్ కుమార్ తెలిపారు. మా బాధ్యత క్రౌడ్ మేనేజ్‌మెంట్ అయినప్పటికీ పోలీసింగ్ విధులు కూడా ఉన్నాయి. అయితే, భక్తులతో కటువుగా ఉండొద్దని సిబ్బందికి సూచనలు ఇచ్చాము. భక్తుల సౌకర్యం కోసం అన్ని చర్యలూ తీసుకుంటున్నాం అని ప్రవీణ్ కుమార్ తెలిపారు. శ్రీరామ జన్మభూమి తీర్థ ట్రస్టు ప్రకటన ప్రకారం, భక్తులను ఉదయం 7 నుంచి 11.30 వరకూ దర్శనానికి అనుమతిస్తారు. ఆ తరువాత మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకూ మళ్లీ దర్శనాలను అనుమతిస్తారు. స్వామి వారికి నైవేద్యంగా భక్తులు పళ్లు, పాలను సమర్పించవచ్చని ట్రస్టు పేర్కొంది. ఆలయ వర్గాలు స్వామి వారికి రోజుకో అలంకరణ చేయనున్నాయి. సోమవారం తెలుపు, మంగళవారం ఎరుపు, బుధవారం ఆకుపచ్చ, గురువారం పసుపుపచ్చ, శుక్రవారం లేత పసుపుపచ్చ, శనివారం నీల వర్ణం దుస్తుల్లో స్వామివారు దర్శనమిస్తారు. ఇక ప్రత్యేక సందర్భాల్లో కూడా బాలరాముడి అలంకరణలో మార్పులు ఉంటయాని ట్రస్టు వారు తమ మార్గదర్శకాల్లో పేర్కొన్నారు.

# ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటూ రాదు

సర్కారుకే దక్కిందని చెప్పారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ పవర్ ప్రాజెక్టులు, చత్తీస్ గఢ్ నుంచి కరెంటు కొనుగోళ్లను నామినేషన్ పద్ధతిన కాంట్రాక్టుకు ఇచ్చి 70వేల కోట్ల రూపాయల నష్టం చేసిన పెద్దమనిషి ప్రభాకర్ రావు అని ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి మీటింగ్ ఏర్పాటు చేసి రమ్మంటే ప్రభాకర్ రావు దాక్కున్నారని ఆరోపించారు. ఆయన ఎక్కడ దాక్కున్నా పోలీసులు వయస్సును చూడకుండా అరెస్టు చేసి తీరుతారని చెప్పారు. 200 యూనిట్లలోపు ఉచితంగా కరెంటు ఇవ్వకపోతే తమ ఇంటికి వెళ్లాలని జగదీశ్ రెడ్డి మాట్లాడటంపై కోమటిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఎన్నికలకు ముందు కేసీఆర్ నిరుద్యోగులకు రూ. 3016 భృతి ఇస్తామని ప్రకటించారని, తాము రెచ్చగొట్టి ఉంటే కేసీఆర్ ఫాం హౌస్ ఉండేదా..? అని ప్రశ్నించారు. నగరంలోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ మంగళవారం సమావేశమైంది. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు సభ్యులు శ్రీధర్ బాబు, రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ, ఇతర నేతలు పాల్గొన్నారు. ఎన్నికల వేళ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ హామీల అమలుపై చర్చించిన కమిటీ.. ఉచిత విద్యుత్ అమలుపై కీలక నిర్ణయం తీసుకుంది. వంద రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుతామని కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం హామీల అమలుపై గాంధీ భవన్‌లో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా నెరవేర్చుతామన్నారు. వచ్చే నెల నుంచి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీని అమలు చేస్తామన్నారు. ఇప్పటికే రెండు హామీలను అమలు చేశామని పేర్కొన్నారు. హామీల అమలుపై ఎలాంటి సందేహాలు అవసరం లేదన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడుతామని మంత్రి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతుందన్నారు మంత్రి కోమటిరెడ్డి. గత ప్రభుత్వం కారణంగా లాభాల్లో ఉన్న రాష్ట్రం అప్పుల్లో కూరుకుపోయిందని ఆరోపించారు. అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు, నిరుద్యోగ భృతి లాంటి ఎన్నో హామీలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు. త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో కేసీఆర్ పార్టీకి ఒక్క సీటు కూడా రాదని జోస్యం చెప్పారు. లక్ష కోట్లను కాళేశ్వరం ప్రాజెక్టు పేరిట నీళ్లపాలు చేశారని విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ కోసం మంత్రి పదవిని తాను వదులుకున్నానని, అలాంటి తనపై బీఆర్ఎస్ నేత జగదీశ్‌రెడ్డి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్ కేంద్రాల్లో అక్రమాలతోపాటు చత్తీస్‌గఢ్‌లో కరెంటు కొనుగోళ్లలో అవినీతి బయటపడుతుందన్న భయంతోనే తనపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లోపు అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. గత కొన్ని రోజులుగా ఉచిత విద్యుత్ హామీ అమలుపై బీఆర్ఎస్ నేతలు తెలంగాణ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తున్నారు. కొత్త ఏర్పాటైన రోజు నుంచే ఎన్నికల హామీలను అమలు చేయాలని మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావులు.. సీఎం రేవంత్ రెడ్డిని, మంత్రి కోమటిరెడ్డిని డిమాండ్ చేస్తున్నారు. రైతుబంధు నిధుల విడుదల తక్షణమే జరపాలని ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చిన బీఆర్ఎస్ నేతలు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ హామీ ఏమైందని వీలు చిక్కినప్పుడల్లా నిలదీస్తున్నారు. అయితే గత ప్రభుత్వం చేసిన అప్పులు, ప్రాజెక్టులు, కరెంట్‌పై విధివిధానాలను పూర్తి స్థాయిలో పరిశీలించిన తరువాత సాధ్యమైనంత త్వరగా ఉచిత విద్యుత్ ను అమలు చేసి అక్కాచె÷-లలెమ్మలకు ఆర్థిక భారం తొలగిస్తామని చెబుతూనే ఉన్నారు. ఒకవేళ సాధ్యమైనంత త్వరగా ఉచిత్ విద్యుత్ పై ప్రకటన చేయకపోతే, రాష్ట్రం నుంచి కరెంట్ బిల్లులను ఢిల్లీలోని సోనియా గాంధీ ఇంటికి పంపించే ఉద్యమాన్ని చేపడతామని కేటీఆర్ ట్వీట్లు చేయడం తెలిసిందే. ఈ క్రమంలో తెలంగాణ ప్రభుత్వం ఫిబ్రవరి నెల నుంచి రెండు వందల యూనిట్ల లోపు వారికి ఉచిత విద్యుత్ అందిస్తామని ప్రకటన చేసింది.

## జనవరి 31 నుంచి పార్లమెంట్ సమావేశాలు

**న్యూఢిల్లీ, జనవరి 23 (నినాదం న్యూస్) :** గతేడాది శీతాకాల సమావేశాల సమావేశాల చేదు అనుభవం దృష్ట్యా, పార్లమెంట్ భద్రతపై మరింత దృష్టిని సారించారు. గత పార్లమెంటులో అలజడి ఘటన తీవ్ర కలకలం రేపడంతో స్థానికంగా భద్రతపై అనేక సందేహాలు తలెత్తాయి. దీంతో ఆ భవన సముదాయంలో సమగ్ర భద్రత బాధ్యతలను సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ కు అప్పగించాలని నిర్ణయించిన కేంద్రం.. తాజాగా 140 మంది సిబ్బందిని మోహరించింది. జనవరి 31 నుంచి ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల వేళ పార్లమెంటు కాంప్లెక్స్ వద్ద సందర్శకులు, సామగ్రి తనిఖీల బాధ్యతలను వీరు నిర్వహించనున్నట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. 140 మందిలో 36 మంది సీఐఎస్ఎఫ్ అగ్నిమాపక విభాగానికి చెందినవారు. డిసెంబరు 13న లోక్‌సభలో జీరో అవర్ జరుగుతుండగా.. ఇద్దరు వ్యక్తులు పబ్లిక్ గ్యాలరీ నుంచి సభలోకి దూకి గందరగోళం సృష్టించారు. రంగుల పొగను వెదజల్లారు. మరో ఇద్దరు భవనం వెలుపల ఆందోళన చేశారు. దీంతో పార్లమెంటు భవన సముదాయంలో భద్రతపై కేంద్ర హోంశాఖ పూర్తిస్థాయి సమీక్ష నిర్వహించింది. ఈ క్రమంలోనే సీఐఎస్ఎఫ్ బలగాలను రంగంలోకి దించింది. విమానాశ్రయాల్లో సెక్యూరిటీ తరహా సేవలను 'సీఐఎస్ఎఫ్' అందించనున్నట్లు తెలుస్తోంది. ఎక్స్‌రే యంత్రాలు, డిటెక్టర్లతో సందర్శకులను, వస్తువులను తనిఖీ చేస్తారని సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దాదాపు 1.70 లక్షల మంది సిబ్బందితో కూడిన 'సీఐఎస్ఎఫ్'.. కేంద్ర హోంశాఖ అధీనంలోని కేంద్ర సాయుధ పోలీసు దళం. ఇది ఢిల్లీలోని పలు కేంద్రశాఖల భవనాలతో పాటు 68 పౌర విమానాశ్రయాలు, అణుశక్తి, ఏరోస్పేస్ కేంద్రాలు, ఢిల్లీ మెట్రో వద్ద భద్రత కల్పిస్తోంది.

## సిఎం రేవంత్‌తో ఎమ్మెల్యేల భేటీ

ఇటీవలే ముగించుకుని రావడంతో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలుస్తోంది. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి, పటాన్ చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. వీరు తమ తమ నియోజకవర్గాల్లో సమస్యలను, పలు అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు సీఎంను కలవడంతో రాజకీయ వర్గాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు భేటీ కావటం చర్చనీయాంశం అయ్యింది. రాబోయే లోక్ సభ ఎన్నికలపై బీఆర్ఎస్ పార్టీలో సమీక్షలు జరుగుతున్న సమయంలోనే.. నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు.. సీఎం రేవంత్ రెడ్డితో భేటీ కావటం ఆసక్తిగా మారింది. నియోజకవర్గంలోని సమస్యలు, అభివృద్ధిపై చర్చించేందుకు.. మర్యాదపూర్వక భేటీ అని చెబుతున్నా రాజకీయంగా మాత్రం సంచలనంగా మారింది.

# రాహుల్ యాత్ర అసోంలో అడ్డగింత

ఎలాంటి ఇబ్బందులు రాలేదు. ఇప్పుడు మాత్రం మాకు బారికేడ్లు పెట్టారు. మేం వాటిని మాత్రమే దాటాం. చట్టాన్ని అతిక్రమించలేదని అన్నారు. దీనిపై అస్సాం సీఎం హిమంత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్‌పై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు. ఇది మా సంస్కృతి కాదు. మాది శాంతియుత రాష్ట్రం. ఇలాంటి నక్సలైట్ వ్యూహాలకు మేం వ్యతిరేకం. ఘర్షణలు జరిగేలా కార్యకర్తలను రెచ్చగొట్టినందుకు గానూ రాహుల్ గాంధీపై కేసు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించా. కాంగ్రెస్ తమ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేసిన వీడియోలనే సాక్ష్యాలుగా పరిగణించాలని చెప్పా అని సీఎం వెల్లడించారు. సోమవారం కూడా రాహుల్ యాత్ర సందర్భంగా అస్సాంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న విషయం తెలిసిందే. ప్రముఖ వైష్ణవ సాధువు శ్రీమంత్ శంకర్‌దేవ జన్మస్థలి బతద్రవ సత్రను దర్శించుకోకుండా రాహుల్‌ను అడ్డుకున్నారు. దీనిపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక, మేఘాలయలో యూనివర్సిటీ విద్యార్థులతో రాహుల్ ఇష్టాగోష్ఠికి స్థానిక అధికారులు అనుమతులు ఇవ్వలేదు. అసోం సీఎం హిమంత బిశ్వ శర్మపై రాహుల్ గాంధీ మరోసారి ఫైర్ అయ్యారు. తానంటే హిమంత బిశ్వ శర్మకు ఎందుకు భయపడుతున్నారని ప్రశ్నించారు. అసోం సీఎం హిమంత బిశ్వ ర్మ దేశంలోనే అత్యంత అవినీతిపరులైన ముఖ్యమంత్రులలో ఒకరని కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ అన్నారు. తన యాత్రకు బీజేపీ అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందన్నారు. తనను ఎంత ఇబ్బంది పెడితే అంత మంచి జరుగుతుందన్నారు. తనను కావాలనే కాలేజీలోకి వెళ్లకుండా అడ్డుకున్నారని అన్నారు. బీజేపీ తీరును యావత్ దేశం గమనిస్తోందన్నారు. మంగళవారం రాజధాని గౌహతి సమీపంలోని ఖానాపరాలో భారత్ జోడో యాత్రను పోలీసులు అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ శ్రేణులు, పోలీసులకు మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో పోలీసులు కాంగ్రెస్ శ్రేణులపై లాఠీ చార్జ్ చేశారు. వర్శిటీ బయటే మాట్లాడిన రాహుల్ తాను విద్యార్థులను కలిస్తే రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బందులేంటని ప్రశ్నించారు.

# నల్లగొండ బిఆర్ఎస్‌లో ముసలం ?

**నల్లగొండ :** ఉమ్మడి నల్లగొండ బిఆర్ఎస్‌లో మెల్లగా ముసలం పుడుతోంది. మొన్నటి ఎన్నికల్లో సూర్యాపేట నుంచి మంత్రి జగదీవ్ రెడ్డి ఒక్కరే గెలుపొందారు. దీంతో ఆయన ఇతర నేతలపై పెత్తనం చెలయిస్తున్నారన్న విమర్శలు వస్తున్నాయి. మండలి ఛైర్మన్ గుత్తా సుకేందర్ రెడ్డి తీరుపైనా ఆయన వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు సమస్య రాజుకుంది. ఆయన వల్లనే పార్టీ ఓడిందని వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై గుత్తా కూడా గట్టిగానే సమాధానం ఇవ్వాలని అనుకున్నారు. అయితే కెటిఆర్ వెంటనే రంగంలోకి దిగి ఆయనను బుజ్జగించారని తెలుస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో నల్లగొండ జిల్లాలో బీఆర్ఎస్ అభ్యర్థుల ఓటమికి తానే కారణమైతే ఖమ్మం, మహబూబ్ నగర్ , వరంగల్ జిల్లాలో ఓటమికి ఎవరు కారణమని శాసనమండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. ఎన్నికల్లో గాలి వచ్చింది.. పార్టీ ఓడిపోయిందన్నారు. అభివృద్ధి చేసిన మంత్రులు కూడా ఓడిపోయారని చెప్పారు. ఖమ్మం, మహబూబ్ నగర్ జిల్లాల్లో ఎంపీ సీట్లతో పాటు నల్గొండ సీటు విషయంలో కూడా టఫ్ ఫైట్ ఉందన్నారు గుత్తా. పార్టీ అవకాశం ఇస్తే తన కొడుకు అమిత్ భువనగిరి లేదా నల్లగొండ సీటు నుంచి లోక్ సభకు పోటీ చేస్తారని చెప్పారు. దీనిపై మరో మూడు నాలుగు రోజుల తర్వాత అధిష్టానం క్లారిటీ వస్తుందన్నారు. ఇదే విషయాన్ని కెటిఆర్‌కు సూచించానని అన్నారు. కాంగ్రెస్ కు తాను దగ్గరయ్యేది ఉంటే బీఆర్ఎస్ నుంచి తన కొడుక్కి టికెట్ ఎందుకు అడుగుతానని గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశ్నించారు. తనపై కొందరు కావాలని బురద వేసే ప్రయత్నంలో ఉన్నారని పరోక్షంగా జగదీశ్ రెడ్డిపై మండిపడ్డారు. తాను పార్టీ వీడుతానని ప్రచారం చేయడం దుర్మార్గమని అన్నారు. ఇకపోతే కృష్ణా ప్రాజెక్టులు కేంద్రం పరిధిలోకి వెళ్తే తెలంగాణకు గొడ్డలి పెట్టు లాంటిదని అభిప్రాయపడ్డారు. సాగు, తాగు నీళ్లకు ఇబ్బంది అవుతుందని చెప్పారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్ట్ లు కెఆర్ఎంబి పరిధిలోకి పోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదేనని చెప్పారు. ఉప ఎన్నికలు కాబట్టి ఎమ్మెల్యే కోటాలో రెండు ఎమ్మెల్సీ ఎన్నికలు వేరువేరుగా జరిగాయన్నారు. బిఆర్ఎస్ బలంగానే ఉందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధిస్తామని గుత్తా చెప్పారు.

# భూదాన్‌పోచంపల్లికి నకిలీల బెడద

**భూదాన్‌పోచంపల్లి :** భూదాన్ పోచంపల్లి మున్సిపల్ కేంద్రంలో కొన్ని షాపులు నకిలీ ఇక్కత్ చీరలు, నకిలీ ప్రింటెడ్ చీరలను విక్రయిస్తున్నారు. పక్కా సమాచారంతో విజిలెన్స్ అధికారులు మంగళవారం నాడు తనిఖీలు చేపట్టారు. హ్యాండ్లూమ్ షాపుల నుంచి నకిలీ ప్రింట్ ఉన్న చీరలను స్వాధీనం చేసుకున్నారు. ఆ షాపు యజమానులకు నోటీసులు ఇచ్చారు. ఆ చీరలను పరిశీలించి చూస్తే తప్ప నకిలీవి అని తెలియదు. అచ్చం సూరత్ నుంచి తీసుకొచ్చిన చీరల మాదిరిగా కనిపించాయి. ఇక్కత్ చీరలు అంటే భూదాన్ పోచంపల్లి పెట్టింది పేరు. ఆ చీరలు ఇక్కడే పుట్టాయని చెబుతుంటారు. చీరలకు రంగులు వేసే సంప్రదాయ పద్ధతిని ఇక్కత్ అని పిలుస్తారు. చీరకు ఎక్కడ రంగు వేయాలో ఊహించుకొని అక్కడ వేస్తారు. ఈ పద్ధతిని రెసిస్ట్ డైయింట్ అంటారు. దారాలకు రంగులేసి, డిజైన్లను వేస్తారు. పురాతన పద్దతుల్లో రెసిస్ట్ డైయింగ్ ఒకటి. పోచంపల్లి ఇక్కత్ చీరలు 1800 కాలంలోనే మంచి పేరు గడించాయి. పోచంపల్లిలో దాదాపు 10 వేల కుటుంబాలు ఉన్నాయి. ఆ కుటుంబాల జీవన ఆధారం చీరల నేయడమే. ఇక్కత్‌ను ఒక చీరల్లో కాదు సల్వార్లు, స్కర్ట్, అనార్కలీ, లెహంగాల్లో కూడా ఉపయోగిస్తారు. చీరల ప్రామాణికతను నిర్ధారించే జియగ్రాఫికల్ ఇండికేటర్ 2005లో పోచంపల్లికి లభించింది. పోచంపల్లి చీరలను సెలబ్రిటీలు ధరించారు. ఐశ్వర్యరాయ్ తన పెళ్లి, రిసెప్షన్‌లో పోచంపల్లి చీర కట్టుకున్నారు. అయితే ఇక్కత్‌కు కొందరు చెడ్డ పేరు తీసుకొస్తున్నారు. భూదాన్ పోచంపల్లిలో గల షాపుల్లో కొందరు నకిలీ చీరలను విక్రయిస్తున్నారు. ఇతర చోట్ల నుంచి తక్కువ ధరకు తీసుకొచ్చి జనాలను మోసం చేస్తున్నారు. వారిని బురిడి కొట్టించి మోసం చేస్తున్నారు. విజిలెన్స్ అధికారుల సోదాలతో కొన్ని షాపు నిర్వాహకులు చేస్తోన్న మోసం బట్టబయలైంది. భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో వస్త్ర దుఖానాల్లో విజిలెన్స్, ఎన్‌ఫోర్‌మెంట్స్ అధికారులు మంగళవారం ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. ఇక్కత్ వస్త్రాలను పోలిన డూప్లికేట్ చీరలను అమ్మకాలు జరుపుతున్నారన్న సమాచారంతో 15 మంది బృందంతో వస్త్ర దుఖానాల్లో తనిఖీలు చేపట్టారు. షాపుల్లో ప్రస్తుతం ఉన్న స్టాక్, బిల్లులను వారు పరిశీలించారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే ఇక్కత్ చీరలకు బదులుగా సూరత్ నుంచి ప్రింటింగ్ చీరలు తీసుకొచ్చి ఇక్కత్ చీరెలు పేరుతో విక్రయిస్తున్నారనే సమాచారంతో ఉన్నతాధికారుల సూచన మేరకు తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.

# ఎన్నికల హామీలను అమలు చేస్తున్నాం

అన్నింటికంటే మంచి మేనిఫెస్టో ఇవ్వగలిగామన్నారు. మేనిఫెస్టోలో ఆరు గ్యారంటీలు ఇచ్చామని.. అధికారంలోకి రాగానే ఆరు గ్యారంటీలు అమలు చేసే దిశగా అడుగులు వేశామని చెప్పుకొచ్చారు. ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక రెండో రోజు మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, ఆరోగ్యశ్రీలో పది లక్షల ఆరోగ్య పథకాన్ని అందించామ న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తామని స్పష్టం చేశారు. ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఎంతో విశ్వాసాన్ని చూపారన్నారు. ప్రతిపక్ష పార్టీ చేస్తున్న విమర్శలు చాలా తొందరపాటుగా ఉన్నాయని మండిపడ్డారు. ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హమీలను నేరవేర్చుతామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. హమీల అమలుపై సమీక్ష చేశామని.. వంద రోజుల్లో అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. వచ్చే నెల నుంచి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హమీ నేరవేరబోతుందన్నారు. కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందని విమర్శించారు. అందుకే హమిల్లో కాస్త జాప్యం నడుస్తోందన్నారు. నిరుద్యోగ భృతి మొదలుకుని డబుల్ బెడ్ రూంల వరకు అన్ని హమిలను బీఆర్ఎస్ విస్మరించిందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఒక్క సీటు రాదన్నారు. మాజీ మంత్రి జగదీష్ రెడ్డి జైలుకు పోవడం ఖాయమన్నారు. కాళేశ్వరంతో పాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతోందని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. లోక్‌సభ ఎన్నికల తర్వాత 30 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ తెలంగాణ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. నిరుద్యోగ భృతి ఇస్తా అని కేసీఆర్ ఇవ్వలేదు.. నిరుద్యోగులను బీఆర్ఎస్ మోసం చేసింది.. పదేళ్లు వారికి ఉద్యోగాలు ఇవ్వకూండా తీవ్ర ఇబ్బందులకు గురి చేసింది.. ఇప్పుడు నిరుద్యోగులను కేసీఆర్ ఇంటికి పంపాలా.. కేటీఆర్ ఇంటికి పంపాలాఅని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రశ్నించారు. కేసీఆర్ సర్కార్ నిర్వాకం వల్ల రాష్ట్రం గుల్ల అయ్యిందన్నారు. కేసీఆర్ నిరుద్యోగ భృతి మొదలుకుని డబల్ బెడ్ రూంల వరకు అన్ని హామీలను మీరు విస్మరించారన్నారు. మేము ప్రజలను మీలాగా రెచ్చగొడితే ఫార్మ్ హౌస్ దాటకపోయే వారని హెచ్చరించారు. పార్లమెంటు ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్క సీటు రాదని స్పష్టం చేశారు. కాళేశ్వరంతో పాటు అన్ని అక్రమాలపై విచారణ కొనసాగుతొందన్నారు.

## రాముడి స్ఫూర్తితోనే సబ్‌కా సాథ్..సబ్‌కా వికాస్

**న్యూఢిల్లీ, జనవరి 23 (నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం పఠిస్తున్న 'సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్' మంత్రానికి రాముడే స్ఫూర్తి అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. దీని ఫలితం ప్రస్తుతం అన్ని చోట్లా కనిపిస్తోందని చెప్పారు. గత దశాబ్ద కాలంలో 25 కోట్ల మంది ప్రజలు పేదరికం నుంచి విముక్తి పొందేందుకు ఈ మంత్రమే సహకరించిందన్నారు. ఈ మేరకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు ఆయన లేఖ రాశారు. మీరు రాసిన లేఖ అందే సమయానికి నా మనసు భావోద్వేగంతో నిండిపోయి ఉంది. దాని నుంచి బయటపడేందుకు అది ఎంతగానో సహాయపడింది. అయోధ్య ధామ్‌లో గడిపిన క్షణాలను ఎప్పటికీ మర్చిపోలేను. అయోధ్యను నా గుండెల్లో పెట్టుకొని దిల్లీకి తిరిగి వచ్చానని మోదీ తన లేఖలో పేర్కొన్నారు.అయోధ్యలో రాముడి ప్రాణప్రతిష్ఠను పురస్కరించుకొని 11 రోజులపాటు ఎంతో నిష్ఠగా కార్యక్రమాలను నిర్వహించిన మోదీని అభినందిస్తూ రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రెండు రోజుల క్రితం లేఖ రాసిన సంగతి తెలిసిందే. సాహసం, కరుణ, కర్తవ్య నిష్ఠకు రాముడు ప్రతీక అని ఆమె అన్నారు. సుపరిపాలన అంటే ఇప్పటికీ రామరాజ్యమే గుర్తొస్తుందని, సత్యనిష్ఠ గొప్పతనాన్ని రాముడి వల్లే గ్రహించానని ఆమె లేఖలో పేర్కొన్నారు. పీఎం జన్‌మన్ ద్వారా గిరిజనుల అభివృద్ధికి ప్రధాని మోదీ కృషి చేసిన సంగతిని ముర్ము తన లేఖలో ప్రస్తావించారు.

# ఖమ్మం నగర అభివృద్ధిపై మంత్రి తుమ్మల సమీక్షా

- ఎన్నెస్పీ భూములపై పూర్తి స్థాయిలో నివేదిక ఇవ్వాలని అధికారులకు ఆదేశం
- ఆక్రమణ దారులపై చర్యలు తీసుకోవాలని సూచించిన మంత్రి



**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం):** ఖమ్మం నగరాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగర పాలక సంస్థ కార్యాలయ కాన్ఫరెన్స్ హాల్లో, నగర పాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి తో కలిసి, అధికారులతో నగర అభివృద్ధి పై మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఖమ్మం నగరాన్ని సానిటేషన్, ప్లానింగ్, టౌన్ ప్లానింగ్ తదితర అన్ని విభాగాల్లో మోడల్‌గా వుండేలా అధికారులు కృషి చేయా లన్నారు. వేసవిలో నగరంలోని ఏ ప్రాంతంలో నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. పరిశుభ్ర నగరంగా ఖమ్మంకు పేరు రావాలని, ఈ దిశగా కార్పొరేషన్ ప్రతి విభాగ సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలన్నారు. పారిశుద్ధ్య సమస్యలను వెంట వెంటనే పరిష్కరించాలన్నారు. ఈ సంవత్సరం వివిధ గ్రాంట్ల క్రింద రూ. 113 కోట్ల 24 లక్షలతో 574 పనులు చేపట్టినట్లు, ఇందులో 488 పనులు పూర్తి కాగా, 19 పనులు పురోగతిలో, 67 పనులు ఇంకనూ ప్రారంభించలేదని తెలిపారు. పూర్తి అయిన పనులకు ఇప్పటి వరకు రూ. 24 కోట్ల 72 లక్షలు చెల్లించినట్లు మంత్రి పేర్కొన్నారు. పురోగతిలో ఉన్న పనుల పూర్తికి చర్యలు వేగం చేయాలన్నారు. సుడా ద్వారా రూ. 45 కోట్ల 7 లక్షలతో 48 పనులు మంజూరుకాగా, 38 పనులు పూర్తి అయినట్లు, రూ. 28 కోట్ల 89 లక్షలు ఖర్చు చేయగా, ఇంకనూ రూ 5 కోట్ల 61 లక్షలు చెల్లించాల్సి ఉందన్నారు. 2020 నుండి 2023 వరకు సుడా ద్వారా 1155 అనుమతులు ఇవ్వగా, రూ 3301.84 లక్షలు వసూలు అయినట్లు ఆయన అన్నారు. ఎన్నెస్పీ భూములపై నజర్ ... ఆక్రమణ దారుల పై చర్యలు తీసుకోవాలని ఆదేశం ... విలువైన ప్రభుత్వ భూముల రక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల అధికారులకు సూచించారు. ప్రభుత్వ స్థలాలు, ఆక్రమణకు గురైన స్థలాలు, ఎన్ఎస్పి స్థలాలు ఎక్కడ ఎంత మేర ఉన్నాయి నివేదిక సమర్పించాలని కోరారు . ఆక్రమనలపై వెంటనే చర్యలు చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ భూములకు పట్టాలు ఇచ్చిన చోట, పట్టాలు పొందిన వారే వుంటున్నారా, లేక అమ్మడం ఇతరత్రా జరిగిందా విచారణ చేసి, చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్ఎస్పీ భూమి ఏ ఏ అవసరాలకు ఎవరెవరికి ఎంత కేటాయించింది నివేదిక సమర్పించాలన్నారు. లకారం, ఖానాపురం, మున్నేరు, ధాంసలాపురంల వద్ద బఫర్ జోన్ డిమార్కు చేసి, నిర్మాణాలు జరగకుండా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. రోడ్ల విస్తరణతో నగర సుందరీకరణ అవుతుందని, నగరంలో వచ్చే 25 సంవత్సరాల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏ ఏ ప్రదేశాల్లో రోడ్ల విస్తరణ ఆవశ్యకత వుందో పరిశీలన చేసి, నివేదిక సమర్పించాలన్నారు. సమీక్షలో సుడా డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ కు మార్పులపై చర్చించారు. ఇల్లందు క్రాస్ రోడ్, ముస్తఫానగర్ ప్రాంతాల్లో కమర్షియల్ కేటగిరీలుగా ఉండగా, రెసిడెన్షియల్ కేటగిరీలుగా, ప్రకాష్ నగర్ నుండి ధాంసలాపురం రోడ్, గోళ్లపాడు ఛానల్ అభివృద్ధి, బొక్కలగడ్డ, వెంకటేశ్వర నగర్ ప్రాంతాల్లో మున్నేరు నది నుండి 50 మీటర్ల బఫర్ జోన్ లకు ఆలోచన చేయాలన్నారు. ప్రాజెక్టులకు ప్రణాళికలు చేసి, నివేదిక సమర్పించాలని, రాష్ట్ర, కేంద్రం నుండి నిధులు తెస్తానని, ప్రాజెక్టుల ద్వారా కల్పించే వినోదానికి ట్యాక్స్ వసూలు చేయాలని, ట్యాక్స్ ద్వారా అట్టి ప్రాజెక్టు అభివృద్ధి చెందేలా చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. అధికారులు స్వేచ్ఛ గా, స్వతంత్రంగా, ఒత్తిడి లేకుండా పనిచేయాలని, నిబద్ధతతో నగర అభివృద్ధి, ప్రజలకు సౌకర్యాల కల్పనపై దృష్టి పెట్టి ఖమ్మం నగరానికి మంచిపేరు తేవాలని అన్నారు. ఈ సమీక్ష లో ఖమ్మం ఆర్డీవో జి. గణేష్, ట్రాన్స్కో ఎస్ఇ సురేందర్, ఖమ్మం నగర పాలక సంస్థ సహాయ కమీషనర్ సత్యనారాయణ రెడ్డి, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణ లాల్, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీహార్ మాజీ సెం కర్పూరీ ఠాకూర్‌కు భారతరత్న

**శతజయంతి వేళ కేంద్రం ప్రకటన**

**న్యూఢిల్లీ:** బీహార్ దివంగత మాజీ సీఎం కర్పూరీ ఠాకూర్‌కు కేంద్రం భారతరత్న ప్రకటించింది. వెను కబడిన కులాల కోసం చేసిన కృషిని గుర్తిస్తూ.. ఆయన శతజ యంతి సందర్భంగా భారతరత్న ప్రకటించారు. జననాయక్‌కు ప్రజలకు కర్పూరీ ఠాకూర్ సుపరిచితుడు. రెండుసార్లు బీహార్ సీఎంగా పనిచేశారు ఠాకూర్. జనతా పార్టీ తరపున 1970 డిసెంబర్ నుంచి 6 నెలలు, 177డిసెంబర్ నుంచి 1979 ఏప్రిల్ వరకు బీహార్ సీఎంగా ఉన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం కృషి చేశారు. విద్యార్థిగా క్విట్ ఇండియా,స్వాతంత్య్ర ఉద్యమంలో జైలుకు కూడా వెళ్లారు. కర్పూరీ ఠాకూర్ 1924 జనవరి 24న జన్మించాడు. 1988 ఫిబ్రవరి 17న కన్నుమూశారు. మరణానంతరం భారతరత్న వరించింది.




**BODHTREE CONSULTING LIMITED**
CIN: L74140TG1982PLC040516
Regd. Off.: Level-2, Wing A, Melange Towers, Patrika Nagar, Madhapur, Hitech City, Hyderabad,Telangana -500081. Ph. No. 040- 42619840; Fax: 040-66222444.
E-mail: cosecy@bodhtree.com; Website: www.bodhtree.com

**పబ్లిక్ నోటీసు**

గౌరవనీయమైన నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ (NCLT), హైదరాబాద్ బెంచ్ వారు తేది: 12 డిసెంబర్, 2023 నాటి ఉత్తర్వులు (ప్లాన్ అప్రూవల్ ఆర్డర్) ప్రకారం, ఆమోదించిన రిజల్యూషన్ ప్లాన్ లోని నిబంధనలకు అనుగుణంగా, శ్రీ సంతోష్ కుమార్ వంగపల్లి (విజయవంతమైన రిజల్యూషన్ దరఖాస్తుదారు) తన సహచరుడు శ్రీ ప్రేమ్ ఆనంద్ అమర్నాథన్ ("పెట్టుబడిదారు")తో కలిసి "దివాలా మరియు దివాలా కోడ్, 2016 (కోడ్) సెక్షన్-31 కింద" కంపెనీని స్వాధీనం చేసుకోవడం కోసం ఇచ్చిన ప్లాన్ అమలు కొరకు నాటి ఉత్తర్వులను పాటించాలని ఈ నోటీసు ఇవ్వబడింది.
23 జనవరి, 2024న జరిగిన బోధ్ ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్ యొక్క డైరెక్టర్ల బోర్డు వారి సమావేశంలో, ఆమోదించబడిన రిజల్యూషన్ ప్లాన్‌ను అమలు చేయడానికి, కంపెనీ యొక్క ప్రస్తుత ఈక్విటీ వాటాదారుల పేర్లు సవరించడం, తొలగించడం మరియు పెయిడ్-అప్ ఈక్విటీ చెల్లింపు, షేర్ క్యాపిటల్‌ను సవరించడం/రద్దు చేయడం/ఆపివేయడం కోసం ది. 23-01-2024ని పూర్తిచేయు తేదీగా నిర్ధారించి, ఆమోదించడం జరిగింది. (ఆమోదించిన రిజల్యూషన్ ప్లాన్ ప్రకారం రికార్డ్ డేట్‌గా ఈ తేదీ పరిగణించబడుతుంది) .
ఈ నోటీసులో ఉన్న సమాచారం కంపెనీ వెబ్‌సైట్ www.bodhtree.comలో మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ viz. BSE లిమిటెడ్ www.bseindia.comలో కూడా అందుబాటులో ఉంది.

డైరెక్టర్ల బోర్డు ఆదేశం ప్రకారం
బోధ్ ట్రీ కన్సల్టింగ్ లిమిటెడ్ కోసం
సం/-
సంతోష్ కుమార్ వంగపల్లి
హోల్ టైమ్ డైరెక్టర్
ప్రదేశం: హైదరాబాద్
తేది: 23.01.2024

యూనియన్ బ్యాంక్ Union Bank of India
**అస్సెట్ రికవరీ బ్రాంచ్**
నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, ఎస్.ఆర్. నగర్, మెయిన్ రోడ్, హైదరాబాద్-500038, తెలంగాణ.
ఇ-మెయిల్ ఐడి: ubin0556009@unionbankofindia.bank

**అమ్మకం గురించి తెలియజేస్తూ, రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 6(2)/8(6) క్రింద**

దిగువవారికి,
1) మెస్సర్స్ శ్రీ తిరుమల క్లాత్ స్టోర్ (ప్రతినిధిగా ప్రొప్రైటర్: శ్రీ గండె సురేష్), ఇంటి నెం. 9-117, మెయిన్ రోడ్, చేగుంట, చేగుంట మం॥, మేదక్ జిల్లా, తెలంగాణ-502255 (రుణగ్రహీత), 2) శ్రీ గుండె సురేష్, తండ్రి: శ్రీ జి. అంజయ్య, ఇంటి నెం. 9-117, మెయిన్ రోడ్, చేగుంట, చేగుంట మం॥, మేదక్ జిల్లా, తెలంగాణ-502255 (ప్రొప్రైటర్/తనఖాదారు), 3) శ్రీ తొందుపునూరి సురేష్, తండ్రి: టి. నర్సింహులు, ఇంటి నెం. 8-16/1, చేగుంట మం॥, మెదక్ జిల్లా, తెలంగాణ-502255 (కో-ఆబ్లిగెంట్)
సర్/మేడమ్,
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద బ్యాంక్‌కు రావలసిన బకాయి మొత్తం రాబట్టుకొనుటకు శ్రీ గుండె సురేష్ తండ్రి: శ్రీ జి. అంజయ్య (యజమాని ఆస్తి)కు చెందిన ఆస్తి అమ్మకము.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, నెం. 249/3ఆర్‌టి, 1వ అంతస్తు, మెయిన్ రోడ్, ఎస్.ఆర్. నగర్, హైదరాబాద్-500038 వారికి బదిలీ చేయబడినది) యొక్క సెక్యూర్డ్ క్రెడిటార్, తేది: 13.09.2023తో డిమాండ్ నోటీస్ జారీ చేసి నిర్ణీత గడువులోగా బకాయిలను తిరిగి చెల్లించమని కోరడమైనది, కానీ నిర్ణీత సమయంలోగా సదరు నోటీసులో తెలిపిన మొత్తమును చెల్లించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడుతూ సెక్షన్ 13(4) క్రింద స్థిర సెక్యూర్డ్ ఆస్తులను తేది: 20.12.2023న స్వాధీనం చేసుకోవడమైనది.
సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు చెందిన బకాయిలు చెల్లించుటలో మీరు విఫలమైనారు. కావునా ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతోపాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు బ్యాంక్ ద్వారా ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనుటకు గల లభ్యతను పొందగలరు.

**ఆస్తి షెడ్యూల్**
**ఆస్తి నెం. 1:** మెదక్ జిల్లా, చేగుంట మం॥, చేగుంట గ్రా॥ వద్ద వార్డు నెం. 9లోగల 104 చ॥గ॥ల విస్తీర్ణము గల గ్రౌండ్ మరియు 1వ అంతస్తు గల ఇంటి నెం. 9-117 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** దొంతిరెడ్డి రాం రెడ్డి షాప్ మరియు ఇల్లు, **దక్షిణం:** సాంబుని సత్యం షాప్ మరియు ఇల్లు, **తూర్పు:** నేషనల్ హైవే నెం. 7, **పడమర:** వారసంధి.

ప్రదేశం: హైదరాబాద్ (వై. శ్రీలత) చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి
తేది: 16.01.2024 యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

**రిజిస్ట్రేషన్ కాగితాలు పోయినవి**

నేను అనగా వల్లూరి వెంకటలక్ష్మి w/o వెంకట్రావు మిర్యాలగూడ పట్టణానికి చెందిన నాయొక్క ప్లాట్ రిజిస్ట్రేషన్ కాగి తాలు నా ఇంటి నుండి మిర్యాలగూడ బస్ స్టాండ్‌కు బైక్‌పై వెళ్లుచుండగా తేదీ.22-01-2024 నాడు పోయినవి. దస్తావేజు నంబర్ 397/1982 గలవి. దొరికినవారు cell.9848885671 కు తెలియజేయగలరు.

**CHANGE OF NAME**

I, CHITRAPU KAVITHA KUMARI, D/o. SUDARSHAN RAO, H.No. 6-257/A, Shabu Nagar, Miryalaguda, Nalgonda Dist., Telangana State. Pin: 508 207. Have changed my name after marriage to CHALLA KAVITHA, W/o. CHALLA NAGESWARA RAO vide affidavit Dt: 19-12-2023 sworn before notary P. PULLA REDDY MIRYALAGUDA.

# బిల్లులు రాక అయోమయంలో... సర్పంచులు..!

- హామీలు నమ్మి అప్పు చేసాం...
- ఈనెల చివరితో పదవీకాలం పూర్తయ్యేనా.?
- నిధులు విడుదల చేయండి మహాప్రభు...
- సర్పంచ్ ఎన్నికలు ఎప్పుడో..?




**కారేపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్):** తెలంగాణలో గ్రామ పంచాయతీ ఎన్నికలు ఇప్పట్లో జరిగేలా లేవు. లోక్‌సభ ఎన్నికల తర్వాతే సర్పంచ్ ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ఈ నెల 31తో ప్రస్తుత సర్పంచుల పదవీకాలం ముగియనుంది. అప్పటికల్లా ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలి. ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కూడా రెడీగా ఉంది. ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రాసెస్ మొదలు పెట్టింది. ఎన్నికల నిర్వహణకు వివరాలు పంపాలని ప్రభుత్వానికి, కలెక్టర్లకు లెటర్ రాసింది. కానీ, ప్రభుత్వం నుంచి ఎలాంటి సిగ్నల్ రాలేదని పంచాయతీరాజ్, ఈసీ అధికారులు చెబుతున్నారు. ఈ టైమ్‌లో పంచాయతీ ఎన్నికలకు వెళ్తే నెలరోజులు ఎలక్షన్ కోడ్ అమల్లో ఉంటుంది. పరిపాలన కార్యక్రమాలు ముందుకు సాగవు.ఆరు గ్యారంటీల అమలు ఆలస్యం అవుతుందని ప్రభుత్వం భావిస్తోంది.

**బిల్లులు రాక అయోమయంలో సర్పంచులు...** గత ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు భారీగా బిల్లులు పెండింగ్ పెట్టింది. రాష్ట్ర వ్యాప్తంగా కోట్ల రూపాయల బకాయిలు పేరుకుపోయి ఉన్నాయి. ఒక్కో సర్పంచ్‌కు రూ. 5లక్షల నుంచి రూ.15లక్షల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. పంచాయతీ కార్మికులకు రెండు మూడు నెలలకోసారి జీతాలిస్తున్న పరిస్థితి ఉంది. మరోవైపు ఐదేండ్ల టర్మ్‌లో రెండేళ్లు కరోనాకే పోయిందని సర్పంచులు చెబుతున్నారు. బాధ్యతలు చేపట్టాక 8నెలలు జాయింట్ చెక్‌పవర్ వివాదంతో పనులు ముందుకు సాగలేదంటున్నారు. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి పనుల కోసం రూ.లక్షల్లో అప్పులు తెచ్చుకున్న సర్పంచుల పరిస్థితి ప్రస్తుతం దయనీయంగా మారింది.

**పదవి కాలం పూర్తయి, పవర్ పాయే.!**

ఈనెల చివరతో పదవీకాలం ముగియనుండటంతో పెండింగ్‌బిల్లులు ఎప్పుడు లభిస్తాయోయని దేవునిపై భారం వేసి ఆశగా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సర్పంచులందరూ ఇదే పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు తెలుస్తుంది. వచ్చే అరకొర నిధులతో సిబ్బంది జీతాలు, కరెంట్ బిల్లులు, ట్రాక్టర్ కొనుగోళ్ల ఈఎంఐలు, ఇతర రోజువారీ కార్యక్రమాలకు ఇవి సరిపోయేవి. మిగిలిన పనుల కోసం సర్పంచులు అప్పులు చేసి లేదా సొంత డబ్బు ఉపయోగించారు. ఇప్పుడు పదవీకాలం దగ్గర పడుతున్నకొద్దీ వారిలో ఆందోళన వ్యక్తమవుతోంది. గత ప్రభుత్వం ఎన్నికల కోడ్, ఫ్రీజింగ్ పేరిట రెండు సార్లు పెండింగ్లో పెట్టి నిధులు మంజూరు చేయలేదని తెలిపారు.

**హామీలు నమ్మి అప్పు చేసాం...** పంచాయతీలలో పనులు చేపట్టాలని, నిధుల విషయంలో హామీగా ఉంటామని అప్పటి మంత్రులు చెప్పగా.. తామంతా అప్పులు తెచ్చి పనులు చేపట్టామని సర్పంచులు వాపోతున్నారు. తీరా బిల్లుల కోసం సర్పంచులు పట్టుబట్టగా ఎన్నికల కోడ్ రావటం, ఎన్నికల తర్వాత ప్రభుత్వం మారటంతో సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వమే దయతలచి సర్పంచుల పెండింగ్ బిల్లులను విడుదల చెయ్యాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వేడుకుంటున్నారు..




## వ్యవసాయ మోటార్లు మాయం...
# అన్నదాతల కలవరం

రాత్రికి రాత్రి మోటార్లను ఎత్తుకెళుతున్న దొంగలు - ట్రాన్స్ఫారం ఎత్తుకెళ్లాలని ప్రయత్నించిన దొంగలు - సాధ్యపడకపోవడంతో వదిలేసిన వైనం - పోలీసులు నిఘా పెంచాలని కోరుతున్న గ్రామస్తులు



**కోదాడ,జనవరి 23 (నినాదం న్యూస్):** పంటలు సాగు చేసుకుంటున్న రైతులకు నిద్ర లేనీ రాత్రులు తప్పడం లేదు. ఒకప్పుడు విద్యుత్ ఎప్పుడు సరఫరా అవుతుందా అని ఎదురుచూస్తూ పొలాలవద్ద కాపుల కాసే వారు... నేడు అన్నదాతలకు మరో చిక్కు వచ్చి పడింది తాజాగా చిల్లర దొంగతనాలకు అలవాటపడిన దొంగలు రైతుల వ్యవసాయ మోటార్లను ఎత్తుకెళ్తున్నారు. దీంతో రైతులకు దొంగల భయం పట్టుకుంది. రాత్రికి రాత్రే మోటార్లు మాయమవుతున్నాయి.సూర్యాపేట జిల్లా అనంతగిరి మండల పరిధిలోని శాంతినగర్ గ్రామ శివారులో ఉన్న పొలాల్లో నీ మోటర్లు రాత్రికి రాత్రే ఎత్తుకెళు_న్నారు.15 రోజుల క్రితం మొగలి లింగ య్య, చికుల లక్ష్మారెడ్డి రైతు మోటారు దొంగలు ఎత్తుకెళ్లారు. అంతేకా కుండా గ్రామపంచాయతీ మోటర్ సైతం దొంగలు ఇదే విషయమై రైతులు స్థానిక పోలీస్ స్టేషన్లో సైతం ఫిర్యాదులు చేశారు.అది మరవక ముందే గ్రామ శివారులో ఉన్న ట్రాన్సారం ఎత్తుకెళ్లాలని ప్రయత్నిం చినప్పటికీ సాధ్యం కాలేదు. దిమ్మే నుండి కింద పడేసి వెళ్లిపోయారు. ఉదయం సమయంలో రెక్కీ నిర్వహించి సాయం త్రం దొంగతనాలకు పాల్పడుతున్నట్లుగా గ్రామస్తులు అనుమాని స్తున్నారు. పోలీసులు పూర్తిస్థాయిలో నిఘా పెంచి మోటార్ దొంగత నాలను అరికట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**IN THE COURT OF THE HONOURABLE PRINCIPAL SENIOR CIVIL JUDGE,RANGA REDDY DISTRICT COURTS, AT: NTR NAGAR, RR DISTRICT**

.O.S. No. 605 of 2023.
**Between:**
**Ahmed Bin Mohammed and Others.**
..... Plaintiffs
**AND**
Mandal Revenue Officer,
Saroornagar and Another
**.....Defendants**

To,
All Concerned,

Notice Board, Principal Senior Civil Judge, Ranga Reddy District Courts, At NTR Nagar, LB Nagar, Rangareddy District, T.S.
**...Defendant No. 2**

Please take notice that the Plaintiffs have filed the above Suit for Declarationto declare the Plaintiffs as the legal heirs and successors of deceased **ArjumanBanu** W/o Ahmed Bin Mohammed. The said case is posted on 05-02-2024 for your appearance if you fail to appear before the above Court on 05-02-2024 at10:30 am in person or through Counsel, the matter will be decided as per law.

**S.M. SAYEED QUADRI**
B.A.L.L.B (L.L.M)
Advocate
#22-3157, Yakutpura, Hyd.
Cell: 8801600939

**IN THE COURT OF THE HON□BLE X ADDITIONAL JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT, AT HYDERBAD**

O.S. NO. 5991 OF 2023
***BETWEEN:-***
Smt Yenugu Madhavy & others
...Plaintiff
AND
The Tahsildar, Himayathnagar Mandal and another

.Defendants
To,
All Concerned

Please take summon that tha plaintiffs herin has filed the above suit for declaring the plaintiffs No.1 to 4 as legal heirs of the deceased "Yenugu prakash Reddy" the same is now posted on 25-01-2024 for your appearance and objecton if any persons having any objections may make it convenient to present either in person or through your counsel befor the above Hon'ble Court at 10.30 am on 25-01-2024

Take notice that in default of your appearance on the aforesaid date, the matter will be heard and determined in your absence

**BY ORDER OF THE COURT**
**Malipeddi Yadi Reddy**
K Sudhakar Rao
Advocates,
17-1-388/p/35/A,
Poornodaya colny,
Saidabad,Hyderabad - 500059
Mobile No. 9391031369

**బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర**
बैंक ऑफ महाराष्ट्र Bank of Maharashtra एक परिवार एक बैंक
హెడ్ ఆఫీస్: లోకమంగల్, 1501, శివాజీ నగర్, పూణె-5
జోనల్ ఆఫీస్: ఇంటి నెం. 4-3-448 నుండి 460 & 465 నుండి 468, 1వ అంతస్తు, వినూత్న పిట్టీస్, మెజెస్టీ, గోపాల్ బాగ్, బ్యాంక్ స్ట్రీట్ దగ్గర, కోఠి, హైదరాబాద్

**వేలం ద్వారా వాహనముల యొక్క అమ్మకానికి బహిరంగ ప్రకటన**
**తనఖా డీడ్ క్రింద బ్యాంక్‌కు సెక్యూరిటీగా తాకట్టుపెట్టబడినవి.**

చట్టం క్రింద బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ మరియు వినియోగించుకున్న క్రెడిట్ సదుపాయ/(లు)పై బకాయిలను తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు/హామీదారులు విఫలమైన దృష్ట్యా తనఖా డీడ్‌లోని నియమ నిబంధనల ప్రకారం సెక్యూర్డ్/తాకట్టు పెట్టిన ఆస్తులు (వాహనములు)ను స్వాధీనం చేసుకొని బ్యాంక్ బకాయిలను విడిపించుకొనుటకు దిగువ తెలిపిన తనఖా పెట్టిన & జప్తు చేసుకున్న వాహనముల యొక్క ఇ-వేలం **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే", "అక్కడ ఏమున్నదో అదే" మరియు "ఎటువంటి రికోర్స్‌లేని"** ప్రాతిపదికన మరియు దిగువ ఇవ్వబడిన నియమ నిబంధనల ప్రకారం **07.02.2024**న మ. **1.00** గం॥లకు నిర్వహించేందుకు షెడ్యూల్ చేయబడినదని సంబంధిత రుణగ్రహీతలు/తనఖాదారులు/తనఖాపెట్టినవారు, వారి చట్టబద్ధవారసులు/ప్రతినిధులతో కలుపుకొని సంబంధికులందరికీ మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయడమైనది.

| క్ర. సం. | బ్రాంచ్ పేరు మరియు సంబంధిత బ్రాంచ్‌లో నమోదుచేయబడిన రుణగ్రహీతలు & హామీదారుల పేర్లు | బకాయిలు మొత్తం (31.07.2023 నాటికి) | తనఖా పెట్టిన ఆస్తి వివరణ | రిజర్వు ధర / బయానా బిడ్డు పెంపుదల మొత్తం (రూ.) |
|---|---|---|---|---|
| 1 | వనస్థలీపురం బ్రాంచ్ ఫోన్: 8805597890 రుణగ్రహీత: శ్రీ మహమ్మద్ షఫీ షేక్ హామీదారులు: లేరు ఖాతా నం. 60400559091 | 02.06.2023 నాటికి బకాయి మొత్తం రూ. 10,32,847/- + వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ + ఇతర వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు | Model: HYUNDAI VENU 1.5CRDIMT SX BS VI Year of Making: 12/2021 Chassis No.MALFC81DLMM28154 Engine No.D4FAMM445144 Type of Body: Compact SUV Regd. No.TS 07 JA 6092 Fuel used: Diesel Vehicle Color: Denim Blue | రూ. 7,56,000/- / రూ. 75,600/- / రూ. 10,000/- |
| 2 | కొత్తపేట్ బ్రాంచ్ ఫోన్: 8698534896 రుణగ్రహీత: వినోద్ కుమార్ పోచంపల్లి ఖాతా నం. 60282337070 | 22.02.2022 నాటికి బకాయి మొత్తం రూ. 8,91,640/- + వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ + ఇతర వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు | Model: HYUNDAI i20 Asta Year of Making: 2020 Chassis No. it is on TR Engine No. it is on TR Type of Body: Sedan Regd. No. TS08TR1681 Fuel Used: Diesel Vehicle Color: Polar White (Gray Color) | రూ. 6,12,000/- / రూ. 61,200/- / రూ. 10,000/- |
| 3 | కొత్తపేట్ బ్రాంచ్ ఫోన్: 8698534896 రుణగ్రహీత: శ్రీ ఎర్ర ప్రవీణ ఖాతా నం. 60361772355 | 20.02.2023 నాటికి బకాయి మొత్తం రూ. 9,08,366/- + వర్తించు రేటు ప్రకారం తదుపరి వడ్డీ + ఇతర వ్యయాలు, చార్జీలు మరియు ఖర్చులు | Model: KIA-SELTOS D1.5 CRDI VGT Year of Making: 2020 Chassis No. MZBEN813LLN134963H Engine No. D4FALM037605 Type of Body: Sedan Regd. No. TS07HJ3696 Fuel Used :Petrol Vehicle Color : Polar White | రూ. 10,27,000/- / రూ. 1,02,700/- / రూ. 10,000/- |

తనిఖీ తేది మరియు సమయం: 31.01.2024న ఉ. 11.00 గం॥ల నుండి సా. 05.00 గం॥ల మధ్య (ముందస్తు అనుమతితో మాత్రమే)
వేలం తేది మరియు సమయం: 07.02.2024న మ. 01.00 గం॥ల నుండి
బయానా మొత్తం డిపాజిట్‌కు ఆఖరు తేది: 03.02.2024.
గమనిక: పైన తెలియజేయబడిన వాహనములు బ్యాంక్ యొక్క భౌతిక స్వాధీనత క్రింద ఉన్నవి.

**అమ్మకము యొక్క నియమనిబంధనలు**
1. వాహనముల యొక్క నాణ్యత, కండీషన్ మరియు స్పెషిఫికేషన్ కొరకు బ్యాంకు వారు బాధ్యత వహించరు. వాహనములు రుణగ్రహీత మరియు కొనుగోలుదారు యొక్క నష్టపూచి **"ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే" "అక్కడ ఏమున్నదో అదే", "అక్కడ ఏది ఉంటే అది" & "ఎటువంటి రికోర్స్‌లేని"** ప్రాతిపదికన వేలం వేయబడును. బిడ్డర్లు వేలములో అమ్మకానికి ఉంచిన వాహనముల యొక్క నాణ్యత, కండీషన్ మరియు స్పెషిఫికేషన్‌లకు సంబంధించి తమంతటతాము సంతృప్తి చెందవలెను.
2. బయానాను ఖాతా పేరు: అధీకృత అధికారి, **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, ఖాతా నెం. 60237061503,** బ్రాంచ్ పేరు: **సుల్తాన్ బజార్ బ్రాంచ్, IFSC కోడ్: MAHB0000019లో** RTGS/ NEFT ద్వారా బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర వారి అధీకృత అధికారి యొక్క ఖాతాలో RTGS/ NEFT ద్వారా **05.02.2024**లోగా డిపాజిట్ చేయవలెను. సదరు మొత్తముపై ఎటువంటి వడ్డీ రాదు. CD/PO యొక్క ఫోటోలు అనుమతించబడవు.
3. గెలుపొందిన బిడ్డరు వేలము తేది తరువాత మరుసటి పనిరోజు ముగింపులోగా పూర్తి మిగిలిన మొత్తం (బయానాను తగ్గించుకొను బిడ్డు మొత్తం)ను చెల్లించి మరియు అతని/ఆమె సంపూర్ణ నష్టపూచి మరియు బాధ్యత మేరకు 2 రోజులలోగా వాహనమును స్వాధీనము చేసుకొని మరియు డెలివరీ తీసుకొనవలెను మరియు సదరు బిడ్డరు ఏదేని కారణము కొరకు మా బ్యాంకుకు ఎటువంటి రికోర్స్ ఉండదు. విఫలమైనచో ఇంతకుముందు డిపాజిట్ చేసిన 10% మొత్తాన్ని జప్తు చేయబడును మరియు వాహనము తిరిగి విక్రయించబడును లేదా తరువాతి అత్యధిక బిడ్డు ఆఫరు చేసిన వ్యక్తికి ఆఫరు చేయబడును.
4. కొనుగోలుదారు అతని/ఆమె పేరున వాహనమును బదిలీ చేసుకొనేందుకు రిజిస్ట్రేషన్ చార్జీలు, పర్మిట్ ట్రాన్స్‌ఫర్ ఖర్చులు, అన్ని పన్నులు సెస్, జీఎస్టీ, ఇన్సూరెన్స్ ప్రీమియం ఖర్చులు వగైరా వంటివి భరించవలెను.
5. వేలం తేదీలోగా పూర్తి బకాయి మొత్తములను చెల్లించుటలో విఫలమైతే పైన తెలిపిన తేదీన వేలము అమ్మకము నిర్వహించుట గురించి రుణగ్రహీతలు/హామీదారులు, వారి చట్టబద్ధవారసులు, ప్రతినిధులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
6. అధీకృత అధికారి/బ్యాంకు వారు అత్యధిక బిడ్డు అంగీకరించుటకు కట్టుబడి ఉండరు మరియు అధీకృత అధికారి/బ్యాంకు వారు ఎటువంటి కారణము తెలుపకుండా లేదా ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా అమ్మకము యొక్క ఏదేని నియమనిబంధనలను మార్చుటకు మరియు అమ్మకమును వాయిదా వేయుటకు/నిలిపివేయుటకు/రద్దు చేయుటకు లేదా ఏదేని బిడ్డును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి విచక్షణాధికారం కలిగియున్నారు. అధీకృత అధికారి/బ్యాంకు వారు ఎటువంటి కారణము తెలుపకనే ఏదేని బిడ్డును అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు పూర్తి విచక్షణాధికారం కలిగియున్నారు.
7. బయానా మొత్తం డిపాజిట్ చేసిన తరువాత ఎవరైన బిడ్డరు షెడ్యూల్ చేసిన తేదీన వేలమునకు హాజరగుటలో విఫలమైనట్లయితే డిపాజిట్ చేసిన 10% బయానా మొత్తాన్ని బ్యాంకు వారిచే తీసుకొనబడును.
8. అధీకృత అధికారి/బ్యాంకు వారు ఎటువంటి కారణము తెలుపకుండా మరియు ఎటువంటి మందస్తు నోటీసు లేకుండా ఏదేని సమయాన వేలమును నిలిపివేయుటకు లేదా అవసరమని భావిస్తే ఖాతాలో తనఖా పెట్టిన వాహనాలలో ఏదేని లేదా అన్నింటిని వేలము నుండి ఉపసంహరించుకొనుటకు లేదా వేలము వేయుటకు హక్కు కలిగి ఉన్నారు మరియు పూర్తి విచక్షణాధికారం కలిగియున్నారు.
9. ఆసక్తి గల పార్టీ తదుపరి వివరాల కొరకు అధీకృత అధికారి **(శ్రీ సునీల్ బానిక్ సిఎం ఎఆర్‌సి, హైదరాబాద్ జోన్, సంప్రదించు నెం. 9644974398)** వారిని లేదా పై పట్టికలో తెలిపిన **బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర** యొక్క సంబంధిత బ్రాంచ్‌లను సంప్రదించవచ్చును.
10. గెలుపొందిన బిడ్డరు పైన తెలిపిన విధంగా మరియు/లేదా ఏవిధంగానైన పూర్తి బిడ్డు మొత్తాన్ని డిపాజిట్ చేయడములో విఫలమైతే వేలం లేదా తాజా వేలము అమ్మకమును నిలిపివేయుటకు/వాయిదా వేయుటకు రద్దు చేయుటకు ఆవశ్యకత ఏర్పడుతుంది. వేలము పూర్తి చేయుటకు సంబంధించి అతను/ఆమె చేసే చర్యలు/సంయమనం/నిర్లక్ష్యం లేదా పొరపాట్లు చేసినట్లయితే ఆమేరకు బ్యాంకుకు ఎదురయ్యే నష్టాన్ని తీర్చడానికి నష్టపరిహారాన్ని చెల్లించుటకు బాధ్యులు అవుతారు.
11. ఒక్కొక్క వాహనానికి విడివిడిగా వేలము అమ్మకం నిర్వహించబడుతుంది మరియు అత్యధిక బిడ్డుకు వాహనము విక్రయించబడుతుంది.
12. బయానా డిపాజిట్ చేయు సమయాన లేదా అంతకంటే ముందుగా వేలములో పాల్గొనుట కొరకు పాల్గొనే బిడ్డర్లు స్వయం ధృవీకృత ఐడీ ప్రూఫ్ దాఖలు చేయవలెను.
13. వేలము వేయబడు వాహనానికి సంబంధించి అన్ని హక్కులు బ్యాంకు కలిగి ఉంటుంది. అధీకృత అధికారి/బ్యాంకు యొక్క నిర్ణయం తుదిగా ఉంటుంది మరియు సంబంధితులందరూ దానికి కట్టుబడి ఉండవలెను.

తేది: 23.01.2024, సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి,
ప్రదేశం: హైదరాబాద్ బ్యాంక్ ఆఫ్ మహారాష్ట్ర, హైదరాబాద్ జోన్

## బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో చోరి

**- గంజాయి, సీజ్ చేసిన వాహనాలు గయాబ్**
**- ఉలిక్కి పడ్డ ఉన్నతాధికారులు**

**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం) :** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా బూర్గంపాడు పోలీస్ స్టేషన్‌లో దొంగలు పడ్డారు. గతంలో సీజ్ చేసిన గంజాయితో పాటు ద్విచక్ర వాహనాలు చోరీకి గురయ్యాయి. పోలీసు స్టేషన్ లోనే ఈ ఘటన జరగడంతో మండలంలో చేర్చనియంగా మారింది. కట్టుదిట్టమైన భద్రత నడుమ ఉంచిన గంజాయి, వివిధ కేసులలో సీజ్ చేసిన ద్విచక్ర వాహనలు చోరీకి గురికావటం పోలీసు వర్గాల్లో సంచలనంగా మారింది. విషయం తెలు సుకున్న పోలీసు ఉన్నతాధికారులు ఉలిక్కిపడ్డారు. జిల్లా ఉన్నతాధికారులు హుటాహుటిన బూర్గంపాడు పోలీస్ స్టేషన్ కు చేరుకొని సంఘటన పై పూర్తి నివేదిక సమర్పించాలని కోరారు. కొంతమంది యువకులను అదుపులోకి తీసుకుని విచారణ జరుపుతున్నట్లు తెలుస్తోంది. పోలీస్ స్టేషన్ కే భద్రత లేదంటే మండలంలో నివసిస్తున్న సామాన్యుల పరిస్థితి ఏంటనే ప్రశ్న స్థానికులలో తలెత్తుతోంది. ఇంటి దొంగ మద్దత్తు లేనిదే స్టేషన్‌లో చోరి అసాధ్యం అనే భావన వ్యక్తమవుతోంది.




రెండు రోజుల క్రితం భద్రాద్రి జిల్లా కు చెందిన ఒక కానిస్టేబుల్ గంజాయితో ములుగు టాస్క్‌ఫోర్స్ పోలీసులకు అడ్డంగా దొరికిపోయినట్టు ప్రచారం జరుగుతోంది. గంజాయి రవాణాలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతంలోనూ పోలీసుల పాత్రలు గతంలో వెలుగు లోకి వచ్చాయి. ప్రస్తు తం స్టేషన్‌లో గంజాయి మిస్సవడం పై అనేక అనుమానాలు వ్యక్తమ వుతున్నాయి. దీనిపై పోలీస్ శాఖ ఉన్నతాధికారులు దృష్టి సారించి ఇంటి దొంగ గుట్టు బట్టబయలు చేస్తారా లేదా... అనేది చూడాల్సిఉంది.

# సంపాదకీయం

## పన్నుల హేతుబద్ధతతోనే రామరాజ్యం !

రామరాజ్య స్థాపనకు కంకణం కట్టుకున్న ప్రధాని నరేంద్రమోడీ..అందుకు అనుగుణంగా అడుగులు వేయాల్సి ఉంది. మోడీ సమర్థత కారణంగానే అయోధ్య రామమందిర వివాదం సమసింది.దాదాపు 500 ఏళ్లనాటి సమస్యకు పరిష్కారం దక్కింది. ఈ వివాదంలో ఎందరో అసువులు బాసారు. ఇది రావణకాష్టం లా ఇలాగే ఉంటుందా అన్న భయాలు ఉండేవి. అలాగే మోడీ సమర్థత కారణంగానే కాశ్మీర్‌లో 370 ఆర్టికల్ రద్దయ్యింది. ఆయన సమర్థత కారణంగానే పలు సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. ఈ క్రమంలో ఇక సామాన్యుల బతుకులు బాగుపడేలా చర్యలకు పూనుకోవాల్సి ఉంది. ఇవే ఇప్పుడున్న ప్రధాన సవాళ్లుగా గుర్తించాలి. క్షేత్రస్థాయిలో ప్రజలను కలుసుకుంటేనే ఈ సమస్యలు అర్థం అవుతాయి. ప్రధానంగా ఆహార ధాన్యాల ధరలను అదుపు చేయడం, పెట్రో ధరలను జిఎస్టీ పరిధిలోకి తీసుకుని రావాల్సి ఉంది. ఎందు కంటే ఏకీకృతపన్ను విధానం గురించి చెబుతున్న మోడీ ఇక్కడ మాత్రం ఇంకా వ్యాట్ అమలు చేయడం సరికాదు. అలాగే జిఎస్టీతో చాలా ఇబ్బందులు ఉన్నాయి. ప్రధానంగా జిఎస్టీని వ్యాపారులు కట్టే పన్నుగా చూడరాదు. ఇది నేరుగా ప్రజలపై భారం పడుతోంది. దీంతో బంగారం కొనేవాళ్లకు, ఇళ్లు కొందామను కున్న వారికి, ఇన్సూరెన్స్ తీసుకుంటున్న సామాన్య, మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతు న్నారు. మోయలేనంతగా పన్నుల భారం ప్రజల నడ్డి విరుస్తోంది. ఇన్‌కమ్ టాక్స్ కూడా వెసలుబాటు చూడాలి. నెలకు లక్షా 70 వేల కోట్ల ఆదాయం జిఎస్టీ ద్వారా వస్తుందని అనుకోవడం సరికాదు. హేతు బద్ధీకరణ చేస్తే 2 లక్షల కోట్లు కూడా రాబట్టవచ్చు. ఈ క్రమంలో ఎన్నికలకు వెళుతున్న వేళ సామాన్యుల గుండె చప్పుడు వినాలి. సామాన్యుల మన్‌కీ బాత్ వింటేనే సమస్యలు తెలుస్తాయి. ఢిల్లీలో అధికారులతో కూర్చుంటే సమస్యలు అర్థం కావు. జిఎస్టీ గురించి చర్చ పెట్టాలి. మరో వారం రోజుల్లో పార్లమెంట్ ముందుకు బడ్జెట్ ప్రతిపాదనలు రానున్నాయి. ఎన్నికల ముందు ఓటాన్ అకౌంట్‌కు వెళతారు. ఇప్పటికే ఏ రంగానికి ఎంత కేటాయింపులో నిర్ణయించి ఉంటారు. అయితే ఎన్నికల కు ముందు అన్న ధోరణి చాలాకాలంగా నడుస్తోంది. అలా కాకుండా దేశంలో ప్రజలు తమ బతుకులు తాము బతికేలా చూడాల్సిన అవసరం ఉంది. పెట్రో, గ్యాస్, ఇంటి కొనుగోళ్లు, ఉద్యోగాలకు అవసరమైన అవకాశాలు రావాలి. కేంద్రంలో ఉన్న బిజెపి కావచ్చు..రాష్ట్రాల్లో ఉన్న ముఖ్యమంత్రులు కావచ్చు... ప్రజలను దృష్టిలో పెట్టుకుని, వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగడం లేదు. ఉన్న దాంట్లో సర్దుకుని బతుకుదామనుకున్న ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారు. పన్నుల భారంతో ప్రజల నడ్డి విరుగుతోంది. భవిష్యత్తు మీద, దేశ ప్రజల మీద ఆలోచనలు లేని ప్రభుత్వాలు ప్రజల మీద స్వారీ చేస్తున్నాయి. కరోనాతో పూర్తిగా దివాళా తీసిన ప్రజలపై ధరలతో దాడులు చేస్తున్నారు. వారి నడ్డివిరిగి లేవలేని విధంగా మోదుతున్నారు. అధికార దండం ఉందికదా అన్న రీతిలో పాలకుల తీరు ఉంది. సామాన్యుడు బతకడమెలా అన్నది ప్రభుత్వాలు ఆలోచించడం లేదు. ఏం చేస్తే బాగుపడతారు..ఎలా చేస్తే ఉపాధి దొరుకుతుంది..ఏ పథకాల వల్ల నిరుద్యోగం పోతుంది.. ఏం చేస్తే రైతులు బతుకుతారు.. నిరుద్యోగు లకు ఉపాధి లేదా ..ఉద్యోగం కల్పించడం ఎలా అన్నఆలోచనలను పాలకులు విస్మరించారు. తాము చేసేదే గొప్ప అన్న రీతిలో పాలకలు ముందుకు సాగుతున్నారు. దేశంలో ఇంధన ధరలు చూస్తుంటే పాలకుల నిర్లక్ష్యానికి ప్రజలు బలవుతున్నారు. డబ్బు సంపాదనే ధ్యేయంగా కేంద్రం సామాన్యుల గురించి మాట్లాడడం లేదు. చాయ్‌వాలానని ఘనంగా చెప్పు కుంటున్న ప్రధాని మోడీ గతంలో మూడుసార్లు ముఖ్యమంత్రిగా..రెండు సార్లు ప్రధానమంత్రిగా వెలుగొందుతున్నా.. సామాన్యుల నాడి పట్టడంలో విఫలమయ్యారు. అయోధ్య ప్రారంభోత్సవంలో రామరాజ్యం గురించి ప్రస్తావించారు కనుక..ఇప్పటికైనా ప్రజల మన్‌కీ బాత్ అర్థం చేసుకోవాలి. జిఎస్టీ పేరుతో లక్షల కోట్లు వసూలు చేయడం పరమావధిగా బిజెపి ప్రభుత్వం సాగుతోంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా రికార్డు స్థాయిలో పెట్రోల్, డీజిల్,గ్యాస్ ధరలు పెరిగాయి. పెట్రోల్, డీజిల్ ధరలతో ఓరకంగా చెప్పాలంటే సర్కార్ వ్యాపారం చేస్తుందనే చెప్పాలి. ఇబ్బడిముబ్బడిగా పన్నులు పెంచుతూ దానిని ప్రజలకు అందకుండా చేస్తోంది. పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే సరుకు రవాణా భారం పెరిగి వివిధ రకాల వస్తువులపైనా ధరల మోత మోగుతుందన్న ఆలోచన చేయడం లేదు. పెట్రోల్ అన్నది సామాన్యుని వస్తువు. కార్లు, టూ వీలర్లు ఇప్పుడు సామాన్యుల కోసం మాత్రమే అని గుర్తించాలి. రవాణా కోసం వారు వీటిని ఉపయోగించక తప్పడం లేదు. మనదేశంలో సరైన ప్రజారవాణా లేకపోవడం వల్ల సామాన్యులు సైతం టూ వీలర్లను, కార్లను ఉపయోగిస్తున్నారు. ఇంధన ధరలు మండిపోతుండటంతో వినియోగ దారులపై భారాన్ని తగ్గించేం దుకు సుంకాన్ని తగ్గించాల్సి కేంద్రం,రాష్ట్రాలు దాని గురించి ఆలోచించడం లేదు. ఇప్పటికే ధరలమోత, పెరుగుతున్న ద్రవ్యోల్బణం మధ్య దేశంలో వంటగ్యాస్ భారం కూడా సామాన్యులపై పడింది. భారత్‌ను ఏళ్లుగా నిరుద్యోగ సమస్య వెంటాడుతోంది. ఎప్పుడూ లేనంతగా నిరుద్యోగం గరిష్ఠ స్థాయికి చేరుకుంది. తక్షణమే ఉద్యోగాల కల్పనకు పెద్దపీట వేయాల్సిన పరిస్థితులు నెలకొన్నా.. వాటిని విస్మరించారు. ఇందుకోసం మౌలిక సదుపాయాల కల్పన, తయారీ రంగం, రియల్ ఎస్టేట్ రంగాలకు కేంద్రం విరివిగా ప్రోత్సాహకాలు ఇవ్వాల్సి ఉంది. ఈ క్రమంలో ప్రభుత్వం తప్పులు సరిదిద్దుకుని ముందుకు సాగాలి. అందుకు బడ్జెట్ సమావేశాల్లో ప్రణాళిక సాగాలి. బడ్జెట్ ద్వారా ప్రజల కష్టాలకు చెక్ పడాలి. ఉన్న ఆదాయవనరులను పేదలకు ఉపయోగపడేలా, సామాన్యులకు ఊరడింపు కలిగేలా చర్చలు చేయాలి. బడ్జెట్ అన్నది ఏటా జరిగే ఓ తంతుగా మారరాదు. ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో అర్థం చేసుకుని ముందుకు సాగాలి. ఎన్నికలు వస్తున్న తరుణంలో మోడీ ప్రభుత్వం మరోమారు ఫిబ్రవరి 1న బడ్జెట్‌ను ప్రవేశ పెట్టబోతున్నది. ప్రజలంతా నిస్సత్తువగా ఆశగా చూస్తున్న వేళ బడ్జెట్‌పై ఆశలు కలిగించాలి. ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ఆర్థిక వ్యవస్థ ఉత్తేజానికి చర్యలు చేపడుతూనే దీర్ఘకాలంగా ఉన్న నిరుద్యోగం, ఆరోగ్య సంరక్షణ వంటి వాటిపై దృష్టి సారించాల్సి ఉంది.

## ప్రజాస్వామ్యంలో రాజ్యాంగానికి ఉత్కృష్ట స్థానం

### భారత రాజ్యాంగం ఆమోదానికి సభ్యులు ప్రతులపై సంతకాలు చేసిన దినం

భారత రాజ్యాంగం ద్వారా భారత దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చింది. 1950 జనవరి 26 న భారత రాజ్యాంగాన్ని అమలు పరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించింది. ప్రతి సంవత్సరం భారత రాజ్యాంగ అమలు దినమైన. జనవరి 26 రోజును గణతంత్ర దినంగా జరుపు కుంటారు. పొట్టకూటికోసం, వ్యాపారం పేరుతో, మన దేశంలో అడుగు పెట్టిన శ్వేత జాతీయులు, చివరకు మన దేశాన్ని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రా జ్యంలో భాగంగా చేసుకోగా, సుదీర్ఘకాలం పరాయి పాలనలో మగ్గిన దేశం భారతదేశం. ఎందరో స్వాతంత్ర్య సమర యోధుల త్యాగ ఫలితాలతో 1947 ఆగస్టు 15న స్వతంత్ర భారత మాత స్వేచ్ఛా వాయువులు పీల్చ గలిగింది. స్వయం పాలనాధికారాన్ని దక్కించుకున్న దేశంలోని అన్ని మతాలు, తెగలు, నిమ్న దళితులు, గిరిజనులు, వెనుక బడిన కులాల తదితర వర్గాలకు సైతం న్యాయం జరిగేలా, వారి హక్కులకు భంగం వాటిల్లకుండా ఉండేందుకు, సర్వసత్తాక సౌర్వభౌమాధికారాన్ని దక్కించు కొనేందుకు వీలుగా రాజ్యంగాన్ని రూపొందించాల్సిన బాధ్యత అప్పటి ప్రభుత్వంపై పడింది. రాజ్యాంగం అంటే దేశానికి, ప్రజలకు, ప్రభుత్వానికి కరదీపిక లాంటిది. ఆ దీపస్తంభపు వెలుగుల్లో సర్వసత్తాక సౌర్వభౌమాధికార దేశంగా ప్రగతి వైపు అడుగులు వేయాలి. అందుకనే రాజ్యాంగానికి ఆధునిక ప్రజాస్వామ్య చరిత్రలో అంతటి విశిష్టమైన స్థానముంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన దేశం కంటే ముందు అనేక దేశాలు రాజ్యాంగాలను రచించాయి. అయితే భారత రాజ్యాంగ రచన ఒక సంక్లిష్టం. దేశంలో అనేక మతాలు, తెగలు, ఆదీవాసీలు, దళితులు, అణగారిన, పీడనకు గురైన వర్గాలు... తదితరులు ఎందరో ఉన్నారు. సదరు వర్గాల ఆకాంక్షలకు అనుగుణంగా రాజ్యాంగ రచన నిస్సందేహంగా ఒక పెద్ద సవాలే. ఇందుకు భారత తొలి రాష్ట్రపతి బాబు రాజేంద్ర ప్రసాద్ నేతృత్వంలో డా.బాబా సాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన (ముసాయిదా) డ్రాఫ్టింగ్ కమిటీని ఏర్పాటు చేశారు. రాజ్యాంగాన్ని తయారు చేసుకోవడానికి దేశంలోని సుప్రసిద్ధ నాయకులు, న్యాయ కోవిదులు అనుభవజ్ఞులు, విద్యావేత్తలు, వివిధ రంగాల నిపుణులు, ప్రముఖులతో రాజ్యాంగ నిర్మాణ సభను నిర్వహించు కున్నారు. రాజ్యాంగ రూపకర్త అంబేద్కర్ భిన్నత్వ సమ్మేళితమైన దేశానికి రాజ్యాంగాన్ని రూపొందించడంలో ప్రముఖ పాత్రలో ఎంతగానో శ్రమించారు. ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనతో పాటు కోట్లాది మంది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించేలా రాజ్యాంగాన్ని లిఖించారు. కులాలు, విభిన్న మతాలు, రకరకాల కట్టూ బొట్టు ఆచార వ్యవహారాల సంఘటిత భారతావనికి స్వపరిపాలనా రూపకల్పనను రాజ్యాంగ బద్ధం చేశారు. రాజ్యాంగ మంటే కేవలం ప్రభుత్వ విధి విధానాలు, శాసన సభల రూపకల్పనే కాదు... కోట్లాది పీడిత ప్రజల ఆశయాలను ప్రతిబింభించాలన్నది బాబా సాహెబ్ ప్రధానాశయం. ఆయన కృషి ఫలితంగానే ప్రపంచంలోనే కొత్తదైన రాజ్యాంగం రూపు దిద్దుకుంది. అందుకనే ప్రపంచంలోని అనేక దేశాల రాజ్యాంగాల కంటే భారత రాజ్యాంగం ఉన్నత విలువలు కలిగిందంటూ మన్ననలు పొందింది. అంబేద్కర్ చైర్మన్‌గా, జవహర్‌లాల్ నెహ్రూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్, సర్దార్ పటేల్, ఆచార్య జె.బి.కృపలానీ, డా.రాజేంద్ర ప్రసాద్, సరోజినీ నాయుడు, రాజాజీ, వల్లబ్ పంత్, బి.ఆర్.అంబేద్కర్, టంగుటూరి ప్రకాశం పంతులు, పట్టాభి సీతారామయ్య మొదలైన వారు ఈ సభలో సభ్యులు. 2 సంవత్సరాల, 11 నెలల, 18 రోజులు కష్టించి, రాజ్యాంగ సభ మొదటి సమావేశం 1946, డిసెంబర్ 9తో ప్రారంభించి 11 సార్లు, 165 రోజుల పాటు సమావేశాలు జరగగా, ఇందులో 114 రోజులు రాజ్యాంగం రాత ప్రతిపై వెచ్చించింది. రాజ్యాంగ రాతప్రతిని తయారుచేసే క్రమంలో రాజ్యాంగ సభ ముందుకు 7,635 సవరణ ప్రతిపాదనలు వచ్చాయి. వీటిలో 2,473 ప్రతిపాదనలను పరిశీలించి, చర్చించి, పరిష్కరించింది. ఏడు దశాబ్దాల కిందట 26నవంబర్ 1949నాడు డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన సర్దార్ వల్లభాయి పటేల్ ప్రతిపాదించి ప్రవేశ పెట్టారు. అందమైన చేతిరాతతో హిందీ, ఇంగ్లీషు ప్రతులను, 24 జనవరి 1950న 284 మంది సభ్యుల సంతకాలతో అమోదించారు. రెండు రోజుల తర్వాత 26 జనవరి 1950నుంచి మన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. రాజ్యాంగాన్ని సభలో ప్రవేశపెట్టే ముందు అప్పటి రాష్ట్రపతి డాక్టర్ రాజేంద్రప్రసాద్... మహాత్మాగాంధీకి నివాళులు అర్పించి ప్రసంగించారు. రాజ్యాంగాన్ని ఆమోదించిన తర్వాత జాతీయ గీతం 'జనగణమన'ను స్వాతంత్ర్య సమర యోధురాలు పూర్ణిమా బెనర్జీ ఆలపించారు. భారత రాజ్యాంగం ప్రపంచంలోని అతి పెద్ద లిఖిత రాజ్యాంగాలలో ఒకటి. భారత రాజ్యాంగ రూపకల్పన సమయంలో 8 షెడ్యూళ్ళు ఉండగా ప్రస్తుతం 12 షెడ్యూళ్ళు ఉన్నాయి. అవతారిక, 448 అధికరణాలు, 12 షెడ్యూళ్ళతో కూడిన గ్రంథం ఇది.

# జాతీయ బాలికా దినోత్సవం

జాతీయ బాలికా దినోత్సవం ప్రతి సంవత్సరం జనవరి 24న నిర్వ హించబడుతుంది. సమాజంలో బాలికల సంరక్షణ, హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల మొదలైన అంశాలపై ఈ బాలికా దినోత్సవం రోజున అవగాహన కల్పిస్తారు. బాలికలపట్ల వివక్ష, అసమానత, చిన్నచూపు, లైంగిక వేదింపులు, అత్యాచారాల నుండి రక్షించడానికి కుటుంబం, మిత్రులు, సమాజం సన్నద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా వుంది. ఆడపిల్ల అనగానే సమాజంలో చిన్నచూపు చూస్తున్నారు. అంతేకాకుండా కడుపులో బిడ్డ ఆడపిల్ల అని తెలియగానే భ్రూణ హత్యలకు పాల్పడుతున్నారు. పుట్టిన తరువాత అనేక ఆంక్షలు విధిస్తున్నారు. వాటిని నిర్మూలించి ఆడపిల్లలపై ప్రత్యేక దృష్టిసారించే దిశగా భారత ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్మెంట్ మిషన్' పేరుతో ఒక కార్యక్రమం రూపొం దించింది. అందులో భాగంగా 2008లో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంతో జాతీయ బాలికా దినోత్సవంను ప్రారంభించడం జరి గింది. సమాజంలో బాలికలు ఎదుర్కొన్న సమస్యలు గురించి ప్రజలలో అవగాహన పెంచడానికి జరుపు కుంటారు. బాలిక శిశు వు గురించి అసమానత్వం, విద్య, పోషణ, చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, గౌరవం, బాల్య వివాహంల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తారు. బాలికల రక్షణ కోసం కేంద్ర ప్రభుత్వం 'నేషనల్ గర్ల్స్ డెవలప్‌మెంట్ మిషన్' పేరుతో ఓ కార్యక్రమం తెచ్చింది. బాలికల సంపూర్ణ ఎదుగుదల కోసం రకరకాల సదుపాయాలు కల్పిస్తోంది. వాటిలో భాగమే జాతీయ బాలికా దినోత్సవం. 2008 నుంచీ దీన్ని ఏటా నిర్వహిస్తోంది. సమాజంలో బాలికల సంరక్షణ, వాళ్ల హక్కులు, ఆరోగ్యం, విద్య, సామాజిక ఎదుగుదల అంశాలపై ఈ రోజున అవగాహన కల్పిస్తోంది. కేంద్రంలో నరేంద్రమోదీ ప్రధాని అయ్యాక... "బేటీ బచావో బేటీ పడావో" స్కీం తెచ్చారు. తద్వారా బాలికల చదువు, పెంపకంపై మరిన్ని జాగ్రత్తలు తీసుకునేలా చేస్తున్నారు. సమా జంలో మహిళల హోదాను ప్రోత్సహించటానికి జరుపు కుంటారు. బాలికలు సాధారణంగా వారి జీవితంలో ఎదుర్కొనే వివిధ రకాల సాంఘిక వివక్ష, లైంగిక దోపిడీని నివారించడం అత్యవసరం. సమాజంలో మహిళల ప్రాదాన్యత, భాగస్వామ్యం గురించి అవగా హన పెంచడానికి, ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థలు, వివిధ రాజ కీయ, సామాజిక, స్వచ్ఛంద సంస్థలు బాధ్యులు, సమాన విద్య, ప్రాథమిక స్వేచ్ఛ కోసం వివిధ కార్యక్రమాల ద్వారా వివరించడం జరుగుతుంది. బాలికల కంటే అబ్బాయిలకే ఎక్కువ ప్రాధాన్యత అధికంగా ఇవ్వడం సర్వత్రా వ్యక్తమవు తున్నది. ఇటీవల కాలంలో ఆడపిల్లగా పుట్టడం, పుట్టినా సురక్షితంగా మనుగడ సాగించడమే దుర్భరమైన దురవస్థ ఉంది. చైనా మొదలు అమెరికాతో సహా ఆధునికత వైపు అడుగులు వేస్తున్న భారత్‌లోనూ అమ్మాయిలపట్ల వివక్ష ఉంటుందని గ్లోబల్ ఎర్లీ అడల్సెంట్ స్టడీ పేరిట నిర్వహించిన



ఒక అధ్యయనంలో భాగంగా... అమ్మాయిలు పదహారేళ్ల వయసుకు చేరుకున్నప్పటికీ మానసిక ఒత్తిడికి గురవుతున్నారని తేలింది. ప్రపంచ ఆరోగ్య సంస్థ, జాన్‌హఫ్‌కిన్స్ బ్లూమ్ బెర్గ్ స్కూల్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ కిడ్స్ సంయుక్తంగా 15 దేశాల్లో నిర్వహించిన సర్వేలో అమ్మాయిలు శారీరకంగా బలహీనులనే విషయం... చిన్న వయసులోనే ముద్ర పడేలా చేయడంలో తల్లిదండ్రులు, బంధువులు, మిత్రులు, టీచర్లు కీలకపాత్ర పోషిస్తున్నట్టు తేలింది. చిన్నారులపై లైంగిక వేధింపులు నేడు మహిళా సంఘాలు, ప్రభుత్వ యంత్రాంగం నిత్యం ఎన్నో చర్యలు తీసుకుంటున్నా మైనర్లపై అత్యాచారాలు ఆగడంలేదు. సమాజంలో అమ్మాయిలు, మహిళలకు రక్షణ కరువ వుతున్నది. ఎంతోమంది ఆడ పిల్లలు ఈ లోకంలో అడుగుపెట్టక ముందే బలవంతపు మరణాలకు బలవు తున్నారు. ఆధునిక పరి జ్ఞానం ఎంత పెరిగినా మానవతా విలువలు మాత్రం పెరగడం లేదు. దానికి నిదర్శనం భ్రూణ హత్యలు. గర్భస్త శిశువుల లింగ నిర్ధారణను నిషేధించి తద్వారా ఆడపిల్లల భ్రూణ హత్యలు నివారణ కోసం 1994లోనే చట్టం తెచ్చినా అది ఏనాడూ పకడ్బందీగా అమలైన జాడలు లేవు. దేశంలో నానాటికీ అడపిల్లల సంఖ్య తగ్గిపోతూ, కొనసాగితే చాలా సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుం దనేది కాదన లేని వాస్తవం. ఇదే కాక ప్రపంచంలో జరుగుతున్న బాల్య వివాహాల్లో 40% పైగా భారతదేశం లోనే జరుగుతున్నాయని ఇటీవలే యూనిసెఫ్ గణాంకాలను వెల్లడించింది. బాలికల ఉన్నత విద్య మరో సమస్యగా మారింది, ఇప్పటికి అధిక రాష్ట్రాల్లో 40%నికి పైగా పదో తరగతి కంటే ముందే బడి మాని వేస్తున్నారు. ప్రభుత్వాలు ఎన్ని కార్యక్రమాలు చేసినా ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నా, ఉన్నత విద్యలో డ్రాపౌట్స్ తగ్గడంలేదు. బాల్య వివాహం కారణంగా రాష్ట్రంలోని 28 శాతం మంది బాలికలకు పద్దెనిమిది సంవత్సరంలోపే వివాహాలు చేస్తున్నారు. యునెస్కో వెలువరించిన ప్రపంచ విద్య నివేదిక ప్రకారం భారత దేశంలో వయోజన నిరక్షరాస్యులలో మహిళలు 68 శాతం వున్నారు. పంతొమ్మిది ఏళ్లు నిండక ముందే దాంపత్య జీవితంలో అడుగు పెడుతున్నారు. బాలికల సంఖ్య 41 శాతం అని జనగణనలో తేలింది. బాల్య వివాహాలు, పాఠశాలలు చేరువ, అందుబాటులో పూర్తి స్థాయిలో లేకపోవడం, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్ల కొరత, లైంగిక విచక్షణ వంటి సమస్యలు భారతావనిలో బాలిక విద్యకు శాపంగా పరిణ మించింది. పోషకాహార లోపం కారణంగా రక్తహీనతతో బాధపడుతున్న బాలికల సంఖ్య దేశంలో దాదాపు డెబ్భై శాతం అన్న అంచనాలు తీవ్రంగా కలవర పరుస్తున్నాయి. మహిళా కార్మిక శక్తి, వారి ఆదాయం, అక్షరాస్యత స్థాయి, జననాల విషయం, తదితర అంశాల్లో అధమస్థాయిలో వున్న 20 దేశాల్లో మన దేశం ఒకటి కావడం ఆందోళనకర అంశం. మహిళలు పురుషులకన్నా ఎందులోనూ తక్కువ కాదు. ఆడపిల్లలు ప్రతి రంగంలో, చదువులో మొదలుకుని ఆటల దాకా, రాణిస్తున్నారు. పురుషులతో పోటీ పడుతున్నారు. బాలికలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలియ చేయడమే కాకుండా, ఆ సమస్యలు పరిష్కరించ బడినప్పుడు జరిగే పరిణామాల గురించి కూడా అవగాహన పెంచడానికి ఈ దినోత్సవం ఉపయోగ పడుతున్నది. ఆడపిల్లలకి తప్పనిసరి అవసరమైన భద్రత, సాంకేతిక విజ్ఞానాన్ని సేవల్ని అందుబాటులో వుంచాలి. బాలికలను విద్యావంతులను చేసి, బాల్య వివాహాలు తగ్గించడంలో, విద్యను అభ్యసించిన బాలికలు అధిక వేతనాలతో ఉద్యోగాలు పొందడంలో మార్గదర్శకంగా నిలవడం ద్వారా మహిళత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కూడా సహాయ పడు తున్నది. ప్రపంచ వ్యాప్తంగా బాల్య వివాహాల్లో నలభై శాతంకి పైగా భారత్‌లోనే జరుగుతున్నాయన్న చేదు నిజాన్ని యునిసెఫ్ స్పష్టం చేసింది. సమాజంలో చైతన్యం నింపాలంటే ముందు మహిళ జాగృతం కావాలి. స్త్రీ కళ్లు తెరిస్తే కుటుంబం, దానితో పాటు గ్రామం, రాష్ట్రం, దేశం పురోగతి బాట పడతాయి' అని భారత తొలి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ గతంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుంచు కోవాలి. కౌమారదశలో ఆడపిల్లలు, యువతులు ఎదుర్కొనే వివిధ రకాల హింసను అంతం చేయాలి. బాలికలు వారి చట్టపరమైన హక్కులు మరియు జీవిత వాస్తవాలను గురించి తెలుసు కోవాలి. వారు మంచి విద్య, పోషణ, ఆరోగ్య సంరక్షణ హక్కులను కలిగి ఉంటారని అవగాహన కల్పించాలి. గృహ హింస చట్టం 2009, చైల్డ్ మ్యారేజ్ యాక్ట్ 2006 నిషేధించడం మరియు కట్న నిషేధ చట్టం 2006 వంటి చట్టాల గురించి వారి సరైన హక్కులు పొందడానికి మరియు జీవితంలో అన్ని సవాళ్లను ఎదురుకొని ముందుకు వెళ్ళాలి.

రామ కిష్టయ్య సంగన భట్ల, 9440595494

# ఉత్తమోత్తమ రాజ్యాంగం

భారత రాజ్యాంగం ప్రపంచ దేశాలకే తల మానికం. ఎన్నో కసరత్తులు చేసి మనం లిఖించు కున్నాం. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ గారి కృషి మరువలేనిది.రాజ్యాంగ రచనకు ఆయన చేసిన కృషి మరువ లేనిది. ఎన్నో దేశాల రాజ్యాంగాలను పరిశీలించి, పరిశోధించి ఒక వినూత్నమైన రాజ్యాంగం ను అయన ఆధ్వర్యంలోని త్రయం రచించారు. అందులో కొన్ని ఎవనగా అమెరికా రాజ్యాంగం నుంచి ప్రాథమిక హక్కులను గ్రహించటం. ముందు మనకు హక్కులు లేవు. అమెరికా పౌరులు అనుభవిస్తున్న హక్కులను చూసి మహాత్మా గాంధీ ప్రేరణ చెంది, హక్కులను భారత రాజ్యాంగం లో చేర్చాలని ఆశ పడ్డారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగంలో చేర్చారు. అలానే ప్రాథమిక విధులు సోవియట్ యూనియన్ నుంచి గ్రహించారు. ఆదేశిక సూత్రాలు ఐర్లండు దేశం నుంచి గ్రహించారు. బ్రిటీష్ రాజ్యాంగం నుంచి పార్లమెంటరీ విధానం స్వీకరించారు. ఇవి మచ్చుకు కొన్ని మాత్రమే.నేడు మనం దేశాన్ని పాలించుకునే విధి విధానాలు అన్నీ రాజ్యాంగం లో నిక్షిప్తపరిచారు. ఒక్క మాటలో చెప్పాలంటే దేశ మౌలిక శాసనమే రాజ్యాంగం. మనది చాలా ఉన్నతమైన రాజ్యాంగం. ఈ రాజ్యాంగం రచించటానికి రెండు సంవత్సరాల పదకొండు నెలల పద్దెనిమిది రోజులు పట్టింది.. అనేక అంశాలు రాజ్యాంగంలో చొప్పించబడ్డాయి. ప్రపంచంలో కెల్ల అతి పెద్ద రాజ్యాంగం భారత దేశ రాజ్యాంగమే. ఈ రాజ్యాంగం చాలా దృఢమైనది. అందుకు తగ్గట్టే రాజ్యాంగానికి ఇంద్రుని వాహనం ఐరావతం (ఏనుగు ) గుర్తు పెట్టారు. సహజంగానే భారత రాజ్యాంగం చాలా పెద్దది. అనేకనెక సవరణలు జరిగాయి. నేడు అన్నీ దేశాల కంటే ఉత్ కృష్ట రాజ్యాంగం ముగా చెలామణిలో ఉంది. రాజ్యాంగంలో ప్రతి విషయం అమూలగ్రము గా చర్చించబడింది. భారత రాజ్యాంగం లో ముఖ్యంగా అతి సున్నితమైన విషయం చర్చింప బడింది. అది ఏమిటంటే 'మత హక్కు '. మతం విషయంలో ఎవరి మనోభావాలు వారికి ఉంటాయి. భారత దేశంలో అనేక మతాలు ఉన్నాయి. ఏ మతమైన ఎవరైనా స్వీకరించవచ్చు, ఇష్టం లేకపోతే పరిత్యజించ వచ్చు. ప్రధాన మతములు హిందూ, ముస్లిం, క్రైస్తవం. ఈ మతాలు అవలంభించిన వారికి పూర్తిగా మత స్వేచ్ఛ ఉంది. భారత్ లో చాలా దేవాలయాల్లలో హిందూ, ముస్లిం కట్టడాలు ప్రక్క ప్రక్క నే ఉండటం ఈ విశ్వవం లో ఎక్కడా లేదు. మత సామరస్యానికి ప్రతిక భారత దేశం. ఇక క్రైస్తవం లో అయితే మత ప్రచారం చెసుకునే వీలు ఉంది. ఏ మతం వారైనా అ మతాలను ప్రచారం చేసుకోవచ్చు అయితే బలవంతపు మత మార్పిడులు రాజ్యాంగం నిషేధించింది. కొంత మంది మత మూరు?లు బలవంతపు మార్పిడులు చేయడం, డబ్బు ప్రలోభ పెట్టడం చేస్తున్నారు. ఇది రాజ్యాంగానికి వ్యతిరేకం. ఇటువంటి మత మార్పిడులు భారత్ ఎన్నటికీ ప్రోత్సహించదు. అన్నీ మతాలను గౌరవించడమే భారత రాజ్యాంగ లక్షణం.అందుకే భారతదేశం లౌకిక రాజ్యం అయింది. లౌకిక రాజ్యానికి అసలు, సిసలు ఉదాహరణ భారతే. కనుక ప్రతి రాజకీయ పార్టీ కూడా లౌకికత్వమే మా పార్టీ లక్ష్యం అని ఉదరగొడుతూ ఉంటాయి. మతాన్ని గురించి ఉదాత్త మైన అంశాలు భారత రాజ్యాంగం లోనే ఉన్నాయి. మన పొరుగున ఉన్న పాక్, బంగ్లా దేశాలలో హిందూ ఆలయాలు ధ్వంసం కావడం లౌకికత్వానికి భంగం కలగడం శోచనీయం. పాక్, బంగ్లా కన్నా భారత్ లోనే ముస్లిమ్స్ అధికం. మన దేశంలో ముస్లిమ్స్ కు ఎటువంటి కట్టుబాట్లు లేవు. వారికి పూర్తి మత స్వేచ్ఛ ఉంది.. అందుకే భారత్ ను, భారత రాజ్యాంగాన్ని అందరూ గౌరవిస్తారు. ఇక అతి ముఖ్యమైన ఓటు హక్కు విషయానికి వస్తే పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి భారత్ లో ఓటు హక్కు ఉంది. ఇందులో వివక్షత లేదు. కుంటి, గుడ్డి, ముగా, చెవిటి, దివ్యాంగులు, చదువు కున్న వారు, చదువు లేని వారు అందరికీ 18 సంవత్సరాలు నిండి ఉంటే చాలు వారు ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. కొన్ని దేశాలలో ఈ వెసులుబాటు లేదు. చదువుకున్న వారికి రెండేసి ఓట్లు వేసే పద్ధతి ఉంది. రాజకీయాల పైన అవగాహన ఉంటే చాలు భారత్ లో ఎవరైనా ఓటు వేయవచ్చు. ఓటు ప్రభుత్వాలను మార్చే ఆయుధం. అటు వంటి ఓటు నిర్ణిత వయసు నిండిన వారికి ఇవ్వటం సహేతుకమే. ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో, మరెన్నో అంశాలు భారత రాజ్యాంగం లో పొందుపరచబడ్డాయి.భారత రాజ్యాంగాన్ని మార్చాలి అంటే ఒక పద్ధతి ఉంది. ఆ పద్ధతి ప్రకారమే రాజంగాన్ని మార్చాలి. బ్రిటీష్ రాజ్యాంగం మాదిరి మనది సరళ ( తేలిక ) రాజ్యాంగం కాదు. దృడమైన, కఠిన (పరుష ) రాజ్యాంగం. దాదాపు 120 కోట్ల ప్రజానికానికి మన రాజ్యాంగం ప్రాణం, ఊపిరి వంటిది.అందుకే భారత రాజ్యాంగాన్ని పలువురు కొనియాడారు. రాజ్యాంగానికి ఆద్యుడు అయిన అంబేద్కర్ గారు వ్యాఖ్యానిస్తూ "భారత రాజ్యాంగం ప్రపంచం లో కెల్ల ఉన్నత రాజ్యాంగం " అని పేర్కొనడం మనకు గర్వకారణం.

- కనుమ ఎల్లారెడ్డి,
- ఆస్టిన్, టెక్సస్ స్టేట్,
- అమెరికా,93915 23027.

# పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న బెల్ట్ షాపులు

## అర్ధరాత్రి అపరాత్రి లేని అమ్మకాలు - మామూళ్ల మాయలో అధికారులు - బెల్ట్ షాపుల అక్రమాలకు అడ్డుకట్ట ఎప్పుడు ?

**కేసముద్రం జనవరి 23 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలంలో బెల్టు దుకాణాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తూ మద్యాన్ని విచ్చలవిడిగా విక్రయిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు పల్లెలు,పట్టణాలనే తేడా లేకుండా ఏరులైపారుతున్నాయని తెలిసినా,అటువైపు కన్నెత్తి కూడా చూడకుండా ఎక్సైజ్ అధికారులు వ్యవహరించడం జరుగుతుందని ప్రజల ఆరోపణలు బహిరంగంగానే వినిపి స్తున్నాయి. జిల్లా వ్యాప్తంగా బెల్టు షాపుల దందా జోరు గాసాగుతోంది. పల్లెలు,పట్టణాలనే తేడా లేకుండా కిరాణా దుకాణం నుంచి మొదలుకొని నివాసగృహాలు,పాన్ షాపులు లలో మద్యం ఏరులై పారు తోంది. భవననిర్మాణ కార్మికు లకు, కూలీలకు, ఇసుక రవాణా కార్మికులకు తెల్లవారు జామునే మద్యం అందిస్తూ బెల్టు దందాను మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిస్తున్నారు. గతంలో వైన్ షాపుల పరిసరాలలో కొనసాగినప్పటికి ఈ దందా ప్రస్తుతం గల్లీకొకటి ఏర్పాటు కావడంతో మద్యం ప్రియులు ఉదయం టీ,కాఫీలకు బదులుగా మద్యంను తాగుతూ ఎక్కడ పడితే అక్కడ పడిపోతూ గాయాలపాలవుతున్నారు. వైన్ షాప్ లలో డబ్బులు వుంటేనే, మరియు 10 గంటల తరువాత విక్రయి స్తారు కానీ బెల్ట్ షాప్ లలో 24 గంటలు అందుబాటులో వుంటూ రాష్ట్రాన్ని తాగుబోతుల రాజ్యం గా మారుస్తున్నయి. కొన్ని ప్రాంతాలలో ప్రత్యేకంగా ఉదయం పూట వాహనాలలో తీసుకువచ్చి కిరాణా దుకాణాలలో బెల్ట్ దందా నడిపి స్తున్నారు. ఈ విషయం ఎక్సైజ్ అధికారులకు తెలిసినా అటు వైపు కన్నెత్తి చూడడం లేదనే విమర్శలు కూడా ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా గ్రామాల్లో బెల్టుదుకాణాలు కొనసాగుతున్నా.. చర్యలు తీసుకోవడంలో అధికార యంత్రాంగం విఫలమవుతోందన్న ఆరోపణలు సర్వత్రా వినిపిస్తున్నాయి.లిక్కర్ డాన్లు కమీషన్లకు బెల్టు షాపుల వారికి మద్యం సరఫరా చేస్తున్నారు.రోజుకు ఎంత అమ్మితే అంత కమీషన్లు అందిస్తుండడంతో బెల్టుషాపుల నిర్వాహకులు ఒకరిని చూసి మరొకరు ఈ దందాను జీవనోపాధిగా చేసు కుంటున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ దందాను బహిరంగంగా కొనసాగిస్తూ ప్రజలను మత్తులో ముంచుతున్నారు. ఆ మద్యం తాగిన వ్యక్తులు వాటికి బాని సలై తమ ఆరోగ్యాలను పాడుచేసుకుంటున్నారు. ఒకప్పుడు నగరాలు,పట్టణ ప్రాంతాలకే పరిమితమైన ఈ దందా ప్రస్తుతం గ్రామీణ ప్రాంతాల్లోనూ విచ్చలవిడిగా కొనసాగు తోంది. ఓవైపు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో బెల్టు దుకాణాలపై ఉక్కుపాదం మోపుతున్నామని అధికారులు ప్రకటిస్తుంటే.. మరోవైపు గ్రామీణ ప్రాంతాల్లో యథేచ్ఛగా బెల్టు దుకాణాలు కొనసాగుతున్నాయి. కొత్త మద్యం విధానం అమల్లోకివచ్చిన ఈ కొద్ది రోజుల్లోనే గ్రామాల్లో బెల్టుదుకా ణాలు జోరందుకు న్నాయంటే పరిస్థితి ఏవిధంగా ఉందో ఇట్టే అర్థమవుతుంది. ఒక్కో గ్రామంలో పదుల సంఖ్యలోనే మద్యం షాపులు కొనసాగుతున్నాయి. మండలంలోని కొన్ని గ్రామాలలో బెల్టు షాపులు నిర్వహిస్తే కఠినంగా వ్యవహరిస్తామని గ్రామస్థులు ఏకగ్రీవ తీర్మానం చేస్తున్నారు.మండల వ్యాప్తంగా సుమారు నాలుగు వందల నుంచి ఐదు వందల వరకు బెల్టుషాపులు నిర్వహిస్తున్నారని తెలుస్తుంది. అందులో బాటిళ్లను ఎంఆర్పీ కంటే రూ.50 నుంచి రూ.100 లు ఎక్కు వకు విక్రయి స్తున్నారు. వివిధ ప్రాంతాల్లోని కిరాణా దుకా ణాలలో కల్తీమ ద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని తెలుస్తోంది. మండల వ్యాప్తంగా ఈ దందా సంగతి తెలిసిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నిరెత్తి నట్లుగా వ్యవ హరిస్తున్నారు. కొందరు సిబ్బందికి ప్రత్యేకంగా వారం,నెలకు చొప్పున ముడుపులు అందుతుండడంతో ఏదైనా ఫిర్యాదు రాగానే బెల్టు షాపుల నిర్వాహకులకు సమా చారం అందించి తనిఖీల విషయాలను చేరవేస్తున్నారు.దీంతో అప్రమత్తం అవుతున్న బెల్టు షాపుల వారు తనిఖీలలో ఏమీ దొరకకుండా జాగ్రత్త పడుతున్నారనే వాదనలు బహిరంగంగానే వినిపి స్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతా ధికారులు దృష్టిసారిస్తేనే ఈ బెల్టుదందాకు అడ్డుకట్ట పడడమే కాకుండా ప్రజల ఆరోగ్యాలకు రక్షణ కల్పించిన వార వుతారనీ, ప్రజల జేబు లకు పడిన చిల్లులు ఆగుతాయని



అభిప్రాయాలు వ్యక్తమవుతు న్నాయి.యువత మాత్రం నిత్యం వీటికి బానిస అయ్యి ఒళ్లు గుల్ల చేసుకుని భవిష్యత్ నాశనం చేసుకుంటున్నారు. ప్రజల ఆరోగ్యం పూర్తిగా దెబ్బతింటుంది. ఇకనయినా నూతన ప్రభు త్వం, సంబంధిత అధికారులు దృష్టి సారించాలి. బెల్ట్ షాప్ నిర్వాహకుల మీద ఉక్కు పాదం మోపాలి. బెల్ట్ షాపులను పూర్తిగా రద్దు చేయాలి. అధికారులు ఇప్పటికైనా స్పందించి ప్రజల మన్ననలు పొందాలి అని ఆశిద్దాం.

# రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలి

- ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్‌లను గుర్తించాం
- టర్నింగ్స్ వద్ద ఆక్రమణలను తొలగించాలి
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి, ఎస్పీ రూపేష్





**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్) :** జిల్లాలో రోడ్డు ప్రమాదాలను నివారించి విలువైన ప్రాణాలు కాపాడేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని మినీ సమావేశ మందిరంలో రోడ్డు భద్రత పై జిల్లా స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రహదారి ప్రమాదాలు సంభవించకుండా రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జిల్లా పరిధిలో ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ లను గుర్తించడం జరిగిందని, ముఖ్యంగా లక్దారం , కంది, నోవా పాన్, ముత్తంగి స్వీట్ హార్ట్ కార్నర్, రుద్రారం గీతం రోడ్, కవలం పేట్ మామిడిపల్లి ఎక్స్ రోడ్ తదితర ప్రాంతాలలో రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు చేపట్టాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపకుండా అవగాహన కల్పించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ, రహదారుల ఇంజనీరింగ్ అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవలసిందిగా ఆదేశించారు. మానవ తప్పిదాలు, రోడ్డు బాగు లేక పోవడం,తదితర కారణాల వల్ల ప్రమాదాలు జరుగుతూ మృత్యువాత పడుతుండడం భాధాకరమన్నారు. ప్రతి ఒక్కరు రోడ్డు నిబంధలను పాటించేలా చూడాలని, అధికారులు కూడా బ్లాక్ స్పాట్ లుగా గుర్తించిన ప్రాంతాలలో రుంబుల్ స్ట్రిప్స్, స్టడ్స్ , సూచిక బోర్డులు, బ్లింకర్స్ , అదర్ సైడ్ బోర్డ్స్ వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. రోడ్డుపై, టర్నింగ్స్ వద్ద ఆక్రమణలను తొలగించాలని సూచించారు. జాతీయ రహదారికి ఇరువైపులా నిబంధనల మేరకు దారి ఉండాలన్నారు. రహదారి పక్కన గల డాబాల కు ఎంట్రీ, ఎగ్జిట్ అయ్యే విధంగా ఉండాలని,పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా ఉండేలా పంచాయితీ సెక్రటరీలు చర్యలు చేపట్టాలన్నారు. ప్రజలు రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా అన్ని పెట్రో ల్ బంకుల విషయంలోనూ ఆయా నిబంధనలు పాటించేలా చూడాలనీ సివిల్ సప్లై అధికారులకు సూచించారు.జాతీయ రహదారిపై హోర్డింగ్స్ పెట్టకుండా నో హోర్డింగ్ జోన్ పెట్టాలని సూచించారు.రోడ్డు భద్రతా మాసోత్సవం సందర్భంగా ఆయా వర్గాల వారికి, అందరు స్నేక్ హోల్డర్స్ కు వర్క్ షాప్ నిర్వహించి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. హైవేపై ప్రమాదాలు జరిగినప్పుడు సమయానికి అంబులెన్స్ అందుబాటులో ఉండాలని, ప్రమాదానికి గురైన వారిని ఏ విధంగా ఆసుపత్రికి చేర్చాలన్న విషయమై 108 సిబ్బందికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని డి ఎం అండ్ హెచ్ ఓ కు సూచించారు. గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న నేషనల్ హైవే రహదారులను శుభ్రం చేయించాలని డిపిఓ కు సూచించారు. జాతీయ రహదారి పక్కన ఎక్కడ కూడా ఎలాంటి చెత్త పడవేయకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదాలు నివారించడంలో అందరూ సమన్వయంతో పనిచేయాలన్నారు. అంతకుముందు జిల్లా ఎస్పీ రూపేష్ జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాలు, ఆయా ఏరియాలో, ప్రమాదానికి గల కారణాలను పిపిటి ద్వారా వివరించి, ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ మాధురి, నేషనల్ హైవే అథారిటీ పీడి,ఆయా అధికారులు, ఎల్ ఎన్ టి అధికారులు, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, వైద్య ఆరోగ్య, పంచాయితీ శాఖల అధికారులు, డిఆర్ఓ, ఆర్డీవోలు, ఆర్టీసీ ఆర్ ఎం,డి ఎం, తదితరులు పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీనర్సింహా స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు







**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్)** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు మంగళవారం యాదాద్రి శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి వారిని దర్శించు కొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద పండితులు ఆలయ మర్యాదలతో వేదమంత్రాలతో ఆశీర్వదించి ఘనంగా సత్కరించారు. స్వామి వారిని దర్శించుకున్న వారిలో మేడ్చల్ జిల్లా గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ నాగరాజు యాదవ్, బౌరంపేట్ పీఏసీఎస్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్‌కు శుభాకాంక్షలు



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ సర్కిల్ నూతన డిప్యూటీ కమిషనర్ గా నరసింహ నియమించబడ్డ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సార్ నాయక్ నగర్ మాజీ అధ్యక్షుడు బిఆర్ఎస్ నాయకులు ఏవి శేష చారి, ఎస్.కె అనోఖ్, కుడిపూడి వెంకటేష్ , వల్లూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టిగా గెలిపించారు.. అభివృద్ధి చేసుకుందాం





- ఎమ్మెల్యే కేపీ వివేకానంద

**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం129 - సూరారం కాలనీ డివిజన్లోని రాజీవ్ గాంధీ నగర్, స్కందానగర్, శివాలయ నగర్, మస్తానా బిల్డర్స్ నందు ఎమ్మెల్యే కేపీ. వివేకానంద 11వ రోజు కృతజ్ఞత యాత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుత్బుల్లాపూర్ నియోజక వర్గంలోని ప్రజలంతా మా ఓటు సరైన నాయకుడికి వేసినప్పుడు మాత్రమే అభివృద్ధి చెందుతుందని నమ్మి నన్ను అఖండ మెజారిటీతో గెలిపించిన ప్రజలందరికీ ధన్యవాదాలు తెలపడానికి ఈ కృతజ్ఞత యాత్ర చేపట్టామన్నారు. నాకు ఇంతటి అఖండ విజయాన్ని అందించిన కుత్బుల్లాపూర్ ప్రజలకు ఎప్పుడూ రుణ పడి ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్ నాయకులు ఫెరోజ్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

- ఎమ్మెల్యే కేపీ.వివేకానంద



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్)** కుత్బుల్లాపూర్‌లోని ఎమ్మెల్యే నివాస కార్యాలయం వద్ద దుండిగల్ మండల సిఐటీయూ కన్వీనర్ బి. లింగస్వామి అధ్వర్యంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఎమ్మెల్యే కేపీ.వివేకానంద ను కలిసి మున్సిపల్ కార్యాలయాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగ భద్రత కల్పిండంతో పాటు 17 డిమాండ్లతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎంప్లాయ్ యూనియన్ సభ్యులు మాట్లాడుతూ రాష్ట్రంలోని హైదరాబాద్ తో పాటు అన్ని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలలో సుమారు 64 వేల మంది ఇటువంటి ఉద్యోగ భద్రత లేకుండా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్నారని వీరికి ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు పర్మినెంట్ ఉద్యోగులకు చెల్లిస్తున్నట్టుగానే కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ సిబ్బందికి కూడా ఫిక్స్ డ్ పే, ఐఆర్ అందించాలని కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కరోనా వంటి విపత్కర పరిస్థితిలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన సేవలు మరువలేనివన్నారు. కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రతతో పాటు కనీస సదుపాయాలను కల్పించడంలో ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్, ఎంప్లాయిస్ యూనియన్ సభ్యులు ఎల్లయ్య, పెంటయ్య, మధు, సుశీల, బాలయ్య, రవి, జివేందర్, అమృత, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





- రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహా

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** జర్నలిస్టుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. మంగళవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి లో జిల్లా వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రూపొందించిన 2024 నూతన డైరీని జిల్లా కేంద్రంలోని మంత్రి నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సంగారెడ్డి జిల్లాలోని అర్హులైన జర్నలిస్టులకు త్వరలో ఇళ్ల స్థలాలు అందజేస్తామని తెలిపారు. అనంతరం అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి నూతన సంవత్సర డైరీను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జర్నలిస్ట్ డైరీలో ఎంతో విలువైన సమాచారం అందించారని, అందుకు అసోసియేషన్ సభ్యులకు అభినందనలు తెలిపారు. జర్నలిస్టులు ప్రజోపయోగకరమైన అంశాలపై సూచనలు, సలహాలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.సాయినాథ్, ప్రధాన కార్యదర్శి కృష్ణ, కోశాధికారి నాగభూషణం, అసోసియేషన్ సభ్యులు ఎర్ర వీరేందర్ గౌడ్, సునీల్, పుండరీకం, రాజేష్, ఆంజనేయులు, నర్సింలు, బక్కప్ప, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధికి సహకరించండి

- సీఎం రేవంత్ రెడ్డికి విన్నవించిన ఎమ్మెల్యే జిఎంఆర్



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** పటాన్చెరు నియోజకవర్గ అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. మంగళవారం సాయంత్రం రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లో సహచర శాసనసభ్యులు సునీత లక్ష్మారెడ్డి, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రావులతో కలిసి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రోటోకాల్ సమస్యలు సృష్టించకండి

- ఇంటెలిజెన్స్ చీఫ్‌కు ఫిర్యాదుచేసిన ఎమ్మెల్యే గూడెం



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు మారడం సహజమని, ఈ నేపథ్యంలో రాజ్యాంగబద్ధంగా కల్పించిన ప్రోటోకాల్ హక్కును సైతం ఉల్లంఘిస్తూ ఎలాంటి రాజ్యాంగ పదవులు లేని అధికార పార్టీ నాయకులు అధికారిక కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని, దీని మూలంగా రాజకీయ సమస్యలు ఉత్పన్నమయ్యే అవకాశం ఉన్నాయని ఈ విషయమై తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి రాష్ట్ర ఇంటలిజెన్స్ చీఫ్ శివధర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వివిధ అంశాలను ఆయన డిజిపి దృష్టికి తీసుకువచ్చారు.అధికారిక కార్యక్రమాల పర్యటనలో పోలీస్ ఎస్కార్ట్ ను తొలగించడం అధికార పార్టీ నుండి పోటీ చేసి ఓడిపోయిన అభ్యర్థి ప్రభుత్వ అధికారిక సమావేశాల్లో ప్రోటోకాల్ కు విరుద్ధంగా పాల్గొనడం ఏమిటని ప్రశ్నించారు. ఇలాంటి సంఘటనలతో నియోజకవర్గంలో శాంతిభద్రతల సమస్య ఉత్పన్నమయ్యే అవకాశం ఉందని ఆయన ఫిర్యాదు చేశారు. వెంటనే పై అంశాలపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే జిఎంఆర్ తో పాటు నర్సాపూర్ శాసనసభ్యురాలు సునీత లక్ష్మారెడ్డి, దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి, జహీరాబాద్ శాసనసభ్యులు మాణిక్ రావులు పాల్గొన్నారు.

## సూర్యనారాయణ స్వామిని దర్శించుకున్న బిఆర్ఎస్ నాయకులు రాజు



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** కోణార్క్ సూర్యనారాయణ స్వామి దేవాలయాన్ని పటాన్చెరు బిఆర్ఎస్ నాయకులు రాజు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు పూరి జగన్నాథ్ ఆలయాన్ని సందర్శించి పూజ నిర్వహించారు.

## టేబుల్ క్యాలెండర్లను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రధాన జిల్లా న్యాయమూర్తి ప్రభాకర్ రావు మంగళవారం టేబుల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏ. విష్ణువర్ధన్ రెడ్డి కార్యవర్గ సభ్యులు వి. మహేష్, ఎన్. క్రిష్ణ, డి.రాంరెడ్డి, వి. రాంరెడ్డి, బి. శ్రీనివాస్, పి. మానిక్ రెడ్డి, బి. దయాకర్ రెడ్డి,జుల్ఫాకర్, ఎం.నాగరాజు, అరుణ కుమారి, ఎం.సతీష్, కె.రాములు మరియు సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## టిపిటిఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



**నాగల్గిద్ద, జనవరి 23 (నినాదం న్యూస్):** టిపిటిఫ్ క్యాలెండర్ ను మంగళవారం జహీరాబాద్ మాజీ ఎంపీ సురేష్ షెట్కార్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నాగారం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఎక్కం పాండురంగారెడ్డి, మనూర్ మండల్ టిపిటిఫ్ అధ్యక్షులు శేరి విజేందర్ రెడ్డి, సీనియర్ టి పి టి ఎఫ్ నాయకులు మొగులప్ప, రిటైడ్ హెడ్ మాస్టర్ ఉన్నారు.

## మర్కోడు రామాలయంలో అయోధ్య ప్రాణ ప్రతిష్ట మహోత్సవాలు



**ఆళ్లపల్లి, జనవరి 22 నినాదం న్యూస్:** అయోధ్యలో రామ మందిరం ప్రారంభం సందర్భంగా మండల పరిధిలోని మర్కోడు రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు ఉదయం నుండి రామాలయానికి పెద్ద ఎత్తున భక్తులు చేరుకొని రామనామ స్మరణతో భజనలు కీర్తనలు ఆలపించారు. అనంతరం రామాలయం వద్ద మహా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు రామాలయం వద్ద నిర్వాహకులు బాణాసంచాను పెద్ద ఎత్తున కాల్చి సంబరాలను జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం గ్రామ పెద్దలు తాళ్లపల్లి వెంకన్న, తాళ్లపల్లి రామ్మూర్తి, అనుమోల వెంకటేశ్వరరావు, తాళ్లపల్లి నాగేష్, తాటికొండ వెంకటాచారి, రణం నారాయణ, బూర్ణ రాంబాబు, మల్లికార్జున్, దయాకర్ చారి, మన్యం సుబ్బారావు, వగలబోయిన సతీష్, శేఖర్, వెంకటేశ్వర్లు, బానోతు నాగేశ్వరరావు, యాసారపు సతీష్, భద్రం, వెంకన్న, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి రవాణాకు సహకరిస్తున్న కానిస్టేబుల్ అరెస్ట్....




**ఖమ్మం జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** కంచే చేను మేస్తున్నట్టుగా గంజాయి అక్రమ రవాణాన్ని కట్టడి చేయవలసిన రక్షకబటులే గంజాయి అక్రమ రవాణాకి పాల్పడి ఊచలు లెక్క పెట్టాల్సిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం లో చోటుచేసుకుంది. భద్రాచలం పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న ఒక కానిస్టేబుల్ చెడు వ్యసనాలకు అలవాటు పడ్డారు. అడ్డదారిలో అక్రమ సంపాదన కు గంజాయి రవాణా దారులతో చేయి కలిపాడు. వివరాల్లోకి వెళితే భద్రాచలం లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తికి ఎన్నికల సమయంలో చెక్ పోస్టుల వద్ద డ్యూటీ పడింది. దీనిని అసరాగా తీసుకుని చెక్ పోస్టుల వద్ద నుంచి గంజాయిని తరలించడం లో కీలక పాత్ర వహిస్తున్నాడు. గంజాయి రవాణా దారులతో చేతులు కలిపి చెక్ పోస్టుల వద్ద నుంచి గంజాయి సేఫ్ గా తరలించేందుకు సహకరిస్తున్నారు. ఈరోజు ఉదయం మణుగూర్ చెక్ పోస్టు వద్ద గంజాయి తరలిస్తున్న యువకులను , వారికి సహకరించిన కానిస్టేబుల్ ను పోలీసులు చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. దీంతో పాటుగా జిల్లాలో మిగిలిన స్టేషన్ లలో ఇంటి దొంగల పై ఆరా తీస్తున్నారు. ఈ క్రమంలోనే బూర్గంపాడు లో స్టేషన్ లో ఎంజాయ్ మిస్సింగ్ ఘటన వెలుగులోకి వచ్చింది.

## విద్యార్థిని ఆత్మహత్య...

- విగతజీవిగా విద్యార్థిని మహేశ్వరి...



**కారేపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్):** కారేపల్లి మండల పరిధిలోని కొత్తూరు తండా కు చెందిన బానోత్ మహేశ్వరి (17) ఖమ్మం లోని ఉమెన్స్ ఇంటర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతుంది. సంక్రాంతి సెలవుల్లో ఇంటికి వచ్చిన మహేశ్వరి సెలవులు పూర్తయి కాలేజీకి తిరిగి వెళ్ళకపోవడంతో కళాశాలకు ఎల్లని విషయమై తండ్రి ఈర్యా, తల్లి మందలించారు. మందలిచ్చిన విషయంలో మనస్థాపం చెందిన విద్యార్థిని ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కొద్దిసేపటి తర్వాత చూసిన చుట్టుపక్కల వారు చీరతో వేలాడుతున్న మహేశ్వరీ ని కిందకు దింపారు. జరిగిన సంఘటనను కూలి పనులకు వెళ్లిన తల్లిదండ్రులకు తెలియజేశారు. వారు వచ్చి పరిశీలించడంతో అప్పటికే మహేశ్వరి మృతి చెందింది. తాము మందలించామని తమ కూతురు ఆత్మహత్యకు పాల్పడిందని ఎటువంటి అనుమానిత కారణాలు లేవని తండ్రి ఈరియా ఫిర్యాదు చేశారు.ఎస్సై పుష్పాల రామారావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## శ్రీరాముని సేవలో కాలనీవాసులు



**అల్వాల్, జనవరి 23(నినాదం న్యూస్):** అల్వాల్ డివిజన్ పరిధిలోని చిన్నన్న తోట కాలనీలో సోమవారం అయోధ్యలో బాలరాముని ప్రాణప్రతిష్ట సందర్భంగా ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కాలనీలో పల్లకి సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు ప్రెసిడెంట్ అజిత్ రావ్, వైస్ ప్రెసిడెంట్ బ్రహ్మ చారి. జనరల్ సెక్రెటరీ నర్సింగ్ రావు, కాలిని వాసులు తదితరులు ఉన్నారు.

## భారీ హనుమంతుడి విగ్రహం ఆవిష్కరణ



**అల్వాల్, జనవరి 23 (నినాదం న్యూస్):** వెంకటాపురం డివిజన కొత్త బస్తి వెంకటపురం క్రాస్ రోడ్ లో29 ఫీట్ల ఎత్తు ఉన్న కొత్త బస్తి వెంకటాపూర్ క్రాస్ రోడ్లో అత్యంత అందమైన హన్మంతుని విగ్రహన్ని మన మల్కాజిగిరి నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హన్మంతరావు తన స్వంత ఖర్చులతో గత సంవత్సరం జనవరి 29 వ రోజున పూజ చేసి ప్రారంభం చేసి పూర్తి గావించి అయ్యోధ్య లో బలరాముని ప్రాణ ప్రతిష్ట చేసిన మంచి రోజున మన వెంకటాపురం కోత్తబస్తి యెక్స్ రోడ్ లొఅత్యంత జన సముద్రములో విగ్రహము ఆవిష్కరణ మాజీ ఎమ్మెల్యే మైనపల్లి హనుమంతరావు ఆవిష్కరణ చేశారు. ఈ కార్య క్రమం లో గుడి కమిటీ సభ్యులు డివిజన్ మచ్చ బొల్లారం కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్ .133 ,134 ,135 , కాంగ్రెస్ నాయకులు, సీనియర్ నాయకులు అశోక్ రెడ్డీ, లక్ష్మీకాంత్ రెడ్డీ ,సురేందర్ రెడ్డీ, నాగేశ్వర్ రావు, నల్ల బలవంత్ రెడ్డి, సూర్య కిరణ్, దేవేందర్, అశేష భక్త జన సముద్రము , మీడియా మిత్రులు, వివిధ కాలనీల హనుమాన్, రామ భక్తులు పాల్గొన్నారు., విగ్రహ ప్రతిష్ట కాగానే కమిటీ సభ్యులు హనుమాన్ విగ్రహానికి గజ మాల వేసి శ్రీ రాముని కీర్తనలు భక్తి గీతాలు ఆలపించారు.

# యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి

- యువకులకు టీ షర్టు అందించిన సర్పంచ్ ఇందిరా జ్యోతి...



**కారేపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్):** యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సమాజంలో మంచి గుర్తింపును తీసుకొచ్చుకోవాలని విశ్వనాధపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ హలావత్ ఇందిరాజ్యోతి అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం అందజేసిన క్రీడా సామాగ్రితో పాటు టీషర్టను యువకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఇందిరా జ్యోతి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంత క్రీడలకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. యువకులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. యువత సరైన దారిలో నడిచేలా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని, వారు ఏం పనులు చేస్తున్నారో ఓ కంట కనిపెడుతూ ఉండాలని సూచించారు. ఖాళీగా తిరగటం వల్ల వారి ఆలోచనలు చెడు వ్యసనాలపై పడే అవకాశాలు ఉంటాయని అటువంటి సమయంలో బాధ్యతను పెంచే ఆలోచనలపై దృష్టి మరల్చేలా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీమ శ్రీ, వార్డు సభ్యుడు గుగులోత్ రవి, కోఆప్షన్ సురభి నర్సింహారావు, పంచాయతీ సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## టీపీటీఎఫ్ మహాసభలను జయప్రదం చేయండి



**పెనుబల్లి, జనవరి 23 (నినాదం న్యూస్):** రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తున్న విద్యా వైజ్ఞానిక మహాసభలను టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ జయప్రదం చేయాలని కోరారు. పెనుబల్లి మండల పరిధిలోని లింగగూడెం కేజీబీవీ పాఠశాలలో గోడ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరికి సమాన విద్య, సమాన అవకాశాలు, సమాజ చైతన్యంతో పాటు విద్యారంగ పరంగా సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చైతన్యం తీసుకురావడానికి రాష్ట్ర విద్య, వైజ్ఞానిక మహాసభలను నిర్వహించినట్లు తెలిపారు. ఖమ్మం జిల్లా వేదికగా ఫిబ్రవరి 11 12 తేదీలలో జరిగే మహాసభలకు ముఖ్య అతిథులుగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సీతక్క, జిల్లా కలెక్టర్ వి పి గౌతం, సంబంధిత అధికారులు హాజరవుతున్నారని తెలిపారు. విద్య అభివృద్ధికి ఉపయోగపడే మహాసభలకు సంఘాలకు అతీతంగా అందరూ హాజరుకావాలని కోరారు. విద్య పరమైన అంశాలపై చర్చించుటకు అలాగే మంత్రుల, అధికారుల దృష్టికి తీసుకెళ్లే విధంగా సమస్యలపై సమీక్ష సమావేశంలో బుర్ర రమేష్, హరగోపాల్ ,ఖాసీం ,చందన, చక్రవర్తి, పి ప్రసాద్, కోదండరాం, నరసింహారెడ్డితో పాటు విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, విద్యాశాఖ సంచారకులు ఏ దేవసేన పలువురు వక్తలు హాజరవుతున్నారనీ తెలిపారు. జిల్లాస్థాయి సమావేశాలకు ఉపాధ్యాయులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి శ్రీను, అధ్యక్షులు యు మహేష్, ఎం నాగేశ్వరరావు,కే చిన్న రాము,జి హనుమంతు, పబ్బతి రమేష్ నాయుడు, చల్లా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధికి సహకరించాలి

- సింగరేణి సీఎండికి వినతిపత్రం...
- సిఎండి బలరాం నాయక్‌కు శుభాకాంక్షలు తెలిపిన హారునాయక్...




**కారేపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్):** మండల పరిధిలోని భాగ్యనగర్ తండా గ్రామానికి సింగరేణి నిధులు మంజూరు చేసి గ్రామ అభివృద్ధికి సహకరించాలని సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్‌ను మండల యువజన నాయకుడు హారు నాయక్ మంగళవారం వినతి పత్రాన్ని అందించారు.అనంతరం సింగరేణి ప్రభావిత ప్రాంతం అయిన భాగ్యనగర్ తండాను అభివృద్ధి చేసి దత్తత గ్రామంగా ప్రకటించాలని సిఎండి ను కోరారు.ముందుగా కొత్తగూడెం లో సింగరేణి సంస్థ సీఎండీ బలరాం నాయక్ ను కారేపల్లి మండల యువజన నాయకులు హరు నాయక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. హారు నాయక్ పలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని చూసిన సింగరేణి సీఎండీ బలరాం నాయక్ అతి త్వరలో సింగరేణి ప్రభావిత గ్రామాల సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని హారు తెలిపారు.

## ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయండి



**మహేశ్వరం, జనవరి 23 (నినాదం న్యూస్):** నూతనంగా ఏర్పడిన కడ్తాల్ మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ ఏర్పాటు చేయాలని స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కు వినతిపత్రం అందజేసి ఆధార్ సెంటర్ లేక ప్రజల అవస్థలను కలెక్టర్ కు వివరించారు. 2016లో ఏర్పడిన మండల కేంద్రంలో 24 గ్రామాపంచాయతీలు ఉన్నాయని మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక వెల్దండ, మహేశ్వరం, హైదరాబాద్ ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుందని తెలిపారు. ఆధార్ సెంటర్ లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వీలైనంత త్వరగా సమస్య పరిష్కరమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.సానుకూలంగా స్పందించిన కలెక్టర్ ఆధార్ సెంటర్ ఏర్పాటు సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సర్పంచ్ తెలిపారు.

## బల రాముని వేషధారణతో అదీరాచౌహాన్



**మహేశ్వరం, జనవరి 23 (నినాదం న్యూస్):** అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామపంచాయతీ పరిధిలోని శింబా ప్యాలెస్ లో చూడముచ్చటగా కన్నుల పండుగ, లైక్ తో చిచ్చుర పిడుగు అదీరా చౌహాన్ అభినవ బాల రాముడుగా వేషధారణలతో ముస్తఫాయ్యారు. వేషధారణలతో సోషల్ మీడియాలో హల్‌చల్ చేశారు. అనేక ప్రశంశాలు అందుకుంటూ మంచి మంచి కొటేషన్లతో ప్రతి గుర్తింపు పొందుతూ తన భక్తిని చాటుకున్నారు. అందులో భాగంగా తన స్వగృహంలో కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా వేడుకలు నిర్వహించారు. పండుగ ప్రత్యేకతను విశిష్టతను రాబోయే తరాలకు గుర్తింపు ఉండేలా తెలంగాణ సాంప్రదాయ సంస్కృతిక కార్యక్రమంలో ఎంతో కన్నుల పండుగ సాగింది. ప్రపంచ దేశాల తెలంగాణ రాష్ట్రం అయోధ్యలో బలరాముని విగ్రహ ప్రతిష్ట సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ బుజ్జి దూదు చౌహాన్, సభావాట్ బిందు పృథ్వీరాజ్ కుమార్తె అదీరాచౌహాన్, తెలంగాణ రాష్ట్ర మీడియా ఇంచార్జి సింగ్ జర్నలిస్ట్, అభిమానులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ శాంతి శ్రీనివాసరెడ్డి



**అల్వాల్, జనవరి 23 (నినాదం న్యూస్) :** అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం అల్వాల్ డివిజన్ కిష్టమ్మ కాలనీ రహదారిలో మంజీరా నీటి పైప్ లైన్ లీకేజ్ పనులను అధికారులతో కలిసి సమీక్షించారు. పరిశీలించఅనంతరం అధికారులకు కార్పొరేటర్ కొన్ని సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో విఎన్ రాజు, మల్లేష్ గౌడ్, సతీష్, శరణగిరి, అరుణ్, ప్రేమ్ కుమార్, పోచయ్య, మురళి పాల్గొన్నారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



**ఆళ్లపల్లి, జనవరి 23 నినాదం న్యూస్:** చెడు వ్యసనాలకు బానిస కావద్దని తండ్రి కుమారుడిని మందలించిన నేపథ్యంలో మనస్థాపానికి గురై గుర్తుతెలియని పురుగుల మందు తాగి మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది వివరాల్లోకి వెళితే (రామంజిగూడెం) పాతురు గ్రామానికి చెందిన గొగ్గెలప్రభాకర్ విజయ దంపతుల కుమారుడు గొగ్గెల ప్రవీణ్ (22)సం//చెడు వ్యసనాలుబానిస కాకుండా మద్యం మానేసి ఏదో ఒక పని చేసుకోవాలి కొడకా అని తండ్రి మందలించడంతో మనస్థాపానికి గుర్తుతెలియని పురుగుల మందు తాగి కుమారుడు మృతి చెందాడు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సై రతీస్ కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం దర్యాప్తు చేశారు

## సంఘ విద్రోహశక్తులకు సహకరిస్తే కఠినచర్యలు తప్పవు

- గుండాల సీఐ ఎల్ రవీందర్



**ఆళ్లపల్లి, జనవరి 23 నినాదం న్యూస్:** సంఘ విద్రోహ శక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు తప్పవని గుండాల సీఐ ఎల్ రవీందర్ అన్నారు మంగళవారం ఆళ్లపల్లి మండల పరిధిలోని అడవి రామవరం గొత్తికోయ గ్రామాన్ని ఆయన సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రజలు సంఘ విద్రోహ శక్తులకు సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. గ్రామంలోని సమస్యలను తమ దృష్టికి తీసుకువస్తే మా ఉన్నతాధికారుల మిగతా శాఖల అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలు పరిష్కరించేలా కృషి చేస్తామని అన్నారు పిల్లల చదువు కోసం పోలీస్ శాఖ తరపున సహాయ సహకారాలు అందిస్తామని పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులే కీలక పాత్ర పోషించాలని అన్నారు గ్రామంలో కొత్త వ్యక్తులు ఎవరైనా వస్తే పోలీస్ శాఖ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి ఎస్సై రతీస్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మెట్రో లైన్‌మార్గాన్ని సుచిత్ర వరకు పొడిగించాలి

- లోక్‌సత్తా డిమాండ్



**అల్వాల్, జనవరి 23: (నినాదం న్యూస్):** ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మెట్రో రైలు మార్గాన్ని పొడిగిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని లోక్ సత్తా పార్టీ రాష్ట్ర శాఖ పూర్తిగా స్వాగతిస్తున్నది. దీనికి గాను రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నామని లోక్ సత్తా పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు తెలిపారు. ప్రజలకు మరింత సౌకర్యంగా ప్రజా రవాణా ను రూపొందించి నూతన మార్గాలను కూడా ఏర్పాటు చేయాలనీ లోక్ సత్తా కోరుతున్నది. ఈ క్రమంలోనే మెట్రో రైలు మార్గాన్ని జె. బి .ఎస్ నుండి కొంపల్లి ( సుచిత్ర) వరకు అలాగే జేబీఎస్ నుండి శామీర్ పేట్ వరకు పొడిగించడం ద్వారా ప్రజలకు మరింత మెరుగైన ప్రయాణాన్ని అందించవచ్చని, దానితో పాటు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని కూడా కొంత వరకు తగ్గించ వచ్చని లోక్ సత్తా ప్రతిపాదిస్తున్నది. మెట్రో పొడిగింపును సాధ్యమైనంత త్వరగా పరిశీలించి, తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరడమైనది. ఈ కార్యక్రమంలో లోక్ సత్తా పార్టీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ వర్మ , రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రవీందర్, శివరామకృష్ణ, కిషోర్, మురళి, సూర్యలక్ష్మి ఉన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి



**నాగల్గిద్ద, జనవరి 23 (నినాదం న్యూస్):** నారాయ ణఖేడ్ మండలం నాగపూర్ తండా పంచాయతీకి చెందిన రైతు మేఘయనాయక్ కి చెందిన గేదె సుమారు రూ. 90 వేల రూపాయల గేదె మంగళవారం విద్యుత్ షాక్‌తో మృతి చెందడంతో రైతు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ప్రభుత్వం తరుపునుండి ఆర్థిక సహాయం అందిచలని బాధిత రైతు వేడుకున్నారు.

# అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా..

- నిబంధనలకు విరుద్ధంగా ఉన్న వర్ణం షాపింగ్‌మాల్ ఆక్రమణల తొలగింపు

**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
అక్రమ నిర్మాణాలపై బల్దియా కొరడా ఝులిపించింది. వరంగల్ చౌరస్తా ప్రాంతం లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమ నిర్మాణాలు చేసిన వర్ణం షాపింగ్ మాల్ నిర్మాణాలను బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్,డి ఆర్ ఎఫ్ సిబ్బంది పోలీస్ వారి సహాకారం తో సిటీ ప్లానర్ వెంకన్న నేతృత్వం లో తొలగించడం జరిగిందని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా తెలిపారు. ఈ సందర్భం గా కమీషనర్ మాట్లాడుతూ బల్దియా వ్యాప్తంగా ఉన్న వ్యాపారవేత్తలు, బిల్డర్లు, అపార్ట్మెంట్ నిర్మాణదారులు, నిబంధనల మేరకు అనుమతులు తీసుకోవాలని ధ్రువీకరించిన నక్ష (ప్లాన్) ప్రకారం నిర్మాణాలు చేసుకోవాలని, నగరంలో చాలావరకు అపార్ట్మెంట్ సిల్ట్ ఫోర్ ప్లస్ అనుమతులు పొంది అక్రమ నిర్మాణాలు చేస్తున్నట్లు తమ దృష్టి కి వచ్చిందని, సిల్ట్, సెల్లార్ అనుమతులు అనేవి కేవలం పార్కింగ్ కోసం మాత్రమే అనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని, అక్రమంగా నిబంధనలు పాటించని వరంగల్ చౌరస్తాలో గల వర్ణం షాపింగ్ మాల్ యాజమాన్యం



బిల్డింగ్ నిర్మాణానికి సిల్ట్ ఫోర్ ప్లస్ అనుమతులు పొంది దానిని కమర్షియల్ అవసరాలకు వినియోగించడమే కాకుండా రోడ్డు వైపు ఉన్న ప్రాంతాన్ని కబ్జా చేసి వాడుకోవడం జరిగిందని, వారు నిర్మించిన సెల్లార్ నిర్మాణానికి అనుమతి లేదని, ఆక్యుపెన్సి సర్టిఫికెట్ పొందకుండా ఆక్రమణలు చేపట్టారని, పూర్తిస్థాయిలో అనుమతి తీసుకోలేని కారణంగా తొలగించడం జరిగిందని, అన్నారు. విద్యుత్ కనెక్షన్ ను తొలగించాల్సింది గా ఎన్ పి డి సి ఎల్ వారికి లేఖ రాయడం జరిగిందని, ఆక్రమణ నిర్మాణాల గురించి ఇప్పటివరకు సదరు యాజమాన్యానికి పలుమార్లు నోటీసులు అందజేసినప్పటికీ రాతపూర్వకంగా ఏలాంటి స్పందన లేకపోవడం వల్ల సిల్ట్ పోర్షన్ పార్కింగ్ గోడలు,రోడ్డు ను ఆక్రమించిన ఏరియా లో గల నిర్మాణాలను తొలగించడం జరిగిందని, 3 రోజుల్లో నిబంధనల మేరకు పునః నిర్మాణం జరిగేలా చూడాలని ఆదేశించడం జరిగిందని, గ్రేటర్ పరిధిలో ప్రధానం గా మడికొండ, హన్మకొండ, కాశిబుగ్గ,నక్కల గుట్ట,కే యు సి జంక్షన్, కరీంనగర్ రోడ్ తదితర ప్రాంతాల్లో ఆక్రమణలు ఎక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని, వారం లోగా అట్టి నిర్మాణాలకు సంబందించిన సవరణలు చేపట్టాలని లేకుంటే బల్దియా తరపున కటిన చర్యలు చేపడతామని కమీషనర్ తెలిపారు. మంగళ వారం ఉదయం వరంగల్ చౌరస్తా నుండి పోచమ్మ మైదాన్ వరకు చేపట్టిన ఆక్రమణల తొలగింపు ప్రత్యేక డ్రైవ్ లో ర్యాంప్ ల ఆక్రమణలు తొలగించినట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా హన్మకొండ జాలేశ్వరాలయం ప్రక్కన ప్రభుత్వ స్థలంలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాన్ని తొలగించారు. ఈ కార్యక్రమంలో బల్దియా కు చెందిన టౌన్ ప్లానింగ్, డిఆర్ఎఫ్, పోలీసు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌కు సన్మానం పట్ల హర్షం



**చింతపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్)**
ఈ నెలాఖరున సర్పంచుల పదవీ కాలం ముగియనున్నందున మండలంలోని గడియ గౌరారం గ్రామ సర్పంచ్ ఉజ్జిని లక్ష్మీ విద్యాసాగర్ రావు మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ చేతుల మీదుగా సన్మానం పొందడం పట్ల ఆ గ్రామ ప్రముఖ వ్యాపారి వరికుప్పల వెంకట్రాములు మంగళవారం హర్షం వ్యక్తం చేశారు. తమ గ్రామ సర్పంచ్ ఆద్వర్యంలో తమ గ్రామం ఎంతో అభివృద్ధి చెందిందని ఆయన అన్నారు.

## హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
పెన్‌పహాడ్, మద్దిరాల పోలీస్ స్టేషన్ లలో నమోదైన హత్య కేసులలో ఇద్దరు నిందితులకు జీవిత ఖైదు విధిస్తూ మంగళవారం జిల్లా కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. అదేవిధంగా మోతే పోలీస్ స్టేషన్లో నమోదైన మైనర్ బాలిక అత్యాచారం కేసులో నింది తునికి 34 సంవత్సరాల శిక్ష విధిస్తూ ఫోక్సో కోర్టు ఉత్తర్వులు జారీ చేసిందని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. వారం రోజులలో మూడు ప్రధాన కేసులలో శిక్షను విధించడం వల్ల నేరాలు చేయడానికి నిందితులు భయ పడతారని ,తద్వారా ప్రజలలో చట్టాల పట్ల గౌరవం పెరుగుతుందని తెలిపారు.

## టైం పాఠశాలలో వార్షికోత్సవ స్పోర్ట్స్‌మీట్ ప్రారంభించిన డీఈవో

**హాలియా, జనవరి 23 (నినాదం న్యూస్)**
హాలియా పట్టణంలోని టైం పాఠశాలలో 2023- 2024 విద్యా సంవత్సర ప్రారంభ వేడుకల ను జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి జ్యోతి ప్రజ్వలన చేసి ఎంతో అట్టహాసంగా ప్రారంభించారు. ఆయనకు టైం పాఠశాల విద్యార్థులు గౌరవ వందనం తెలిపారు. విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ క్రీడల యొక్క ప్రాముఖ్యతను ఆయన విద్యార్థులకు వివరించారు. కార్యక్రమములో అనుముల మండలం మండల విద్యాధికారి బాలు నాయక్, పాఠశాల డైరెక్టర్ మంద .నరేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ కత్తి కోటిరెడ్డి,హాలియా స్టేషన్ హౌస్ ఆఫీసర్ శోభన్ బాబు, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రథమ చికిత్సలో గ్రామీణ వైద్యుల పాత్ర ఎనలేనిది

- పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి
- ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల క్యాలెండర్ ఆవిష్కరణ

**తొర్రూరు, జనవరి 23 (నినాదం న్యూస్)**
గ్రామీణ వైద్యులు ప్రథమ చికిత్స చేస్తూ ఎంతోమంది ప్రాణాల రక్షణలో కీలకపాత్ర వహిస్తున్నది గ్రామీణ వైద్యులని.. గ్రామీణ వైద్యుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ చూపుతానని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే ఝాన్సీ యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో ఆర్ఎంపి పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ తొర్రూరు మండల శాఖ 2024 నూతన క్యాలెండర్ ను మండల అధ్యక్షుడు ధర్మారపు హనుమంతు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొని క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామీణ ప్రాంతాలలో ఆర్ఎంపిపీ



ఎంపీల సేవలు మరిచిపోలేనివని... ప్రథమ చికిత్సలో గ్రామీణ వైద్యులదే కీలక పాత్ర అని కొనియాడారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నపురపు వెంకన్న గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మన్నెం వెంకన్న గౌరవ అధ్యక్షులు సింగారపు భీమయ్య, ప్రధాన కార్యదర్శి శీలం రవీందర్, కోశాధికారి బైరి శంకరయ్య, ఉపాధ్యక్షులు గడ్డం రాజమౌళి, ఎం. యాకయ్య, పీ. అనిల్, ఎండి నజీర్, కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని ఘనంగా నిర్వహించిన మరుపల్ల రవి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
బ్రిటిష్ పాలకుల కబంధ హస్తాలలో చిక్కుకున్న భారతదేశాన్ని వారి నుండి విముక్తి కల్పించడానికి ఆజాద్ హింద్ పౌజ్ సంస్థను స్థాపించి వారి గుండెల్లో రైలు పరిగెత్తించిన సుభాష్ చంద్రబోస్ యొక్క ధైర్య సాహసాలను మర్చిపోలేమని 40 వ డివిజన్ కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఉర్సు సి ఆర్ సి భవన్ లో నేతాజీ విగ్రహానికి కార్పొరేటర్ మరుపల్ల రవి పూలదండ వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అహింస మార్గంలో వెళితే స్వతంత్రాన్ని సాధించ లేమని, ఆయుధాలు చేత పట్టి ఆంగ్లేయులను తరిమికొడదామని, భావించి సైనిక దళం ఏర్పాటు చేయడం వలననే మన దేశానికి ఆంగ్ల పాలకుల నుండి విముక్తి లభించడం వలన స్వాతంత్ర%శీ% సిద్ధించిందని మరుపల్ల రవి అన్నారు. ఈ జయంతి వేడుకలలో నాయకులు నర్మేట కుమారస్వామి, వనం కుమార్, మరుపల్ల గౌతమ్, అశోక్, వంగరి సురేష్, కొలుపుల చంద్రకళ, వహీదా, అస్మా సమీనా, చీర రమేష్, సతీష్,



ఆర్ పి లు హిమబిందు, సంధ్య, రాధిక, కవిత, స్రవంతి, శ్రీలత, శ్రీ వెంకటేశ్వర ఉన్నత పాఠశాల విద్యార్థి, విద్యార్థునులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజి జయంతి

**కేసముద్రం, జనవరి 23 (నినాదం న్యూస్)**
మండలంలోని శ్రీవివేకవర్ధిని హైస్కూల్‌లో భారత స్వాతంత్ర్య పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ నేతాజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ అహింస ద్వారా స్వాతంత్రాన్ని సంపాదించలేమని హింసా మార్గం ద్వారానే స్వాతంత్రాన్ని సంపాదించవచ్చునని నమ్మిన వ్యక్తుల్లో నేతాజీ ఒకడున్నారు. బ్రిటిష్ వారిని తరిమి కొట్టడానికి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే ఆర్మీ సంస్థను స్థాపించాడన్నారు. 1945 లో తైపిలో జరిగిన విమాన ప్రమాదంలో సుభాష్



చంద్రబోస్ మరణించినట్లు భావిస్తున్నారన్నారు. నేతాజీ అదృశ్యంపై నేటికీ వివాదం కొనసాగుతూనే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ చిర్ర నరేష్, గడ్డమీది నవీన్ కుమార్, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అవిశ్వాస తీర్మానాన్ని ఉప సంహరించుకోవాలి

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
దళిత మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ పై అగ్రవర్ణాల కుట్రలో భాగంగా ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని రైతు బజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల తో కలిసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాల పదవి కాలం పూర్తికాకుండానే దళిత మహిళ అని చూడ కుంట అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టడం



దుర్మార్గమైన చర్య అని మండిపడ్డారు. అగ్రవర్ణాల కుట్రలను తిప్పి కొడతామని హెచ్చరించారు. పోలీసులు దళిత సంఘాల నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో తొమ్మిదవ వార్డు ప్రజలు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## నిఘా నేత్రాల ఏర్పాటుకు ప్రజల భాగస్వామ్యం అవసరం



**పరకాల, జనవరి 23 (నినాదం న్యూస్)**
నేర రహిత గ్రామాలుగా ఉండాలంటే ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఒక సీసీ కెమెరా 100 మంది పోలీసులతో సమానమని దామెర ఎస్సై కొంక అశోక్ అన్నారు. మంగళవారం దామెర పోలీస్ స్టేషన్ పరది మండలంలోని పసరుగొండ గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ఉపసర్పంచ్ పరికిరాల మధు పదివేల రూపాయలు కొట్టే అశోక్ 10,000 రూపాయలు ఎస్సై కొంక అశోక్ పోలీస్ స్టేషన్ లో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ దామెర పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామంలో విద్యావంతులు మేధావులు కుల పెద్దలు ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో ఆలోచించి గ్రామాలలో ప్రతి కాలనీలలో సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు విద్యావంతులు మేధావులు ప్రజలకు అవగాహన కల్పించాలని వారు అన్నారు.

## ప్రభుత్వ బడిలో షేర్ యువర్ ఫుడ్




**కేసముద్రం, జనవరి 23 (నినాదం న్యూస్)**
షేర్ యువర్ ఫుడ్ కార్యక్రమం పూజ్య శ్రీశ్రీశ్రీ గణపతి సచ్చిదానంద స్వామి దివ్య ఆశీస్సులతో ఈ కార్యక్రమం ఈ ప్రాంతంలో ప్రారంభించి నేటికీ, 25వ మంగళవారాన్ని పురస్కరించుకొని, జిల్లా పరిషత్ హైస్కూల్ మరియు ప్రైమరీ స్కూల్ ఉప్పరపల్లి నందు, విద్యార్థిని విద్యార్థులకు, దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు మరియు దత్త భక్తుల ఆధ్వర్యంలో అల్పాహారం ఉదయం వారికి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎం విజయశీల మాట్లాడుతూ పేద విద్యార్థులకు అల్పాహారం అందజేయడానికి వీరు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు దత్త హ్యూమన్ సర్వీసెస్ వాలంటీర్లు దత్త భక్తులు పిల్లి శ్రీనివాస్, యు వంశీ, బి.విజయ్ కుమార్, శ్రీను, లేగల విజయభాస్కర్ రెడ్డి, ఎం .రవీందర్ ఆర్. కోటేశ్వర్లు, ఆర్. ఏకాంబ్రం, ఏ సంపత్ రెడ్డి, ఎండి ,మహమూద్ అలీ, పి ఈ టి కొప్పుల శంకర్, దూరేష్, సురేష్, స్వర్ణలత, తదితరులు పాల్గొన్నారు.

## ఇనుగుర్తి మండలంలో లయన్స్ క్లబ్ హంగర్ రిలీఫ్ కార్యక్రమం




**కేసముద్రం, జనవరి 23 (నినాదం న్యూస్)**
కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న హంగర్ రిలీఫ్ 23వ రోజు మంగళవారం ప్రోగ్రాం దాత శ్రీ వేములపల్లి జ్యోతి శ్రీరాములు .వారి తల్లి గారైన కీర్తిశేషులు వేములపల్లి సత్తెమ్మ జ్ఞాపకార్థంగా ఇనుగుర్తి లోని వారి షాపు ముందు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వేములపల్లి శ్రీరాములు మాట్లాడుతూ సమాజంలో లయన్స్ క్లబ్ సేవలు ఎంతో గొప్ప వని అన్ని వర్గాల ప్రజలకు ఈ సంస్థ ద్వారా సేవలు అందుతున్నాయని ఈరోజు మా ఇంటి ముందు అన్నదాన కార్యక్రమం చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో వారితోపాటు క్లబ్ ప్రెసిడెంట్ బెజ్జం ప్రేమ్ కుమార్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కటకం చంద్రశేఖర్ ఫాస్ట్ జెడ్ సి ఎర్నం శ్రీరాములు ఫాస్ట్ ట్రెజరర్ చింత కరుణాకర్ ఫాస్ట్ ట్రెజరర్ గంజి వీరేందర్ రెడ్డి కొడకండ్ల ప్రభాకర్ లయన్ మడిపేది వెంకటేష్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## విద్యార్థులు దేశభక్తిని అలవర్చుకోవాలి

- డీఎస్పీ నాగభూషణం




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
విద్యార్థులు దేశభక్తిని అలవరుచుకోవాలని డిఎస్పీ నాగభూషణం తెలిపారు. మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని సాంఘిక సంక్షేమ మహిళ డిగ్రీ కళాశాలలో దేశభక్తి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి గురి కాకూడదని క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పుణ్య శైలజ, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాజకీయాలకతీతంగా ప్రతి పేదవానికి సంక్షేమ ఫలాలు

**చింతపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్)**
రాజకీయాలకతీతంగా నియోజకవర్గంలోని ప్రతి పేదవానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడమే లక్ష్యంగా తాను ప్రజలకు సేవ చేస్తానని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండూరి భవాని పవన్ కుమార్ అధ్యక్షతన మంగళవారం జరిగిన సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమన్వయంతో పని చేసినప్పుడే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలను అందించడానికి అవకాశం ఏర్పడుతుందని ఆయన అన్నారు. నియోజకవర్గంలోని ప్రజలందరికి ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందించడానికి తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో నియోజకవర్గంలో పుట్టంగండి సొరంగ మార్గం, డిండి ఎత్తిపోతల పథకాలను పూర్తి చేయడమే



తన ఏకైక లక్ష్యమని ఆయన అన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి నివారణ కోసం ప్రజా ప్రతినిధులు ,ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో పనిచేసి ప్రజలకు తాగునీటిని అందించడానికి కృషి చేయాలని ఆయన అన్నారు. సమాజంలో కొంతమంది కళ్యాణ లక్ష్మి సి ఎం ఆర్ వై పథకాలను దుర్వినియోగం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. పేదవాడికి మాయమాటలు చెప్పి మోసం చేసే వారిని ప్రభుత్వం క్షమించబోతుందని ఆయన హెచ్చరించారు. తాను కేవలం నియోజకవర్గం అభివృద్ధి కోసం రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు అందించడంలో ప్రభుత్వం యంత్రాంగము అప్రమత్తంగా పనిచేయాలని కోరారు. అనంతరం ఆయన సర్పంచులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో జడ్పిటిసి కంకణాల ప్రవీణ వెంకటరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు యాచారం యాదయ్య గౌడ్, పిఏసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, ఎంపీడీవో రాజు, తాసిల్దార్ శంషుద్దీన్, వివిధ గ్రామాల సర్పంచులు ,ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి మల్లు రవికి సన్మానం

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**



ఢిల్లీలో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ, డాక్టర్ మల్లురవిని నియమించినందుకు మంగళవారం రోజు హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఎంపీ కాలనీలో డాక్టర్ మల్లు రవి ఇంట్లో వారిని కలిసి సన్మానించడం జరిగింది కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ వారి బృందం ఆధ్వర్యంలో అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా మల్లురవిని శివకుమార్, శ్రీనివాసులు సాగర్, రాములు, చందు తదితరులు కలిసి ఘనంగా సన్మానించడం జరిగింది. వారు ఎన్నో పదవులు ఇంకా పొందాలని నాగర్ కర్నూల్ పార్లమెంటరీ సీటు దక్కించుకొని గెలిచి కేంద్ర ప్రభుత్వంలో మంత్రిత్వ శాఖ పొందాలని కోరుతూ, అలాగే వారితో ఉన్న సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకుంటూ, వారితో మర్యాదగాపూర్వకంగా వనపర్తి రాజకీయాలు, తదితర అంశాలు మాట్లాడడం జరిగిందని తెలిపారు.

## గంధం చిన్నబాలయ్య నాల్గవ సంస్మరణ సభ



**వనపర్తి జిల్లా ప్రతినిధి జనవరి 23 (నినాదం న్యూస్)**
వనపర్తి పట్టణంలోని హరిజనవాడ హైస్కూల్లో మంగళవారం నాడు అమరజీవి గంధం చిన్నబాలయ్య నాలుగవ సంస్మరణ సభ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో జడ్పీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు అప్గ్రేడ్ చేయడంలో స్వర్గీయ గంధం చిన్నబాలయ్య చేసిన సేవలను కొనియాడారు అలాగే గ్రంథాలయంలో ఆయన స్మారక సభను నిర్వహించారు అనంతరం చిట్యాల దగ్గర ఉన్న చేయూత అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు సంస్మరణ సభలో జన జ్వాల రాధాకృష్ణ డాక్టర్ భగవంతు గంధం నాగరాజు కడుకుంట్ల సర్పంచ్ బాలరాజు గంధం చిన్న గంధం చెందు భాను ప్రకాష్ స్వర్గీయ చిన్న బాలయ్య ఆత్మాభిమానులు సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ లాయర్ నాగేశ్వర్ డాక్టర్ మురళీధర్ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు గట్టయ్య మాజీ జెడ్పిటిసి వెంకటయ్య రాజారాం ప్రకాష్ మాజీ కౌన్సిలర్ సతీష్ యాదవ్ జిల్లా సాహితీ వేదిక అధ్యక్షులు శంకర్ గౌడ్ టిడిపి జిల్లా కార్యదర్శి బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ భూమి కబ్జా..?

- వరంగల్ జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో ధృవీకరించిన 35 గుంటల భూమిలో అక్రమ నిర్మాణం గుర్తింపు



**వరంగల్ జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరి ధిలోని వరమనగల్ తూర్పు నియోజకవర్గంలో వరంగల్ అర్బన్ బిఆర్ఎస్ పార్టీ హయాంలో నాయుడు పంప్ జంక్షన్ సమీపంలో సర్వే నెంబర్ 140, 142 లో గల 4840 గజాల జాగను బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా కార్యాలయానికి ప్రస్తుత జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో 4840 రూపాయల చొప్పున బిఆర్ఎస్ పార్టీకి అమ్మకం చేయడం జరిగినది. నవంబర్ 2023 న జరిగిన ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమిపాలు కావడంతో ఈ జాగలో కొందరు రియల్ ఎ స్టేట్ బడా బాబులు ఈ స్థలంలో అక్రమ నిర్మాణం చేయడం జరిగినదని, రెవెన్యూ, మున్సిపల్ శాఖ ల అధికారులు ఈ నిర్మాణాలను తొలగించి గత ప్రభుత్వం కొనుగోలు చేసిన జాగలో ప్రభుత్వ%శీ% లేదా, సామాన్య ప్రజలకు ఉపయోగపడే నిర్మాణం చేపట్టాలని, సామాజిక కార్యకర్త ఎండి ఫసి, చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ లక్ష్మణ్ కోరారు. ఈ కార్యక్రమం లో సామాజిక కార్యకర్త ఎం డి ఫసి, చెరువుల పరిరక్షణ కమిటీ సభ్యులు పెరుమాళ్ళ లక్ష్మణ్, స్థానికులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శ...

**పరకాల, జనవరి 23 (నినాదం న్యూస్)**



పరకాల పురపాలక సంఘం పరిధి లో నివాసం ఉంటున్న బొచ్చు స్వప్న పెరమండ్ల బాబు అనారోగ్యంతో మృతి చెందగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వారి పార్థివదేహాలకు పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు అదేవిధంగా ఇటీవల అనారోగ్య తో మృతి చెందిన మడికొండ శాంతమ్మ దశదిన ఖర్మ కార్యక్రమంలో పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల అధ్యక్షులు కట్కూరి దేవేందర్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు కొయ్యాడ శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ఒంటేరు శ్రవణ్, జిల్లా సేవదళ్ బొచ్చు చందర్,ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి,సీనియర్ నాయకులు బొచ్చు కట్టయ్య,బొచ్చు బాబు,చంగల్,ఒంటేరు రవికుమార్,గొట్టె రమేష్,బొచ్చు అనంత్, సంపత్,భిక్షపతి కిషోర్,కృష్ణ,సదానందం మరియు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలి

- పంట పొలాలను కాపాడాలి
- భూగర్భ జలాలను పెంపొందించాలి
- రైతు సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, ధర్నా

**మిర్యాలగూడ, జనవరి 23 (నినాదం న్యూస్)**
నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని విడుదల చేయాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో మంగళవారం సిపిఎం కార్యాలయం నుండి రాజీవ్ చౌక్ మీదుగా బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టు పరిధిలో రైతులు వరి నాట్లు వేసుకున్నారని చెప్పారు. సాగునీటి విడుదల అవుతుందని కొందరు, బోర్లు బావుల కింద మరికొందరు రైతులు వరి నాట్లు వేసుకున్నారని ఇప్పుడు భూగర్భ జలాలు తగ్గిపోయి బోర్లు బావులు ఎండిపోతున్నాయని వాపోయారు వర్షాలు లేక వాగులు చెరువులు కూడా ఎండిపోయాయని దీంతో సాగు తాగునీటి కరువు ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు జిల్లాలో 30% మేరకు రైతులు వరి నాట్లు వేసుకున్నారని పంట పొలాలు పొట్ట దశలకు చేరుకున్నాయని ఇప్పుడు నీరు అందక పంట పొలాలు ఎండిపోతున్నాయని తెలిపారు నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 520 అడుగుల నీటిమట్టం ఉందని అందులో నుంచి 15 టీఎంసీ నీటిని వాడుకోవడానికి అవకాశం ఉందని పది రోజులపాటు ఎడమ కాలువ నీటిని విడుదల చేసి చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలను పెంపొందించాలన్నారు దాని ఫలితంగా ఎండిపోయే పంట పొలాలు కూడా చేతికి వస్తాయని తెలిపారు. అవసరమైతే కర్ణాటక ప్రభుత్వంతో మాట్లాడి ఆల్మట్టి ప్రాజెక్టు నుండి నీటిని తెప్పించుకొని పంట పొలాలను కాపాడాలని కోరారు. అనంతరం కార్యాలయంలో వినతిపత్రం సమర్పించారు ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నాయకులు నూకల జగదీష్ చంద్ర, రాగిరెడ్డి మంగారెడ్డి రవి నాయక్ డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి రేమిడాల పరశురాములు, వినోద్ నాయక్,




శశిధర్ రెడ్డి, తిరుపతి రామ్మూర్తి, ఎండి అంజాద్, పగిడోజు రామ్మూర్తి, కంచర్ల ఊర్మిల, గోలి వెంకట్ రెడ్డి, పోలేపల్లి గోవింద్ రెడ్డి, సిహెచ్ సైదమ్మ, గాయం వీరారెడ్డి, కోడిరెక్క మల్లయ్య, పాపా నాయక్, పిల్లుట్ల సైదులు, సత్యనారాయణ రావు నాగేంద్ర, ఖాజా మైనుద్దీన్, చౌగాని వెంకన్న, వదూద్, సైదా నాయక్, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల సీజర్ మేనేజ్మెంట్ సిస్టం యాప్ బలోపేతం చేయాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి ప్రలోభాలను అరికట్టేందుకు కేంద్ర ఎన్నికల కమిషన్ ఈ.ఎస్.యం.ఎస్. (ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్) మొబైల్ యాప్ ను మరింత ఆదునికరించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఉదయం కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులతో ఈ.ఎస్.యం.ఎస్ యాప్ ను ఉపయోగించటం పై వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ సాంకేతిక అధికారి సంతోష్ ఫతారియ మొబైల్ యాప్ పనితీరు, ఉపయోగించే విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ జిల్లా నోడల్ అధికారులకు వివరిస్తూ ఈ.ఎస్.యం.ఎస్ యాప్ ను తెలంగాణ ఎన్నికల సందర్భంగా ప్రవేశ పెట్టడం జరిగిందని, అప్పుడు జిల్లా కమిటీ మాత్రమే లాగిన్ అయి సీజ్ చేసిన మొత్తాన్ని యాప్ లో నమోదు చేసేవారమన్నరు. ప్రస్తుతం ఈ యాప్ ను ఆధునీకరించి ఎఫ్.ఎస్.టి., సర్విలియన్ స్టాటిస్టికల్ టీం , ఇతర సీజర్ బృందాలు ఈ మొబైల్ యాప్ ను ఉపయోగించి ఎక్కడ తనిఖీ లు చేస్తారో అక్కడే పట్టుబడిన డబ్బు, లిక్కర్, ఇతర సామాగ్రి ని మొబైల్ యాప్ లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొబైల్ యాప్ లో ఫీడ్ చేసిన అనంతరం ఇది జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారి, కేంద్ర




ఎన్నికల అధికారుల పర్యవేక్షణలోఉంటుందన్నారు. ఒకసారి సీజ్ చేసిన వివరాలు అదేరోజు రాత్రి 12 గంటల వరకు మాత్రమే మార్పు చేర్పులకు అవకాశం ఉంటుందని 12 తర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్ళిపోతుందనీ తెలిపారు. అంతకు ముందు పలుసార్లు రికార్డులు రాయడం, డబుల్ రికార్డులు కావడం వంటి సమస్యలు ఉండేవని ఇక ఈ యాప్ ద్వారా ఎలాంటి సమస్యకు చెక్ పెట్టినట్లు అయిందన్నారు. ఈ మొబైల్ యాప్ పై త్వరలో నోడల్ అధికారులకు డెమో క్లాస్ ఇప్పించి సమర్థవంతంగా ఉపయోగించే విధంగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.ఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ వర్కర్స్ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

**వనపర్తి జిల్లా ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
వనపర్తి జిల్లా కేంద్రంలో పార్టీని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో జిపి రాష్ట్ర ప్రథమ మహాసభ పోస్టర్ని విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిపి.అరుణ్ కుమార్ మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా గ్రామపంచాయతీ కార్మికులు ఉద్యోగులు ఎదురవుతున్న సమస్యలపై నిరంతరం రాజీలేని పోరాటాలు చేసి కార్మికుల పక్షాన ఉద్యమించిన తెలంగాణ ప్రజల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర పదోవ మహాసభలు జనవరి 28వ తేదీనవనపర్తిజిల్లాకేంద్రంలో జరగనున్నాయి. జనవరి 28న ఉదయం 12 గంటలకు రాజా వారి బంగ్లా నుండి ర్యాలీ అనంతరం దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో బహిరంగ సభ జరగనున్నది. ఈ బహిరంగ సభలో ముఖ్య వక్తగా సిపిఐ ఎంఎల్ మాస్ లైవ్ ప్రజాపంతా రాష్ట్ర కార్యదర్శి పోటురంగారావు ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శికేసూర్యంఐఎఫ్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులుఎస్ సెల్ పద్మ ఐఎఫ్టియ రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.వెంకటేష్, జిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.అరుణ్ కుమార్,ఐఎఫ్టియు రాష్ట్ర నాయకులు ఎంకన్న,




మధుసూదన్ రెడ్డి, ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి ప్రసాద్, ప్రజాపంతా జిల్లా కార్యదర్శి సి హనుమంతు, జిపి జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కురుమయ్య, బోయిన్పల్లి గణేష్ , తోపాటు వివిధ జిల్లాల నుంచి జిపి రాష్ట్ర నాయకులు మాట్లాడుతరన్నారు. ఈ పోస్టర్ రిలీజ్ లో జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏదుట్ల కురుమయ్య బోయిన్పల్లి గణేష్ జిల్లా ఉపాధ్యక్షురాలు ఘట్టమ్మ జిల్లా నాయకుడు నరేష్ పద్మ నిరంజన్ కురుమన్న ఎల్ల స్వామి తదితరులు పాల్గొన్నారు.

## బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యేకు వినతి

**చింతపల్లి, జనవరి 23 (నినాదం న్యూస్)**
మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలకు వివిధ గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థుల కోసం బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రైస్ ఉన్నిసా బేగం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కు తమ పాఠశాల ఉపాధ్యాయ బృందంతో కలిసి మంగళవారం వినతిపత్రం అందజేశారు. తమ పాఠశాలకు వివిధ గ్రామాల నుంచి వస్తున్న విద్యార్థుల సౌకర్యం కోసం పాఠశాల సమయంలో కుర్మేడ్ నుంచి కుర్మపల్లి, సాయిరెడ్డి గూడెం, పి కె. మల్లేపల్లి, వర్కాల గ్రామాల ద్వారా చింతపల్లికి బస్సు సౌకర్యం కల్పించాలని ఎమ్మెల్యే ను వారు కోరారు. అదేవిధంగా పాఠశాల విద్యార్థుల తాగునీటి కోసం సాగర్ జలాలను అందించాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ ఆర్టీసీ అధికారులతో చర్చించి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపీపీ యాచారం యాదయ్య గౌడ్, స్థానిక సర్పంచి ముచ్చర్ల యాదగిరి,



పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం, కో ఆప్షన్ సభ్యుడు ఎం.డి జహంగీర్, ఆదర్శ పాఠశాల ఉపాధ్యయులు డాక్టరు శ్రీనివాస్, గౌతం బాబు, పున్న సునీల్, సంజీవరెడ్డి ,దొడ్డ ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## చిమిర్యాల సొసైటీ చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- 13 మంది సభ్యుల్లో 11 మంది హాజరు...
- నేడు నూతన చైర్మన్ వైస్ చైర్మన్ ఎన్నిక....



**కోదాడ, జనవరి 23 (నినాదం న్యూస్)**
మండలం చిమిర్యాల ప్రాథమిక సహకార సంఘం చైర్మన్ ముత్తవరపు రమేష్ వైస్ చైర్మన్ గుడి పుష్పవతి లపై మంగళవారం సంఘం సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది .సొసైటీలో 13 మంది సభ్యులు ఉన్నాగా చైర్మన్ రమేషు, వైస్ చైర్మన్ పుష్పావతిలు సమావేశానికి గైరహాజరయ్యారు. 11 మంది సభ్యులు హాజరయ్యారు. ఎన్నికల అధికారి అవిశ్వాస తీర్మానంపై ఓటింగ్ నిర్వహించగా 11 మంది సభ్యులు చేతులెత్తి ఆమోదించడంతో రమేష్ పై అవిశ్వాసం నెగ్గింది కాగా నూతన చైర్మన్ వైస్ చైర్మన్ ల ఎన్నిక బుధవారం జరుగుతుందని డి సి ఓ శ్రీధర్ వెల్లడించారు. చైర్మన్ బరిలో గద్దె నరేందర్ ఉన్నారు అని గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఎన్సీపీలో చేరిన టీఆర్ఎస్ మైనార్టీ నాయకులు




**నిజామాబాద్ ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్)**
వివిధ పార్టీల నుంచి దాదాపు 200 మంది ముస్లిం సోదరులు టిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్సిపి పార్టీలో జాయిన్ అయ్యారు. మంగళవారం నగరంలోని ఆర్ అండ్ బి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అనంతరం వివిద పార్టీల నుంచి మైనార్టీ నాయకులు, కార్యకర్తలు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు సునీల్ జాదవ్ , తెలంగాణ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ , తెలంగాణ రాష్ట్ర మహిళా మైనార్టీ అధ్యక్షురాలు అత్తిరి బి అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ఉమ్మడి నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఎం విఠల్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు మద్దెల శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు ఎల్ అబితో ఆధ్వర్యంలో పార్టీలో చేరికలు నిర్వహించారు. ఎన్ నిజామాబాద్ మైనార్టీ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ గౌస్ , నిజామాబాద్ మైనార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అబ్దుల్ అలీమ్, నిజామాబాద్ జిల్లా మహిళా అధ్యక్షులు ఫాతిమా కౌసర్, నిజామాబాద్ టౌన్ అధ్యక్షులు ఫాతిమా నజీర్, ,ముస్లిం సోదరులు టిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్సిపి పార్టీలో జాయిన్అయ్యారు. రాబోయే మున్సిపాలిటీ, పంచాయితీ ఎన్నికల్లో, పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ సత్తా చాటాలని సునీల్ జాదవ్ కార్యకర్తలకు సూచించారు.

# కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు ప్రజావ్యతిరేక విధానాలపై ఆందోళనలు నిర్వహించాలి

- రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి

**మిర్యాలగూడ, జనవరి 23 (నినాదం న్యూస్)**
సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ దేశవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుసరిస్తున్న కార్మిక ,రైతు ,ప్రజా వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలకు సన్నద్ధం కావాలని రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మిర్యాలగూడ లో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక త్యాగాలతో పోరాడి సాధించుకున్న 29 చట్టాలను కుదించి నాలుగు లేబర్ కోడ్‌గా తీసుకువచ్చిందని అన్నారు. వీటివల్ల కార్మికులకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని యాజమాన్యాలకు ఉపయోగపడుతుందని అన్నారు. రైతాంగానికి రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టేందుకు కోరుకుంటున్నారని అన్నారు. బడ్జెట్లో వ్యవసాయ రంగానికి, ఉపాధి హామీ పథకానికి నిధులలో కోత పెట్టిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా రోజురోజుకు నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నాయని, వాటిని నియంత్రించడంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం ఖాళీ పోస్టులను కూడా భర్తీ చేయలేదని పైగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల వల్ల ఉన్న ఉపాధి అవకాశాలు కూడా కోల్పోయారని అన్నారు. ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా కార్మికుల సమ్మె, రైతు కూలీ సంఘాల ఆధ్వర్యంలో గ్రామీణ బందు నుజయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ ,జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, నూకల జగదీష్ చంద్ర, రవినాయక్, మల్లు గౌతమ రెడ్డి, బావండ్ల పాండు,పాదురి శశిధర్ రెడ్డి, తిరుపతి రామూర్తి ,రెమడాల పరుశురాములు, రాగిరెడ్డి మంగారెడ్డి,




వినోద్ నాయక్,రొండి శ్రీను,జట్టంగి సైదులు,నాయకులు పగిడోజు రామూర్తి, పాదురి గోవర్ధన,పాపానాయక్, సత్యనారాయణ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చండి

- హామీల అమలు కోసం ప్రజల పక్షాన పోరాడుతాం
- కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ బోర్డు తొలగింపును ఖండిస్తున్నాం
- కాంగ్రెస్ నాయకుల పై మండిపడ్డ
- వెంటనే బోర్డును తిరిగి ఏర్పాటు చేయాలి
- నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్



**కరీంనగర్, జనవరి 23 (నినాదం న్యూస్)**
కరీంనగర్ లో మంగళవారం రోజున మీకోసం కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన నగర బిఆర్ఎస్ అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 45 రోజులు గడిచింది ప్రజలకు ఇచ్చిన 6గ్యారంటీ లను ఇంతవరకు అమలు చేయలేదు,దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపిన ఘనత బిఆర్ఎస్ పార్టీ మాజీ సిఎం కెసిఆర్ ది బిఆర్ఎస్ గత 10సం లలో చేసిన అభివృద్ధి పై విచారణ, అక్రమాలు జరిగినవి కాలయాపన చేసుతున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ఎన్నికల ముందు రైతులకు 2లక్షల రుణమాఫీ డిసెంబర్ 9న చేస్తాం అన్నారు మేము అధికారం లోకి వస్తే 15వేలు ఇస్తాం ప్రజలకు హామీ ఇవ్వడం జరిగింది.మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడగడం తప్పా అని ప్రశ్నించరు మీరు ఇచ్చిన రుణమాఫీ ఏమైంది ఏద్దవా చేశారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే పెద ప్రజలకు 200 వందల యూనిట్ల లోపు ఉచిత కరెంట్ హామీ ఇచ్చారు మీరు కరెంట్ బిల్లులు కట్టదు చెప్పారు మేము ఇప్పుడు బిల్లులు కట్టదు మీకు తప్పుగా వుందామీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడిగిన బిఆర్ఎస్ నాయకుల పై కక్షసాధింపు ధోరణి అక్రమ కేసులు పెట్టడం మానుకోవాలి ప్రజలకిచ్చిన హామీలు అమలు చేయండి,ప్రజలను అయోమయానికి గురిచేయడం మానుకోండని సూచించారు.అభివృద్ధి చెందుతున్న కరీంనగర్ నగరానికి నాయకులు, బిజినెస్ వాళ్ళు వస్తుంటారు. దాని కొరకు కేసిఆర్ నగరంలో కరీంనగర్ సర్క్యూట్ రెస్ట్ హౌజ్ నిర్మాణం చేశారు. ఆ భవనం పై బోర్డు తొలగింపును ఖండిస్తున్నాం.వెంటనే బోర్డును ఏర్పాటు చేసే విధంగా అధికారులు సూచించాలి లేదా తీసిన వారే తిరిగి పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం ఆ బోర్డు లో కేసిఆర్ అనే పేరుతో కాంగ్రెస్ నాయకులు భయపడుతున్నారు తిరిగి పెట్టని యెడల ఎంతటి ఉద్యమం అయిన చేస్తాం లేకుంటే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు.ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్ వర్మ, నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయికృష్ణ, మైనార్టీ నగర అధ్యక్షులు షౌకత్ అలీ,కరీంనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు,37వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరే రవి, 55వ డివిజన్ అధ్యక్షులు చేతి చంద్రశేఖర్, 29వ డివిజన్ అధ్యక్షులు జల్లోజు శ్రీనివాస్, ఓడ్నాల రాజు,సత్తినేని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బల్మూరి వెంకట్ కి శుభాకాంక్షలు తెలిపిన జమ్మికుంట కాంగ్రెస్ శ్రేణులు



**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యే కోటాలో ఉన్న ఎమ్మెల్సీ ఉప ఎన్నికల్లో భాగంగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్ కి హుజరాబాద్ నియోజకవర్గానికి చెందిన జమ్మికుంట కాంగ్రెస్ శ్రేణులు హైదరాబాద్ లోని బల్మూరి వెంకట్ నివాసంలో కలిసి పుష్ప గుచ్ఛం ఇచ్చి,శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలోని తెలంగాణ విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్షిప్ లను విద్యార్థులకు అందించడంలో కీలకపాత్ర పోషిస్తూ, నిరుద్యోగుల పక్షాన నిలబడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి ధ్యేయంగా పనిచేసిన రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ అధ్యక్షులు బల్మూరి వెంకట్ ని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం గుర్తించి ఏకగ్రీవంగా ఎమ్మెల్సీ పదవిని కేటాయించినందుకుగాను కాంగ్రెస్ అధిష్టానానికి హుజురాబాద్ నియోజకవర్గ పక్షాన ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ చైర్మన్ సలీం పాష, హమాలీ సంఘం అధ్యక్షుడు వొల్లాల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ చిన్నింటి నాగేంద్ర, కాంగ్రెస్ నాయకులు మారపెల్లి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ నాయకులు సందీప్ తదితరులు పాల్గొన్నారు..

## కొండగట్టులో భక్తుల రద్దీ



**మల్యాల, జనవరి 23 (నినాదం న్యూస్)**
ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు స్వామి సన్నిధానంలో మంగళవారం భక్తుల రద్దీ ఎక్కువైంది. మంగళవారం కావడంతోపాటు సమక్క సారాలమ్మా జాతర దగ్గరపడడంతో అధిక సంఖ్యలో భక్తులు శ్రీఆంజనేయ స్వామి దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. భక్తుల రద్దీ ఎక్కువ కావడంతో ఘట్ రోడ్డు వైపు వెళ్లే వాహనాల ను పోలీసులు దారి మళ్లించారు. మూడు కిలోమీటర్ల మేర నిలిచిపోయి ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో మల్యాల ఎస్ఐ అశోక్ ఆధ్వర్యంలోని పోలీసు బృందం ట్రాఫిక్ ను క్లియర్ చేశారు.

## నేతాజీ ఆలోచన విధానంతో నేటితరం యువత ముందుకు వెళ్లాలి




**కరీంనగర్, జనవరి 23 (నినాదం న్యూస్)**
కరీంనగర్ నగరంలో నేతాజీ 128వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని సుభాష్ నగర్ లో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, దేశంలో నేటి యువత నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆలోచన విధానంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. భారత దేశ స్వాతంత్ర ఉద్యమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ నాకు రక్తాన్ని ఇవ్వండి దేశానికి స్వాతంత్రం ఇస్తానని ఎంతో గొప్ప సందేశం ఇచ్చిన మహోన్నతమైన నాయకుడు అని అన్నారు. దేశం కోసం తన ప్రాణాన్ని తృణ ప్రాయంగా వదిలిన గొప్ప త్యాగధనుడు నేతాజీ అని కొనియాడారు. వారు దేశానికి చేసిన సేవలు దేశం ఎప్పటికీ మరవదు అని వారు చూపిన మార్గంలో నేటి యువత ఎల్లప్పుడూ ముందుకు వెళ్లాలని స్ఫూర్తిగా తీసుకొని యువత ఎంచుకున్న లక్ష్యాల దిశగా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బందారి శేఖర్ మాట్లాడుతూ దేశం కోసం ఎంతోమంది త్యాగధనులను తయారుచేసి దేశానికి స్వతంత్రం తీసుకు వచ్చిన గొప్ప వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని వారు చేసిన సేవలు దేశానికి ఎంతో గాను ఉపయోగపడ్డాయని నేడు దేశంలో స్వాతంత్రం అనుభవిస్తున్నాము అంటే అది నేతాజీ చలవే అని అన్నారు. దేశం కోసం నిరంతరం తాపత్రయపడి స్వాతంత్ర ఉద్యమమే లక్ష్యంగా పనిచేసే అకారణంగా చనిపోయిన మహోన్నతమైన వ్యక్తి నేతాజీ అని వారిని దేశ ప్రజలు ఎల్లప్పుడూ గుర్తుపెట్టుకుంటారని తెలిపారు. నేతాజీ స్ఫూర్తితో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటానికి సిద్ధం కావాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రంలో ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కరీంనగర్ జిల్లా కమిటీ సభ్యులు శంకర్, బేక్కంటి రమేష్, జి. ప్రశాంత్ కుమార్, ఆల్ ఇండియా స్టూడెంట్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, ఆల్ ఇండియా యూత్ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రినేత, ఉపాధ్యక్షులు జె. రాజు, కార్మిక సంఘ నాయకులు అరుణ్, శారదా, రాజు, కృష్ణ, వంశీ , గణేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పనిచేసి సీఎంఆర్ బియ్యాన్ని గడువు లోపల అందించాలి



**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్)**
సిఎంఆర్ బియ్యాన్ని జనవరి 31 లోపు గోదాములకు అందించాలని అటు వ్యాపారులకు ఇటు అధికారులకు సూచించిన కరీంనగర్ జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్. మంగళవారం జమ్మికుంట పట్టణంలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోదాములను జమ్మికుంట తహసిల్దార్ బండి రజనీతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ నిర్దిష్ట సమయంలో వ్యాపారులు ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ కు ఇచ్చిన టార్గెట్ ను పూర్తిచేసి గోదాములకు బియ్యాన్ని అందించాలని ఆమె వ్యాపారస్తులకు సూచించారు. జనవరి 31 వరకు ప్రభుత్వం ఇచ్చిన సుమారు 11 వేల ఆరువందల టన్నుల బియ్యాన్ని గోదాములకు రావాల్సి ఉందని వ్యాపారులు అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం ఇచ్చిన గడువు లోపల టార్గెట్ పూర్తి చేయాలని ఆమె సూచించారు. సమయం దగ్గర పడుతున్న అవసరమైతే అదనపు కూలీలను తీసుకొని పనులు పూర్తి చేయాలని వ్యాపారులు కూడా నాణ్యమైన బియ్యాన్ని గోదాంలో తీసుకురావాలని నాసిరకం బియ్యాన్ని తీసుకువచ్చి అధికారులను ఇబ్బందులకు గురి చేయొద్దని ఆమె ఈ సందర్భంగా సూచించారు. అనంతరం గోదాములు పరిశీలిస్తూ అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైస్ జిల్లా రైస్ మిల్లర్ల సంఘం అధ్యక్షులు నరసింగరావు, ఉపాధ్యక్షులు జి రాజమౌళి డి ఎం రజనీకాంత్ జమ్మికుంట తహసిల్దార్ రజని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు తిరుపతి సంతోష్ కుమార్ పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నేతాజీ జయంతి



**మల్యాల, జనవరి 23 (నినాదం న్యూస్)**
భారత స్వాతంత్ర సమరయోధుడు, ఆజాది హిందూ ఫౌజ్ సృష్టికర్త నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా మల్యాల మండలం ముత్యంపేట గ్రామంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యంపేట గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మల్యాల మండల శాఖ అధ్యక్షులు దొంగ ఆనందరెడ్డి మాజీ జెడ్పిటిసి దారం ఆదిరెడ్డి, మాజీ సర్పంచ్ లు బత్తిని శ్రీనివాస్ గౌడ్,మల్యాల పోచయ్య డాక్టర్ మల్లేశం, తాళ్ల హరినాథ్ కందిరి ముత్యం రెడ్డి, సంత ప్రకాష్ రెడ్డి, కుక్కల మధు తదితరులు పాల్గొన్నారు. నేతాజీ జయంతిని పురస్కరించుకొని నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు గంగాధర హరీష్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు రక్తదానం చేశారు.

## మరణం లేని వీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్

- బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**జమ్మికుంట, జనవరి 23 (నినాదం న్యూస్)**
స్వాతంత్ర ధీరుడు ఆజాద్ హింద్ ఫౌజ్ సేనాని, మరణం లేని అమరుడు భరతమాత ముద్దుబిడ్డ,నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి కొనియాడారు. బిజెపి జమ్మికుంట పట్టణ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు జరిగాయి. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ముందుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతాజీ మహావీరుడని మనసారా స్మరించుకోవాలన్నారు. నేతాజీ దేశానికి చేసిన సేవలు మరువలేనివన్నారు. భారత దేశ స్వాతంత్రం కోసం నేతాజీ ఎనలేని కృషి చేశారన్నారు. ముఖ్యంగా మహాత్మా గాంధీ, ఇతర నేతలు అహింసా వాదంతోనే స్వరాజ్యం సిద్ధిస్తుందని నమ్మి పోరాటం చేస్తే, సుభాష్ చంద్రబోస్ మాత్రం. పోరాటం ద్వారానే ఆంగ్లేయను దేశం నుండి తరిమి కొట్టవచ్చని, నమ్మి అది ఆచరణలో పెట్టిన గొప్ప పోరాట యోధునిగా చరిత్రలో నిలిచిపోయారన్నారు. గాంధీజీ అహింసా వాదం దేశ స్వాతంత్రం కోసం సరిపోదని, పోరుబాట పట్టి ఆంగ్లేయులకు నిద్ర లేకుండా చేశారని, అందుకే ఆంగ్లేయులు 11 సార్లు నేతాజీని . అలాగే నేతాజీ రెండు సార్లు, ఆంగ్లేయులచే కారాగారంలోనిర్బంధించబడ్డారన్నారు. అలాగే భారతీయ జాతీయ కాంగ్రెస్ కు అధ్యక్షునిగా ఎన్నికైన గాంధీ జి తో సిద్ధాంతపరమైన అభిప్రాయ భేదాల తో ఓ రాజకీయ పార్టీని కూడా స్థాపించారన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో నేతాజీ కీలకపాత్ర పోషించారని ఆయన తెలిపారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జన్మదినోత్సవం రోజును శౌర్య దినోత్సవం గా జరుపుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో గంగాడి కృష్ణారెడ్డి మాడ గౌతమ్ రెడ్డి జీడి మల్లేష్ పుప్పల రఘు బింగి కరుణాకర్ చిన్నవేని నరసింహారావు సంపెల్లి సంపత్ రావు పల్లపు రవి దొంతుల రాజకుమార్ పుల్లూరి ఈశ్వర్ గౌడుగు వినోద్ మోతే స్వామి ఇటికాల సరూప తూడి రవిచంద్ర రెడ్డి మోడం రాజు తదితరు పాల్గొన్నారు.

## కాకతీయ కెనాల్ మరమ్మతు పనుల పరిశీలన



**కరీంనగర్, జనవరి 23 (నినాదం న్యూస్)**
మంగళవారం రోజున కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం లోని కెల్లేడు, రంగపేట గ్రామస్థులు, రైతుల కోరిక మేరకు ,గౌరవ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కెనాల్ దెబ్బ తిన్న, ప్రాంతం పార్షిలించాలని మమ్ములను ఆదేశించారు.ఆదేశాల మేరకు కెల్లేడు, రంగపేట గ్రామం మధ్యలో ఉన్న కాకతీయ కెనాల్ బ్రిడ్జ్ నీ ఎస్ఆర్ఎస్ పి, డిఈ వేణుగోపాల్ పరిశీలించారు. మరమ్మతు పనులు ప్రారంభించారు.ఇట్టి బ్రిడ్జిలో స్లాబ్ ఏరియా ఏం దెబ్బతినలేదని తెలియజేశారు. పాక్షికంగా దెబ్బతిన్న బ్రిడ్జి పనులను జేసీబీ ద్వారా పనులు ప్రారంభించారు. ఎండాకాలంలో ఇట్టి బ్రిడ్జిని పూర్తిస్థాయిలో రిపేర్ చేయబడుతుందని అధికారులు వివరించారు.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు రవీంద్ర చారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపేల్లి సంపత్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రామిడి తిరుపతి, కెల్లెడు గ్రామ అధ్యక్షుడు మాతంగి సహదేవ్ , తదితరులు పాల్గొని గౌరవ ఎమ్మెల్యే కి ధన్యవాదాలు తెలియజేశారు.

## బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**కరీంనగర్, జనవరి 23 (నినాదం న్యూస్)**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు కరీంనగర్లోని నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడుతూ మాట్లాడారు. జయంతి కానీ వర్ధంతి లేని మహావీరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. సాయుధ పోరాటమే ధ్యేయమని, స్వాతంత్ర భారతవని మన స్వప్నమని బలంగా విశ్వసించి, అందుకు ప్రతి భారతీయుడు సైనికులుగా మారాలని, నాకు రక్తాన్ని ఇవ్వండి, నేను మీకు స్వాతంత్రాన్ని ఇస్తానంటూ దేశ స్వతంత్రం కోసం పోరాడిన భారతదేశ కీర్తి కిరీటం మరణం లేని అమరుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. భారత్కు ఆయుధాలతో పోరాటం తెలుసని ప్రపంచానికి చాటి చెప్పిన మహోన్నతుడు, స్వతంత్ర పోరాటం అహింస మార్గంలోనే కాదు వీర మార్గంలోనూ బ్రిటిషర్లపై పోరాడుతామని పిలుపునిచ్చిన మహావీరుడు నేతాజీ అన్నారు. ఆజాద్ హింద్ ఫౌజ్ ను స్థాపించి దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో సుభాష్ చంద్రబోస్ కీలక పాత్ర పోషించారని, ఆయన దేశం మోసం చేసిన సేవలు మరువలేని వన్నారు. అందుకే కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం ప్రతి ఏడాది బోస్ జయంతిని పరాక్రమ్ దివస్ గా జరపాలని నిర్ణయం తీసుకుందని, ప్రతి ఏటా ఆ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొలవని శ్రీనివాస్, మీడియా కన్వీనర్ కటకం లోకేష్,నాగసముద్రం ప్రవీణ్, పార్లమెంట్ సోషల్ మీడియా కన్వీనర్ ఉప్పరపల్లి శ్రీనివాస్,గాండ్ల శ్రీనివాస్, వాసు,సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులను అభినందించిన స్కూల్ నిర్వాహకులు



**జగిత్యాల, జనవరి 23 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణం లోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ కి చెందిన విద్యార్థులు సహస్ర 6 వ తరగతి , ఆర్ఫా ఫిర్దౌస్ 5 వ తరగతి, విష్ణు వర్దిని 5 వ తరగతి ఈ నెల 20,21 న హైదరాబాద్ లోని ఏల్బి స్టేడియంలో జరిగిన ఖేలో ఇండియా ఉమెన్స్ కిక్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ లో పాల్గొన్నారు. ఈ ఛాంపియన్ షిప్ లో సహస్ర (6 వ తరగతి) రజత పతకం, విష్ణు వర్దిని, ఆర్ఫ ఫిర్దౌస్ 5 వ తరగతి లు కాంస్య పతకాలు సాధించారు. ఈ సంధర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీ బియ్యాల హారి చరణ్ రావు విద్యార్థులను మెడల్, ప్రశంస పత్రంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు శ్రీ బియ్యాల హారి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత ,రజిత తదితరులతో పాటు ఆంజనేయులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో అల్ఫోర్స్ విద్యార్థులకు గోల్డ్ మెడల్స్



**కరీంనగర్, జనవరి 23 (నినాదం న్యూస్)**
ఆంగ్ల భాషకు ప్రపంచ వ్యాప్తంగా ఒక ప్రత్యేకమైన గుర్తింపున్నదని పలు పోటి పరీక్షల విజయాలలో కీలకంగా వ్యవహరిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో విద్యార్థులు అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో ప్రశంసనీయమైన ఫలితాలు సాధించిడం పట్ల ఏర్పాటు చేసినటువంటి విద్యార్థుల అభినందన సభకు ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. నేడు ప్రతి విద్యార్థి ఆంగ్ల సంబంధిత పోటీ పరీక్షల గురించి తెలుసుకోవల్సిన అవసరం ఎంతగానో ఉన్నదని వారికి కావల్సిన అంశాలను విషయాలను సమగ్రంగా తెలియచేయాలని మరియు ఉత్తమంగా తీర్చిదిద్దాలని చెప్పారు. పాఠశాల స్థాయి నుండే విద్యార్థులకు ఆంగ్లంలో మక్కువ కలిగేలా ప్రోత్సాహకాలను అందించి వివిధ స్థాయిల్లో రాణించే విధంగా ప్రోత్సహం అందించాలని వారు చెప్పారు. ఆంగ్లం ద్వారా విదేశాలలో ఉపాధి అవకాశాలను సునాయసంగా ఉపయోగించవచ్చని పలు సంస్థల్లో చాలా సులభంగా నిర్వర్తించగలుగుతామని తెలిపారు. ఆంగ్ల భాషకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు ఉండడం వలన ఉపాధి అవకాశాలు అత్యధికంగా ఉండడమే కాకుండా పెద్ద మొత్తం జీతాలతో ఉత్తమమైన జీవితాన్ని కొనసాగించవచ్చని గుర్తు చేశారు.ఈ క్రమంలో ఇటీవల కాలంలో ప్రముఖ పోటీ పరీక్షల సంస్థ అయిన యన్.ఓ.యఫ్ వారు నిర్వహింపబడిన అంతర్జాతీయ స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్లో పాఠశాలకు చెందినటువంటి పి.గౌరి, 3వ తరగతి, సి. హెచ్.ప్రగ్న సాయి, కె. కీర్తన, యన్. వైశ్వంత్ చక్రి, 4వ తరగతి, లిఖిత్ మానిక్యరావ్, కె. సుచిత్ రెడ్డి, 5వ తరగతి, ఇ లిఖిత్ కుమాల్, . ఇ సుహాన్, పి. గోమిక, 6వ తరగతిలు తదితర విద్యార్థులు గోల్డెమెడల్స్ ఆఫ్ ఎక్సెలెన్స్ మరియు ప్రశంసా పత్రాలను గెలుచుకు న్నారని హర్షం వ్యక్తం చేస్తూ భవిష్యత్లో మరిన్ని విజయాలను నమోదుచేయాలని ఆకాంక్షించారు.విజేతలకు పుష్పగుచ్చాలను అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# 30 ఏళ్ల తర్వాత ఫిట్‌గా ఉండాలంటే

ప్రస్తుత కాలంలో అనేక రకాల సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సరైన విధంగా ఆహారం తీసుకోకపోవడం, దుర్భర జీవనశైలి.. ఇవన్నీ కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతాయి. అయితే, వయసు మీద పడుతున్న కొద్దీ.. మహిళలు, పురుషులకు పలు సమస్యలు చుట్టుముడుతుంటాయి. ముఖ్యంగా 30 తర్వాత శరీరం పూర్తిగా నిర్జీవంగా మారుతుంది. శరీరం ఎప్పుడూ ఫిట్‌గా ఉండాలంటే ఆహారం విషయంలో ముందుగానే జాగ్రత్తలు తీసుకోవాలి.



**బ్రోకలీ:** వయసు పెరుగుతున్న కొద్దీ శరీరంలో అనేక రకాల మార్పులు కనిపిస్తాయి. మీరు మీ ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మీరు రోజూ మీ ఆహారంలో బ్రోకలీని చేర్చుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని మెరుగుపర్చుకోవచ్చు. బ్రోకలీలో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అందుకే నిపుణులు రోజువారి డైట్ లో చేర్చుకోవాలని సూచిస్తున్నారు.

**తేనె:**

తేనెలో అనేక పోషకాలు దాగున్నాయి. ఇది అనేక వ్యాధులకు దివ్యఔషధంగా పరిగణిస్తారు. వ్యాధుల బారిన పడకుండా ఉండటానికి తేనెను రెగ్యులర్ గా తీసుకోవాలని. యాంటీసెప్టిక్, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు తేనెలో ఉన్నాయి.



.వెల్లుల్లి: రోజూవారి ఆహారంలో వెల్లుల్లిని తప్పనిసరిగా చేర్చుకోవాలి. వ్యాధులను దూరంగా ఉంచడానికి ఇది చాలా ప్రత్యేకమైనది. వెల్లుల్లి శరీరంలోని బ్యాక్టీరియాను చంపుతుంది.



**నట్స్:**

ప్రతిరోజు ఉదయం నట్స్ తీసుకోవడం వల్ల శరీరానికి అనేక పోషకాలు లభిస్తాయి. దీన్ని తీసుకోవడం వల్ల మీ శరీరం చాలా దృఢంగా మారుతుంది. నట్స్‌లో అధిక ప్రొటీన్లు ఉంటాయి.

**చియా విత్తనాలు**

: మీరు మీ ఆహారంలో చియా విత్తనాలను తప్పనిసరిగా చేర్చుకోవాలి. ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, మెగ్నీషియం ఇందులో పుష్కలంగా ఉంటాయి



ఆహారపు అలవాట్లు, శరీరానికి తగిన శ్రమ లేకపోవడం, ఎప్పుడూ కూర్చుని ఉండటం, ఒత్తిడి తదితర కారణాల వల్ల పొట్ట వద్ద కొవ్వు పేరుకుపోతూ ఉంటుంది. ఆ కొవ్వును కరిగించకపోతే పొట్ట బానలా తయారవుతుంది. స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా ప్రస్తుత రోజుల్లో చాలా మంది బెల్లీ ఫ్యాట్ సమస్యతో బాధపడుతున్నారు. ఈ జాబితాలో మీరు ఉన్నారా..?

అవని



# రోజు ఉదయం... ఈ డ్రింక్ తాగితే

అయితే ఇప్పుడు చెప్పబోయే పవర్ డ్రింక్ మీకు ఉత్తమంగా సహాయపడుతుంది.రోజు ఉదయం ఈ డ్రింక్ ను కనుక తాగితే బాన పొట్ట ఐసు ముక్కలా కరిగిపోతుంది. మరి ఇంకెందుకు ఆలస్యం ఆ డ్రింక్ ను ఎలా ప్రిపేర్ చేసుకోవాలో తెలుసుకుందాం పదండి. ముందుగా అంగుళం అల్లం ముక్క తీసుకుని పీల్ తొలగించి సన్నగా తురుముకోవాలి. ఆ తర్వాత స్టవ్ ఆన్ చేసి గిన్నె పెట్టుకుని ఒకటిన్నర గ్లాస్ వాటర్ పోసుకోవాలి. వాటర్ హీట్ అవ్వగానే అందులో వన్ టేబుల్ స్పూన్ ధనియాలు వేసుకోవాలి. అలాగే వన్ టేబుల్ స్పూన్ ఫ్రెష్ అల్లం తురుము మరియు మూడు దంచిన మిరియాలు వేసి 15 నిమిషాల పాటు మరిగించాలి. ఆ తర్వాత స్టవ్ ఆఫ్ చేసుకుని మరిగించిన నీటిని ఫిల్టర్ చేసుకుంటే మన డ్రింక్ సిద్ధం అవుతుంది. ఎటువంటి స్వీట్నర్ యాడ్ చేయకుండా ఈ డ్రింక్ ను తీసుకోవాలి. రోజు ఉదయం ఈ పానీయాన్ని సేవిస్తే పొట్ట వద్ద పేరుకుపోయిన కొవ్వు క్రమంగా కరిగిపోతుంది. బాన పొట్ట కొద్దిరోజుల్లోనే ఫ్లాట్ గా మారుతుంది. అల్లం, ధనియాలు, మిరియాలు( %+అఅస్రవతీ, జశీతీఖుఅవతీ, ూవజూజూవతీ% ).. ఇవి మూడు ఫ్యాట్ బర్నర్స్ గా పని చేస్తాయి. అందువల్ల బెల్లీ ఫ్యాట్ సమస్యతో బాధపడుతున్న వారు తప్పకుండా ఈ వండర్ ఫుల్ మరియు వెరీ ఎఫెక్టివ్ డ్రింక్ ను డైట్ లో చేర్చుకునేందుకు ప్రయత్నించండి. మంచి రిసల్ట్ మీ సొంతమవుతుంది.



### హైదరాబాద్‌లో కార్యాలయాన్ని ప్రారంభించనున్న

# ఎల్ఐసీ మ్యూచువల్ ఫండ్

**హైదరాబాద్, జనవరి23 (నినాదం న్యూస్):** భారతదేశం లో విశ్వసనీయ మ్యూచువల్ ఫండ్ హౌస్‌లలో ఒకటైన ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్, తెలంగాణ రాజధాని నగరమైన హైదరాబాద్‌లో దాని మార్చబడిన కార్యాలయాన్ని 24 జనవరి 2024న ప్రారంభించనున్నట్లు వెల్లడించింది. ఈ కార్యాలయాన్ని ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, అసోసియేట్ డైరెక్టర్, ఆర్.కె. ఝా ప్రారంభించనున్నారు. నైపుణ్యానికి ప్రసిద్ధి చెందిన, సాంస్కృతికంగా విభిన్నమైన చారిత్రాత్మక నగరంలో కొత్త కార్యాలయం ఉంది మరియు సౌకర్యవంతమైన కస్టమర్ అనుభవాన్ని అందించడానికి ప్రయత్నిస్తుంది. 'పట్టణ వృత్తి నిపుణులు మరియు మధ్యతరగతి పెట్టుబడిదారుల నడుమ ప్రాధాన్య ఆస్తి తరగతుల్లో ఒకటిగా మ్యూచువల్ ఫండ్స్ ఆవిర్భవించడంతో, రాబోయే రోజుల్లో ఈ వర్గాల నుండి మెరుగైన నిధుల ప్రవాహాన్ని మేము ఆశిస్తున్నాము. నిపుణులైన యువత మరియు గణనీయమైన రీతిలో వర్తక కమ్యూనిటీ ని హైదరాబాద్ కలిగి ఉంది. కొనుగోలు శక్తి , మార్కెట్ పెట్టుబడికి అనుబంధం పరంగా అధిక సంభావ్యత



మరియు ఎక్కువ ప్రాముఖ్యత కలిగిన నగరం కూడా ఇది. మా కేంద్రీకృత విధానం, మెరుగైన విజిబిలిటీతో, మేము ఈ దక్షిణాది నగరంలో మా విలువైన కస్టమర్‌లకు పెట్టుబడి పథకాలు , నాణ్యమైన సేవలను అందించడానికి ప్రయత్నిస్తున్నాము. మా కొత్త కార్యాలయానికి వారిని స్వాగతిస్తున్నందుకు మేము చాలా సంతోషిస్తున్నాము' అని ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ అసెట్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, అసోసియేట్ డైరెక్టర్, ఆర్.కె. ఝా అన్నారు. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం, 31 డిసెంబర్ 2023 నాటికి దేశీయ మ్యూచువల్ ఫండ్ పరిశ్రమ నిర్వహణ కింద ఉన్న ఆస్తులు రూ. 50.77 లక్షల కోట్లుగా ఉన్నాయి. ఇందులో తెలంగాణ-ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో కలిపి సగటు రూ. 1.43 లక్షల కోట్లు. ఒక్క రాజధాని నగరంలోనే దాదాపు రూ. 1-లక్ష కోట్ల AUM వున్నాయి. పరిశ్రమ ఆస్తుల పరంగా దేశంలో 8వ అతిపెద్ద నగరంగా ఇది నిలిచింది. తెలంగాణ ప్రధానంగా ఈక్విటీ-ఫోకస్డ్ మార్కెట్, ఈక్విటీ-టు-నాన్-ఈక్విటీ నిష్పత్తి 70:30 గా వుంది. నగర యువ జనాభాతో పాటు సంపన్న వర్తక సంఘం ఉండటం ఫండ్ హౌస్‌లకు నగరంలో తమ వ్యాపారాన్ని పెంచుకోవడానికి పెద్ద అవకాశాన్ని అందిస్తుంది. ఎల్ఐసి మ్యూచువల్ ఫండ్ ప్రాంతీయ మార్కెట్లలో సానుకూలంగా విస్తరిస్తోంది. ప్రస్తుతం, AUM పరంగా ఫండ్ హౌస్‌లలో 23వ స్థానంలో ఉంది. డిసెంబర్ 2023లో, కంపెనీ సగటు AUM రూ. 27,000 కోట్లు గా వుంది

# స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఫీజు ఇక డబుల్..?

ప్రముఖ ఫుడ్ డెలివరీ యాప్ స్విగ్గీ రానున్న రోజుల్లో 'ఫ్లాట్‌ఫామ్ ఫీజు'ను రెట్టింపు చేయనున్నట్లు తెలుస్తోంది.

ప్రస్తుతం ఉన్న ఫీజును రూ.5 నుంచి రూ.10కి పెంచే అవకాశం ఉందని ఆంగ్ల మీడియాలో కథనాలు పేర్కొంటున్నాయి. త్వరలో ఐపీఓగా రానున్న తరుణంలో కంపెనీ నష్టాలను తగ్గించుకోవటంలో భాగంగా ఈ నిర్ణయం తీసుకొనే అవకాశాలు ఉన్నట్లు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

స్విగ్గీ తొలుత 2023 ఏప్రిల్‌లో కొన్ని నగరాల్లో మాత్రమే ఫుడ్ డెలివరీలపై ప్లాట్‌ఫామ్ ఫీజు వసూలుచేయడం మొదలుపెట్టింది. కార్ట్ విలువతో సంబంధం లేకుండా ప్రతి ఆర్డర్‌పై రూ.2 చొప్పున ప్లాట్‌ఫామ్ ఛార్జీ విధించింది. ఫీజు వసూలుచేస్తున్నా ఆర్డర్లు తగ్గకపోవడంతో కొన్ని వారాల తర్వాత కస్టమర్లందరి నుంచి ఈ ఛార్జీలు వసూలుచేయడం ప్రారంభించింది.

ప్రస్తుతం ప్లాట్‌ఫామ్ ఫీజును రూ.5కి పెంచింది. కొన్నిచోట్ల ఆర్డర్‌ను బట్టి రూ.3 వసూలు చేస్తోంది. రానున్న రోజుల్లో ఈ ఫీజు రూ.10కి పెరగనుందని తెలుస్తోంది.

**ఎన్‌పీఎస్ మరింత ఆకర్షణీయంగా..**

**బడ్జెట్‌లో ప్రకటన?**

ప్రస్తుతానికైతే స్విగ్గీ ప్లాట్‌ఫామ్ ఛార్జీలను పెంచలేదు. అయితే కొందరికి ఆర్డర్ చేసిన తర్వాత బిల్లులో ప్లాట్‌ఫామ్ ఫీజు రూ.10 చూపించి.. దానిపై ఆఫర్ అంటూ రూ.5 వసూలు చేస్తోంది. ధరల్ని పెంచే క్రమంలో ఇలా చేస్తోందని తెలుస్తోంది. దీనిపై స్విగ్గీని ఆంగ్ల మీడియా సంప్రదించగా.. కస్టమర్లను అర్థం చేసుకోవడానికి కంపెనీ చేపడుతున్న అనేక ప్రయోగాల్లో ఇది కూడా ఒకటని పేర్కొన్నారు. ప్లాట్‌ఫామ్ రుసుములో ప్రస్తుతం ఎలాంటి మార్పు ఉండదని స్పష్టం చేశారు. భవిష్యత్తులో అమలుచేయొచ్చు..




చేయకపోవచ్చంటూ ముక్తసరిగా సమాధానం ఇచ్చారు. స్విగ్గీకి రోజుకు 1.5 నుంచి 2.5 మిలియన్ ఫుడ్ ఆర్డర్లు వస్తాయి. అంటే స్విగ్గీ ఈ ఫీజును పెంచితే కంపెనీ ఆర్థిక పరిస్థితి మెరుగయ్యే అవకాశం ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

**కేంద్ర బడ్జెట్‌కు ముందు,మంగళవారం స్టాక్ మార్కెట్ లో అలజడి చెలరేగింది. ఓ గుడ్ న్యూస్ వచ్చిందని సంబరపడేలోపే మార్కెట్ లో రక్తపాతం జరిగి ఇన్వెస్టర్ల సంపద ఆవిరైపోయింది. తాజాగా భారత స్టాక్ మార్కెట్..హాంకాంగ్‌ను అధిగమించి మార్కెట్ క్యాప్ పరంగా నాలుగో స్థానాన్ని కైవసం చేసుకుంది. ఈ వార్త విని సంతోషించిన ఇన్వెస్టర్లు..కొన్ని గంటల్లోనే కన్నీళ్లు పెట్టుకోవలసి వచ్చింది.**

నినాదం మార్కెట్

# ఓ గుడ్ న్యూస్, ఓ బ్యాడ్ న్యూస్:

## స్టాక్ మార్కెట్ లో అసలేం జరిగిందో తెలుసా!

ఇవాళ సెన్సెక్స్, నిఫ్టీలలో భారీ క్షీణత కనిపించింది. నిన్నటితో పోలిస్తే ఈరోజు సెన్సెక్స్ 1053.10 పాయింట్లు పడిపోయి 70,370 దగ్గర ముగిసింది. ఇదే సమయంలో నిఫ్టీ 333 పాయింట్లకు పైగా పతనంతో 21,238 దగ్గర గిసింది. కాగా, 2023 జనవరిలోనే సెన్సెక్స్ 73,000 పాయింట్ల వద్ద ఆల్ టైమ్ గరిష్టాన్ని తాకడం గమనార్హం. నిఫ్టీ, సెన్సెక్స్ రెండూ ఈ నెల ప్రారంభంలో భారీ పెరుగుదలను చూశాయి. అప్పటి నుండి నిలదొక్కుకోవడానికి కష్టపడుతున్నాయి. గత వారం వరుసగా 3 సెషన్లలో పతనమైన సెన్సెక్స్,నిఫ్టీ శుక్రవారం స్వల్పంగా కోలుకున్నాయి. అయితే పలు కారణాల వల్ల మంగళవారం మార్కెట్ భారీ పతనాన్ని చవిచూసింది.

ఈరోజు మార్కెట్‌లో అతిపెద్ద విషాదం జీ ఎంటర్‌టైన్‌మెంట్‌లో జరిగింది. సోనీతో కుదిరిన ఒప్పందం రద్దు అవడంతో జీ ఎంటర్‌టైన్‌మెంట్ స్టాక్ 30 శాతం పడిపోయింది. ఈరోజు అత్యధికంగా పడిపోయిన షేర్లలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ అగ్రస్థానంలో ఉంది. నిఫ్టీలో ఇండస్‌ఇండ్ బ్యాంక్ 6.18 శాతం నష్టపోయింది. దీని తర్వాత కోల్ ఇండియా 5.58 శాతం, ఎస్‌బిఐ లైఫ్ 4.66 శాతం, ఒఎన్‌జిసి 4.57 శాతం, అదానీ ఎయిర్‌పోర్ట్స్ 4.27 శాతం చొప్పున నష్టపోయాయి. అదే సమయంలో, సిప్లా 6.97 శాతం లాభంతో అత్యధికంగా ఆర్జిస్తున్న స్టాక్‌గా నిరూపించుకుంది. దీంతో పాటు సన్ ఫార్మా, భారతీ ఎయిర్‌టెల్, ఐసీఐసీఐ బ్యాంక్, డాక్టర్ రెడ్డి కూడా ఇన్వెస్టర్లకు మంచి లాభాలను అందించాయి.

రియల్టీ షేర్లు అత్యధికంగా పడిపోయాయి సెక్టోరల్ ఇండెక్స్‌ల గురించి మాట్లాడితే, ప్రధాన సూచీలలో నిఫ్టీ ఫార్మా మినహా, మిగిలిన అన్ని సూచీలు గ్రీన్‌లో ముగిశాయి. నిఫ్టీ రియల్టీ 5.31 శాతం పతనంతో




ముగిసింది. ఇది కాకుండా నిఫ్టీ మీడియా 12.87 శాతం నష్టపోయింది. పీఎస్‌యూ బ్యాంక్ 4.10 శాతం క్షీణతతో ముగిసింది. నిఫ్టీ ఫైనాన్షియల్, ఎఫ్‌ఎంసిజి, మెటల్, ఆయిల్ %ఆ% గ్యాస్, ఐటి సహా అన్ని సూచీలు 1 శాతం కంటే ఎక్కువ క్షీణతతో ముగిశాయి.

**నష్టాలకు కారణాలు ఇవే..**

- బ్యాంక్ త్రైమాసిక ఫలితాల ప్రభావం కొనసాగుతోంది. వడ్డీ మార్జిన్లు తగ్గడం, డిపాజిట్లలో వృద్ధి అంతంత మాత్రంగానే ఉండడం వంటి కారణాలతో ఈ స్క్రిప్‌లో అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఇతర బ్యాంక్ షేర్లు సైతం అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి.

-మరో ప్రధాన స్టాక్ రిలయన్స్ ఇండస్ట్రీస్‌లోనూ అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేసింది. బ్రోకరేజీ సంస్థలు ఈ స్టాక్‌కు రేటింగ్‌ను తగ్గించడం కూడా ప్రభావం చూపింది. రిలయన్స్‌తో పాటు ఐటీసీ, హెచ్‌పీసీఎల్, అదానీ టోటల్ గ్యాస్, ఆయిల్ ఇండియా షేర్లు సైతం నష్టపోయాయి.
-ఇటీవల కొన్ని స్టాక్స్ భారీగా రాణించాయి. దీంతో మదుపరులు ఇదే అదునుగా అమ్మకాలకు దిగడం సూచీల పతనానికి మరో కారణమని విశ్లేషకులు చెబుతున్నారు.

**క్షీణత ఎందుకు సంభవించింది?**

మెహతా ఈక్విటీస్ సీనియర్ వీపీ ప్రశాంత్ తాప్సే మాట్లాడుతూ..విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు చేసిన అమ్మకానికి సంబంధించినదే దీనికి కారణమని చెప్పారు. మిశ్రమ ఆదాయాల గణాంకాలు, అధిక వాల్యుయేషన్ FII షేర్లను విక్రయించడానికి కారణం కావచ్చునని ఆయన చెప్పారు.

# పులుల సంరక్షణలో అటవీశాఖ అధికారులకు రైతులు సహకరించాలి

## -ఎమ్మెల్యే హరీష్ బాబు



**సిర్పూర్, జనవరి 23(నినాదం న్యూస్):** పులుల సంరక్షణలో అటవీ శాఖ అధికారులకు రైతులు సహకరించాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. సిర్పూర్ నియోజకవర్గం లోని కాగజ్ నగర్ మండలం వంజిరి గ్రామంలోని రైతు వేదికలో మంగళవారం పులిదాడిలో మరణించిన పశువుల యజమానులకు చెక్కుల పంపిణీ మరియు అవగాహన సదస్సును అటవీ శాఖ అధికారులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్‌బాబు ముఖ్యఅతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పులులకు క్రిమిసంహారక మందు, కరెంట్ వైర్లు పెట్టి పులులను అంతమొందించడం దారుణమన్నారు. రైతులేవరూ ఇటువంటి దుశ్చర్యలకు పాల్పడవద్దని సూచించారు. అలాగే పోడు రైతులు దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న అటవీ భూముల విషయంలో అటవీశాఖ అధికారులు కూడా ఇబ్బంది పెట్టడం మానుకోవాలని, వారి జీవన భృతి విషయంలో సానుకూలంగా వ్యవహరించాలని కోరారు. ఉన్న భూమిని వదిలేది లేదు, కొత్త భూమిని కొట్టేది లేదు అనే నినాదాన్ని గ్రామస్థులు, రైతులు, అటవీశాఖ అధికారులు అమలు చేయాలని సూచించారు. అనంతరం పులి దాడిలో చనిపోయిన పశువుల యజమానులకు చెక్కులు పంపిణీ, స్కూల్ పిల్లలకు అటవీ శాఖ అధికారుల అధ్వర్యంలో బ్యాగుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, జెడ్పీ ఇంచార్జి చైర్మన్ కోనేరు కృష్ణ రావు, రూరల్ సిఐ నాగరాజు, ఎఫ్ ఆర్ ఓ రమాదేవి, ఎస్ఐ సానియా, సర్పంచ్ లు ముంజం రమేష్, పుల్ల అశోక్,జంగు, లబ్దిదారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడిని సన్మానించిన డా. సంతోష్ కుమార్



**పరకాల జనవరి 23 (నినాదం న్యూస్) :** భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులుగా నియమితులైన గంట రవి కుమార్ మంగళ వారం బాధ్యతలు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర నాయకులు పరకాల ప్రముఖ వైద్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ వారిని మర్యాదపూ ర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు . గంట రవి డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పరకాల నియోజకవర్గ బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుభాష్ చంద్రబోస్ జన్మదదినం సందర్భంగా అన్నదానం



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 23 (నినాదం న్యూస్):** నేతాజీ సుభాష్ చంద్రబోస్ పుట్టినరోజు సందర్భంగా బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మసాయి భక్తి ప్రచార ధార్మిక సేవాట్రస్టు ఆధ్వర్యంలో వ్యవస్థాపకుల సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, రోగులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్,రాజేశ్వరి లు తెలిపారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని గర్భిణీలు,బాలింతలు,రోగులు,అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది,సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు.అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తు,బాయిజమ్మ సాయి సేవాట్రస్టు,దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతు నేతాజీ సుభాష్ చంద్రబోస్ ను గుర్తు చేసుకుంటు ఆయన పేరిట అన్నదానం చేయడం ఆనందంగా ఉందని అన్నారు.దేశం కోసం పోరుబాట పట్టి బ్రిటిష్ వారిని గడగడాలాడించిన నేతాజీ భారత దేశం,భూ మండలం ఉన్నంతవరకు గుర్తుంటారని వారు అన్నారు.ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం,అన్నదానంతో తృప్తి పరుద్దాం అని పిలుపునిచ్చారు.సేవే లక్ష్యం,సేవే మార్గంతో ట్రస్టు కొనసాగుతుందని,మానవ సేవే మాధవ సేవ అని వారు పేర్కొన్నారు.కార్యక్రమంలో త్రవిద్య, శ్రవిద్య,త్రయాక్షర్ బొద్దున సతీష్,దుర్గం మారుతి,ఈగురపు భాస్కర్,డి మధుకర్, వేల్పుల రాజేందర్,అంకతి తిరుపతి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన మహిళను కులం పేరుతో దూషిస్తూ కొట్టిన ఎక్సైంజ్ డిపార్ట్మెంట్ సీఐ

**సిఐ రమేష్ చంద్రను సస్పెండ్ చేయాలి,**
**అతనిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**



**వరంగల్ జిల్లా ప్రతినిధి జనవరి 23 (నినాదం న్యూస్):** గ్రేటర్ వరంగల్ మున్సిపాలిటీ కార్పొరేషన్ పరిధిలోని వరంగల్ జానుపాక ప్రాంతంలో బతుకుదెరువు కోసం వచ్చి నివసిస్తున్న గిరిజన మహిళ తేజావత్ బుజ్జి మెయిన్ రోడ్డు నుంచి ఇంటికి వెళ్లే క్రమంలో ఎక్స్చేంజ్ శాఖ సీఐ రమేష్ చంద్ర ఇద్దరు కానిస్టేబుల్ సీఐ వెహికల్ ప్రైవేట్ డ్రైవర్ మహేందర్ కలిసి నడిరోడ్డు మీద నానా బూతులు తిడుతూ విచక్షణ రహితంగా కొట్టడం జరిగినదని, లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అజ్మీర వెంకట్ ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరు మీరు నన్ను ఎందుకు కొడుతున్నారు అని పలుమార్లు విన్నవించినప్పుడు కూడ వినకుండా లంబడి దాన మేము ఎవరో నీకు తెలియదా మాకు రూ.30 వేలు ఇస్తావా..? ఇయ్యవా..? అని రోడ్డు పక్కన కింద పడేసి ఇష్టం వచ్చినట్టు కొట్టడం జరిగినదని, కొట్టి వెహికల్ వేసుకొని పోయే క్రమంలో ఒక కానిస్టేబుల్ కాలర్ ను గట్టిగా పట్టుకొని అడగడం తో వాళ్ల సెల్ నెంబర్ బుజ్జి అనే బాధితురాలి సెల్లో ఫీడ్ చేసి మాకు పొద్దున ఫోన్ చేసి రూ.30వేలు పంపించాలని డిమాండ్ చేయడం జరిగిందని, బుజ్జి అనే మహిళపై దాడిచేసి, భయభ్రాం తులకు గురిచేసిన, సీఐ రమేష్ చంద్రను, అతనితో పాటు ఉన్న ముగ్గురు వ్యక్తులపై అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవా లని, వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, డిమాండ్ చేస్తున్నాం. కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ వరంగల్ నగర అధ్యక్షులు భాస్కర్ నాయక్, సంతోష్ నాయక్, మోహన్ నాయక్, రంజిత్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉచిత చికిత్స శిబిరం



**మంచిర్యాల ప్రతినిధి జనవరి 23 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణం బాబుక్యాంపు బస్తీలోని స్థానిక ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ఆర్యవైశ్య సంఘం,ఆర్యవైశ్య యువజన సంఘం,ఆర్యవైశ్య మహిళా సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత చికిత్స శిబిరం ప్రారంభించారు.డాక్టర్ రాం మనోహర్ లోహియా ఆరోగ్య జీవన సంస్థ సౌజన్యంతో ఈనెల 23నుండి 29వరకు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం1వరకు సాయంత్రం 4గంటల నుండి 8గంటల వరకు నామమాత్రపు చికిత్స రిజిస్ట్రేషన్ ఫీజు 7రోజులకు 150రూపాయలతో చికిత్స అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ శిబిరంలో ఆక్యు ప్రెషర్,మ్యాగ్నెటిక్ చికిత్స,వైబ్రేషన్ చికిత్స, సూకోక్ చికిత్సలతో మెడనొప్పి, తలనొప్పి, కీళ్ల నొప్పులు, కళ్ళు,రక్తపోటు,మధుమేహం, అసిడిటి,మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పి,అర్థరైటిస్,నిద్రలేమి, థైరాయిడ్,చెవి,ముక్కు సంబంధిత సమస్యలకు చికిత్సలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వారం రోజులపాటు నిర్వహించే ఈ చికిత్స శిబిరంలో డాక్టర్ సురేష్ వైష్ణవ్ డాక్టర్ సురేంద్ర సింగ్ లు వైద్య సేవలు అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ చికిత్స శిబిరంలో పట్టణంలోని పలువురు ప్రముఖులు,స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం,యువజన, మహిళ సంఘాల అధ్యక్షులు పాత భాస్కర్,పుల్లూరి వెంకటేష్, బాల విజయలక్ష్మి,ప్రధాన కార్యదర్శులు ఎలుక వెంకటేష్,బాల సంతోష్,కోశాధికారులు తణుకు నందయ్య,బాల రాజన్న,బాల ప్రశాంత్,నల్మాస్ సంతోష్,చిలువేరు నిఖిత,గర్రెపల్లి ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

## అనుకున్నది సాధించడానికి అంగవైకల్యం అడ్డుకాకూడదు

- శ్రీ వాణి విద్యాసంస్థల అధినేత రేకులపల్లి శశాంక...
- రిటైల్ సేల్స్ అసోసియేట్‌లో శిక్షణ పొందిన దివ్యాంగులకు సర్టిఫికెట్లు పంపిణీ.



**సుల్తానాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్):** అనుకున్నది సాధించడానికి అంగవైకల్యం అడ్డు కాకూడదు అని శ్రీ వాణి విద్యాసంస్థల అధినేత రేకులపల్లి శశాంక పిలుపు నిచ్చారు. ఈ మేరకు మండల కేంద్రంలోని శ్రీవాణి కళాశాల,ఘణ సొ సైటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో దివ్యాంగు లకు ఆన్లైన్లో నిర్వహించిన రిటైల్స్ సేల్స్ అసోసి యేట్ కోర్సులో 30 మంది విద్యార్థులకు రెండు నెలల ఉచిత శిక్షణ పొందినారు.ఈ శిక్షణ పొందిన విద్యార్థులకు మంగళవారం కళాశాలలో సర్టి ఫికెట్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ రేకులపల్లి శశాంక మా ట్లాడుతూ శ్రీవాణి కళాశాలలో పదో తరగతి పూ ర్తయిన దివ్యాంగులకు వివిధ కోర్సులలో ఉచిత శిక్షణ ఇవ్వడం జరుగుతుంది అని తెలుపుతూ అంగవైకల్యము అనుకున్నది సాధించడానికి అ డ్డుకాకూడదని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కళాశాల ప్రిన్సిపల్ బండారి కమలాకర్ బాలసాని శ్రీనివాస్,ట్రైనింగ్ ఇంచార్జ్ సౌజన్య, ట్రై నర్లు శ్వేత, నాగరాజు విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన కాయకల్ప బృందం






**సుల్తానాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్):** ప్రభుత్వ ఆసుపత్రిని కాయకల్ప బృందం తనిఖీ నిర్వహించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండల కేంద్రంలోని 30 పడకల ఆసుపత్రిని మంగ ళవారం కాయకల్ప బృందం డాక్టర్ సునీత రాణి, హెడ్ నర్స్ క్రిస్టియన, స్టాఫ్ నర్స్ నహీం,మనోజ్ కుమార్ లు సందర్శించి 30 పడకల ఆసుపత్రి లో స్వచ్ఛతను పరిశీలించి,ఆస్పత్రి ఆవరణలో పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని విస్తృత త నిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా కాయకల్ప బృందం పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాయని సంతృప్తి చెందారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ర మాదేవి, డాక్టర్ సునీత,డాక్టర్ తనూజ,డాక్టర్ శ్రీ ధర్,డాక్టర్ వెంకటేష్,డాక్టర్ మహేందర్,ల్యాబ్ టె క్నీషియన్ చారి, ఎన్ సి డి కౌన్సిలర్ రావుల నరే ష్ ,మరియా తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సి బ్బంది పాల్గొన్నారు.

# ముగ్గుల పోటీల్లో విజేతలకు బహుమతుల ప్రదానోత్సవం



**రామగిరి జనవరి 23 (నినాదం న్యూస్):** అయోధ్య రామమందిర ప్రాణ ప్రతిష్ట సందర్భంగా జివిఆర్ సేన అధ్వర్యంలో ఆదివారం కల్వచర్ల గ్రామంలో నిర్వహించిన ముగ్గుల పోటీలో అనేక మంది మహిళామణులు పాల్గొన్నారు. అయోధ్య రామ మందిర కథనాన్ని తీసుకొని ముగ్గు వేసిన మహిళామణులకు మంగళవారం జరిగిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ గంట పద్మ వెంకటరమణ రెడ్డి మాట్లాడుతూ 500 సంవత్సరాల తర్వాత రామ మందిర ప్రాణ ప్రతిష్ట చేయడం శుభ పరిణామం అని ,అలాగే రాముని యొక్క జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయం అని, కుటుంబం యొక్క విలువలు సమాజంలో మనిషి మనిషిని గౌరవించే తత్వం, మానవసేవే మాధవసేవ దిశగా మనం ఆ రాముడు చూపిన మార్గంలో ప్రయాణించాలని కోరుకోవడం జరిగింది. అలాగే కలవచర్ల గ్రామంలో మహిళల్లో ఉన్న ప్రతిభను బయటకు తీసుకురావడానికి ముగ్గుల పోటీలు నిర్వహించడం చాలా సంతోషమని , అందరూ రాముని ఇతివృత్తాన్ని ముగ్గుల గా వేయడం చాలా ఆనందాన్ని కలిగించిందని సర్పంచ్ అన్నారు ఈ పోటీల్లో గ్రామానికి చెందిన ముస్లిం యువతి ఎండి అస్మా వేసిన ముగ్గు చాలా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది అస్మా పాల్గొనడం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచిందని ప్రత్యేకంగా అభినందించారు ఈ యొక్క పోటీలను ఆర్గనైజ్ చేసిన డాక్టర్ శరణ్య మారుతి లను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది అనంతరం విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కొట్టే సందీప్,ఉప సర్పంచ్ వేము కనకయ్య,మాజీ ఉప సర్పంచ్ ముచ్చుకుర్తి శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కోలిపాక సారయ్య, జివిఆర్ సేన సభ్యులు మేకల మారుతి,మామిడి హరీష్,అంజి, కొయ్యడ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రతపై డ్రైవర్లకు అవగాహన

### రామగుండం ఎం వి ఐ బీమ్ సింగ్



**గోదావరిఖని జనవరి 23 (నినాదం న్యూస్)** జాతీయ రహదారి మాసోత్సవాలలో భాగంగా రామగుండం ఎం వి ఐ భీమ్ సింగ్ ఆధ్వ ర్యంలో వ్యాన్, డీసీఎం అసోసియేషన్ వారికి అవగాహన కార్యక్రమం నిర్వహిం చారు. ఎం.వి.ఐ బీమ్ సింగ్ మాట్లాడుతూ హెల్మెట్ లేని ప్రయాణం ప్రాణానికి ప్రమాదకరం, పరిమితి మించి ప్రయాణికులు, స్కూల్ పిల్లలు, అలాగే సరుకుల ప్రయాణం ప్రమాదకరమని అన్నారు. అలాగే సెల్ ఫోన్ మాట్లాడుతు వాహనం నడప రాదని , జీబ్రా గీతల పైన రోడ్డు దాటడం సురక్షితమని, ప్రయాణంలో సీటు బెల్టు మిమ్మలను రక్షిస్తుందని, నిర్దేశించిన వయస్సు నిండని వారు వాహనాలు నడుపుట అనర్హులని ఆయన అన్నారు. సురక్షిత ప్రయాణానికి భద్రత నియమాలను తప్పక పాటించండని ఎం వి ఐ భీమ్ సింగ్ అన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎం వి ఐ భీమ్ సింగ్, కానిస్టేబుల్ నజీర్, వ్యాన్, డిసిఎం అసోసియేషన్ ఓనర్స్ డ్రైవర్, ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జై హింద్ అనే నినాదంతో దేశభక్తిని చాటిన మహనీయుడు నేతాజీ

- ఐపీఎస్ పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపల్ సంజీవ్ కుమార్,కృష్ణప్రియ
- ఘనంగా సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు




**సుల్తానాబాద్,జనవరి 23 ( నినాదం న్యూస్):** జై హింద్ అనే నినాదంతో దేశభక్తిని చాటిన మహనీయుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని వి ద్యార్థిని విద్యార్థులకు తెలియజేశారు.ఈమేరకు నేతాజి 127వజయంతిని పురస్కరించుకొని మంగళ వారం స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో చిత్రపటానికి పూలమాలవేసి,జయంతి వే డుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ జై హింద్ అనే నినాదంతో దే శభక్తిని చాటిన మహనీయుడు అని,నేతాజీ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసు కొని ముందుకు సాగాలని అన్నారు. అలాగే పాఠశాల విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించడానికి క్విజ్ పోటీలు,డిబేట్,స్కిట్ నిర్వహించారు.చిన్నారులు చంద్రబోస్ వేషధారణలో అలరించా రు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ స్ఫూర్తితో విద్యార్థులు సమాజ సేవ చేయాలి

- వివైఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు అమర గాని ప్రదీప్ కుమార్
- ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు



**సుల్తానాబాద్, జనవరి 23 (నినాదం న్యూస్):** దేశం కోసం సర్వస్వం ధారవోసి అత్యంత ధైర్య సాహసాలు కనబరిచిన నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు ముందుకెళ్లాలని విద్యార్థి యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు అమరగాని ప్రదీప్ కు మార్ పిలుపునిచ్చారు.ఈ మేరకు పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వ హించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అలాగే నేతాజీ జీవిత చరిత్ర పై అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వి ద్యార్థులకు వ్యాసరచన పోటీలునిర్వహించారు ఈ సందర్భంగా ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ నేతాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థు లు యువత దేశం కోసం సమాజ హితం కోసం పని చేయాలని ఆకాంక్షించారు,విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఏబీ వీపీ చేస్తున్న కృషిని అభినందించారు, ఏబీవీపీ కళాశాల కన్వీనర్ మారం ఓం ప్రకాష్ ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో ఏబీవీపీ కార్యకర్త లు శ్రావణ్,శ్యాంప్రసాద్,ఉపాధ్యాయులు వీర మల్లు తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ..




**మంచిర్యాల ప్రతినిధి జనవరి 23 (నినాదం న్యూస్)** మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేం సాగర్ రావు,డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ల ఆదేశాల మేరకు పట్టణ కాంగ్రెస్ నాయకులు మంగళవారం రాత్రి పట్టణంలోని ఐబి చౌరస్తాలో గల అంబెడ్కర్ విగ్రహం నుండి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీతో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర సందర్భంగా అస్సాంలో బతద్రవ ఆలయ దర్శనానికి అనుమతి నిరాకరణ చాలా దారుణం అని,శ్రీమంత శంకర్ దేవ్ చౌక్ దగ్గర పాదయాత్రను రద్దు చేయడం ప్రజాస్వామ్య దేశంలో హక్కులను కాలరాయడమే అవుతుందని వారు అన్నారు.దేశంలో రోజురోజుకు ప్రజాస్వామ్య హక్కులను కాలరస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బిజెపికి బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు,నాయకులు,మహిళా నాయకురాళ్ళు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత రెవిన్యూ శాఖదే





- మున్సిపాలిటీల పరిధిలో ఓపెన్ ప్లాట్స్ నిర్మాణాలకు ఇంటి నెంబర్లు ఇవ్వకూడదు
- రిజిస్ట్రేషన్ చేసేముందు అనుమతులు పరిశీలించాలి
- నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదు
- గామంలో ఉన్న ప్రభుత్వ భూముల వివరాలు పది రోజుల్లో ఇవ్వాలి
- ఎలాంటి ఫిర్యాదులు వచ్చిన సంబంధిత అధికారులపై చర్యలు
- జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**సంగారెడ్డి ప్రతినిధి, జనవరి 23 (నినాదం న్యూస్):** ప్రభుత్వ భూముల రక్షణకు ఆయా శాఖల అధికారు లందరూ సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రెవెన్యూ, మున్సిపల్, రిజిస్ట్రేషన్స్, పంచాయతీ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, తదితర శాఖల అధికారులతో ప్రభుత్వ భూముల రక్షణ పై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ భూములను కాపాడటం అత్యంత ప్రధాన మైనదన్నారు. ప్రభుత్వ భూముల రక్షణ ప్రథమ బాధ్యత రెవిన్యూ శాఖ దన్నారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మున్సిపాలిటీల పరిధిలో గల ప్రభుత్వ భూములలో ఎలాంటి ఓపెన్ ప్లాట్స్ కు, నిర్మాణాలకు ఇంటి నంబర్లు ఇవ్వకూడదని మున్సిపల్ కమిషనర్లకు సూచించారు. అదేవిధంగా గ్రామపంచాయతీలలో గల ప్రభుత్వ భూములలోనూ అనుమతులు, ఇంటి నంబర్లు ఇవ్వరాదన్నారు. ప్రభుత్వ , ప్రైవేటు భూములలో అనుమతులు లేని నిర్మాణాలు జరగరాదని స్పష్టం చేశారు. అలాంటివి గుర్తించిన ప్రారంభ దశలోనే కూల్చివేయాలన్నారు. ఏలాంటి ఫిర్యాదులు వచ్చినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఏ రిజిస్ట్రేషన్ చేసిన ముందుగా ఆయా అనుమతులు పరిశీలించాలని, 22-ఏ రిజిస్టర్ చెక్ చేయాలని, అన్ని డాక్యుమెంట్లను పరిశీలించి, సరిగ్గా ఉన్నప్పుడే రిజిస్ట్రేషన్ చేయాలని రిజిస్ట్రేషన్ శాఖ అధికారులకు సూచించారు. గ్రామ పంచాయతీ గ్రామ కంఠం, నిషేధిత భూములను రిజిస్ట్రేషన్ చేయకూడదని తెలిపారు. ప్రభుత్వ భూములలో ఉన్న ఇంటి నంబర్ల వివరాలు అందించాలని మున్సిపల్ కమిషనర్లకు ఆదేశించారు. ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్లలో ఏలాంటి నిర్మాణాలు జరగకూడదని స్పష్టం చేశారు. రికార్డులలో ఉన్న ప్రభుత్వ భూమి ప్రభుత్వ భూమి గానే ఉండాలని, రెవిన్యూ రికార్డులలో కరెక్ట్ గా కనిపించాలని, క్షేత్ర పరిధిలో రెవెన్యూ శాఖ ఆదీనంలో ఉండాలన్నారు. జిల్లా టాస్క్ ఫోర్స్ కమిటీ తగిన చర్యలు చేపట్టాలన్నారు. తహసిల్దార్ సహకారంతో ప్రతి గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను, గ్రామం వారిగా సర్వేనెంబర్ వారిగా చెక్ చేసి 10 రోజుల లోగా నివేదిక ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఎక్కడా ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. తహసీల్దార్లు భూముల రిజిస్ట్రేషన్ చేసేటప్పుడు 22-ఏ రిజిస్టర్లో చెక్ చేసుకోవాలని స్పష్టం చేశారు. రెవిన్యూ అనుబంధ శాఖల అధికారులందరూ ప్రభుత్వ భూముల పరిరక్షణకు కంకణ బదులు కావాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, హెచ్ఎండిఏ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, నింజ్ డిప్యూటీ కలెక్టర్లు, సబ్ రిజిస్ట్రార్లు, జిల్లా పంచాయతీ అధికారి, ఆర్డీవోలు, నీటిపారుదల శాఖ అధికారులు, తహసిల్దార్లు, ల్యాండ్ సర్వే అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు ఏర్పాట్లు చేయాలి

**శ్రీ కట్ట మైసమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి జాతర వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

## ఎమ్మెల్యే కేపీ వివేకానంద్



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్):** సూరారం డివిజన్ శ్రీ కట్ట మైసమ్మ, ఎల్లమ్మ దేవి ఆలయ జాతర ఉత్సవాలు ఫిబ్రవరి 10 నుండి 12 వరకు అంగరంగ వైభవంగా నిర్వ హించుటకు ఆలయ కమిటీ ఏర్పాటు చేస్తు న్నారు. శ్రీ కట్ట మైసమ్మ ఎల్లమ్మ దేవి జాతర ఉత్సవాలకు సంబం ధించిన వాల్పోస్టర్లు మంగళవారం ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారా యణతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై జాతర వాల్పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతర ఉత్సవాలకు హాజరయ్యే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా కావలసిన ఏర్పాట్లను ఆలయ కమిటీ ముం దస్తుగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. జాతర వేడు కలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు, దొంగతనాల వంటి ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడకుండా పోలీస్ శాఖ నిఘా నియంత్రణ ఏర్పాట్లను చేయాలని సూచించారు. కార్యక్ర మంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ జి.సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ ఛైర్మన్ మన్నె రాజు, గాజులరామారం మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి, సూరారం సిఐ వెంకటేశ్వర్లు, ట్రాఫిక్ సిఐ వెంకట్ రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ పుప్పాల భాస్కర్, దేవాలయ కమిటీ సభ్యులు వీరారెడ్డి, రాఘవరెడ్డి, సాయి గౌడ్, గణేష్, లక్ష్మారెడ్డి, మల్లేష్, భాస్కర్, మహిపాల్ రెడ్డి, వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర స్ఫూర్తిని చాటిన మహాయోధుడు చంద్ర బోస్: ఎమ్మెల్యే కేపీ

**వెంకట్ రాంరెడ్డిలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు**



**కుత్బుల్లాపూర్, జనవరి 23 (నినాదం న్యూస్):** స్వాతంత్ర స్ఫూర్తిని చాటిన మహాయోధుడు నేటి యువతరానికి ఆదర్శమూర్తి సుభాష్ చంద్రబోస్ అని కుబులాపురం ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ వెంకట్రామిరెడ్డి నగర్ లో సంక్షేమ సంఘం అధ్యక్షులు సతీష్ గట్టోజి ఆధ్వర్యంలో నిర్వహించిన సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వేచ్ఛ ఎవరో ఇస్తే తీసుకునేది కాదు, మనకు మనమే తీసుకోవాలి అని భారత స్వాతంత్రాన్ని తార స్థాయికి చేర్చిన మహాయోధుడు సుభాష్ చంద్రబోస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ శేఖర్ గౌడ్, కే.జగన్, డివిజన్ అధ్యక్షులు ఎర్ర శంకరయ్య, మాజీ వార్డు సభ్యులు లక్ష్మణ్ గౌడ్, సీనియర్ నాయకులు రషీద్, జల్దా లక్ష్మీ నాథ్, భాస్కర్ రెడ్డి, నాయకులు హఫీజ్, సాధక్, మోహన్ రెడ్డి, ఆషం, మల్లేష్ చారి, అక్బర్, వేణు యాదవ్, కనకరాజు, మహాదేవ్, రాజిరెడ్డి, రమణమూర్తి, అల్లావుద్దీన్, తేజ యాదవ్, సంతోష్ గౌడ్, వినయ్, రామచందర్, ఖలిం, సోను, మహిళా నాయకురాలు లక్ష్మి, మౌనిక, చంద్రకళ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## నీటి ఎద్దడి నివారణకు
# చర్యలు చేపట్టండి
## జిల్లా కలెక్టర్ వెంకట్రావు




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 23 (నినాదం న్యూస్):** రానున్న వేసవిలో జిల్లాలో నీటి ఎద్దడి కలుగ కుంట నివారణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు మిషన్ భగీరథ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ నీటి సరఫరా పై సమావేశాన్ని అదనపు కలెక్టర్ సిహెచ్ ప్రియాంక, సీఈ చెన్నా రెడ్డిలతో కలిసి సమావేశాన్ని నిర్వహించారు. మాట్లాడుతూ...... మిషన్ భగీరథ కు సంబంధించిన సమస్యలను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందాలని ఆదిశగా అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ సమావేశంలో సీఈవో సురేష్ ఈఈ లు కరుణాకర్ రెడ్డి, శ్రీనివాస్, యాదయ్య, ఎంపీడీవోలు ,ఎంపిఓలు, ఇతరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి....**
**రెండు చౌక ధర దుకాణాలు సీజ్...**



**సుల్తానాబాద్, జనవరి 23(నినాదం న్యూస్):** రేషన్ డీలర్లు అక్రమాలకు పాల్పడితే కఠిన చర్య లు తప్పవు అని తాహసిల్దార్ మధుసూదన్ రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు మండలంలోని రేగడి మద్ది కుంట,మల్లయ్య పల్లె గ్రామం లోని చౌక దు కాణాలు సీజ్ చేసి,డీలర్ పై కేసు నమోదుచేసి నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ సందర్భంగా త హసిల్దార్ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజలకు అందాల్సిన నిత్యావసర సరుకులు అ ర్హులైన లబ్ధిదారులకు సక్రమంగా పంపిణీ జరు గుతుందా లేదా అని రెవెన్యూ అధికారులు బృం దం తనిఖీ నిర్వహించారని తెలిపారు. తనిఖీల్లో భాగంగా రేగడి మద్దికుంట,మల్లయ్య పల్లె లోని షాప్ నంబర్ 3614 036, 3614045 సంబంధి త రికార్డు లను పరిశీలించగా 44 క్వింటాళ్ల ప్ర జా పంపిణీ బియ్యం రికార్డుల్లో వ్యత్యాసం ఉన్న ట్లు గుర్తించామన్నారు. దీంతో 2 చౌక ధర దుకా ణాలను సీజ్ చేసి, షాప్ లా నిర్వహణ ఇన్చార్జి గా సునీత అల్లిపూర్ డీలర్ కు బాధ్యతలను అ ప్పగించామని తెలిపారు.

సినిమా నినాదం నిఖార్సైన జర్నలిజం

## జక్కన్న స్క్రీన్ మీద ఎలా ఉంటుందో
# ఊహకి కూడా అందదు!



ఈ మధ్యనే మహేష్ బాబు గుంటూరు కారం అనే సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. త్రివిక్రమ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సంక్రాంతి సందర్భంగా జనవరి 12వ తేదీన ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మొదటి ఆట నుంచి ఈ సినిమా ఎందుకో కానీ మిక్స్ టాక్ తెచ్చుకుంది. ఈ సినిమా అద్భుతంగా ఉందని ఫ్యామిలీ ఆడియన్స్ అంటే మహేష్ అభిమానుల సహా యూత్ మాత్రం ఎందుకో రొటీన్ సినిమాలాగే ఉందని అప్ టు మార్క్ అనిపించలేదని కామెంట్లు చేశారు. ఆ సంగతి ఉంచితే ఇప్పుడు మహేష్ బాబు తన తర్వాత సినిమా రాజమౌళి దర్శకత్వంలో చేయబోతున్నాడు. ఇంకా అసలు ఏమాత్రం మొదలు లేని ఈ సినిమాకి సంబంధించిన స్క్రిప్ట్ వర్క్ మాత్రం విజయేంద్ర ప్రసాద్ పూర్తి చేశారు. ఈ నేపథ్యంలో తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న విజయేంద్ర ప్రసాద్ సినిమా గురించి పలు ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ముఖ్యంగా ఈ సినిమా ఇండియానా జోన్స్ లాగానే ఉంటుందని వెల్లడించారు. అలాగే సినిమాకి టైటిల్ కూడా ఇంకా ఫిక్స్ చేసుకోలేదు, కానీ కథ మొత్తం అడవి నేపథ్యంలో సాగుతుందని అన్నారు. అడవి అంటే మళ్ళీ పీరియాడికల్ అనుకుంటారు కానీ పీరియాడికల్ కాదు అంతా ఈ రోజుల్లోనే జరుగుతుందని వెల్లడించారు. స్క్రిప్ట్ వర్క్ పూర్తయింది, రాజమౌళి లాక్ చేసి మ్యూజిక్ సిట్టింగ్స్ లో కూడా పాల్గొంటున్నారని వెల్లడించారు. అంతేగాక ఈ సినిమా గురించి ఆయన మాట్లాడుతూ ఈ సినిమా ఎలా ఉంటుంది అనేది ఇప్తాను మాటల్లో చెప్పలేని అన్నారు. ఎవరూ కూడా ఈ సినిమాని ఇలా ఉంటుందని ఊహించలేని విధంగా ఉంటుందని వెల్లడించారు. రాజమౌళి మహేష్ బాబు సినిమా ఇండియన్ సినీ హిస్టరీలోనే ఒక భారీ బ్లాక్ బస్టర్ సినిమాగా మాత్రం నిలుస్తుందని అన్నారు. ఈ సినిమాతో మహేష్ ఇమేజ్ పెరిగే విషయం గురించి మాట్లాడుతూ వారికి మంచి ఇమేజ్ రావాలని మేము ఖచ్చితంగా తమ వంతు ప్రయత్నం చేస్తామని అన్నారు.

# 26న “మూడోకన్ను” విడుదల

**హీరో శ్రీకాంత్ చేతుల మీదుగా 'మూడో కన్ను మూవీ ట్రైలర్ గ్రాండ్ లాంచ్..**







సెవెన్ స్టార్ క్రియేషన్స్,ఆడియన్స్ పల్స్ ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ ద్వారా ప్లాన్ బి డైరెక్టర్ కె.వి రాజమహి మరియు సునీత రాజేందర్ దేవులపల్లి నిర్మిస్తున్న చిత్రం మూడో కన్ను.అమెరికాలో జరిగిన యదార్థ సంఘటన ఆధారంగా నిర్మిస్తున్న ఈ ఆంథాలజీ చిత్రానికి నలుగురు కొత్త దర్శకులయిన సూరత్ రాంబాబు, కె బ్రహ్మయ్య ఆచార్య, కృష్ణమోహన్, మావిటి సాయి సురేంద్రబాబు వీళ్ళని పరిచయం చేస్తున్నారు. నాలుగు కథలు, నలుగురు దర్శకులు,ఈవెంట్‌లో హీరో శ్రీకాంత్ మాట్లాడుతూ.. ప్రొడ్యూసర్ మరియు రాజ్ మహి నాకు బాగా తెలిసినవాడు ఎప్పట్నుంచో అతను నాకు తెలుసు. సినిమాల్లో కానీ కథని నమ్మి సునీత రాజేందర్,మరియు కె.వి రాజమహి నిర్మాతగా వచ్చారు . ఈ సినిమా మీద ఒక మంచి కాన్ఫిడెన్స్ ఉంది. ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుంది. చిన్న సినిమాలే మంచి సక్సెస్ సాధిస్తాయి. ఈ ట్రైలర్ చాల బాగుంది ఇప్పుడే చూశాను , ఈ టీంకి పనిచేసిన వాళ్లందరికీ మరియు నలుగురు డైరెక్టర్స్ కి అల్ ది బెస్ట్ చెప్పారు. దర్శకుడు నటుడు : వీరశంకర్ గారు మాట్లాడుతూ %ఖఎ% రాజమహి ఒక దర్శకుడు అయి ఉండి తాను కొత్తగా నలుగురు డైరెక్టర్స్ పరిచయం చేయటం గొప్ప విషయం తాను రాసె కథలు ఒక రియల్ ఇన్సిడెంట్ ద్వారా ఉంటాయి . మంచి మెసేజ్ తో కూడిన కథలతో ఉంటాయి , ఈ సినిమాలో నేను కూడా నటించాను. ఈ సినిమా మంచి విజయం సాధిస్తుంది నమ్మకం ఉంది . మాధవిలత, మాట్లాడుతూ ఈ సినిమాలో ఒక మంచి కీ రోల్ ప్లే చేశాను ఈ అవకాశం ఇచ్చిన డైరెక్టర్స్ మరియు ప్రొడ్యూసర్స్ కి థాంక్స్ చెప్పనుకుంటున్నాను. ఈ చిత్రంలో ప్రధాన పాత్రలు పోషించిన సూర్య, మహేష్ వడ్డి, నిరోష, కౌశిక్ రెడ్డి, ప్రదీప్ రుద్ర, దయానంద రెడ్డి, శశిధర్ కౌసరి, దేవి ప్రసాద్, మాధవి లత, చిత్రం శ్రీను, సత్య శ్రీ, మధు, దివ్య, వీర శంకర్, రూప, ఇంకా పలుగురు మాట్లాడుతూ ఈ చిత్రం అందరూ చూడదగిన సస్పెన్స్ క్రైమ్ థ్రిల్లర్ అని, అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించబోతున్న కొత్త కాన్సెప్ట్ అని, కొత్త టాలెంట్ తో వస్తున్న ఈ చిత్రాన్ని అందరూ ఆదరించాలని కోరుకున్నారు. అలాగే ఈ చిత్ర నిర్మాతలైన కె.వి రాజమహి మరియు సునీత రాజేందర్ లు మాట్లాడుతూ ఈ చిత్రంలో నటించిన సాయికుమార్, శ్రీనివాసరెడ్డి, కాశీ విశ్వనాథ్ మరియు ఇతర నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు చెప్పారు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో వస్తున్న ఈ చిత్రాన్ని ఆదరించాలని వేడుకున్నారు. ఈ చిత్రానికి కథ కథనం మాటలు కె.వి రాజమహికి ఇప్పటికే టీజర్ రిలీజ్ అయి మంచి ప్రేక్షాదరణ పొందిది ఈ చిత్రం జనవరి 26న లో ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ చేస్తున్నాము. నటీనటులు:సాయికుమార్, శ్రీనివాస్ రెడ్డి, నిరోషా,వీర శంకర్, కాశి విశ్వానాథ్, మాధవి లత, ప్రదీప్ రుద్ర, దేవి ప్రసాద్, సూర్య, మహేష్ వడ్డి, చిత్రం శ్రీను దయానంద్ రెడ్డి, శశిధర్ కౌసూరి, కౌశిక్, సత్య, సుజిత్ ( చైల్డ్ ఆర్టిస్ట్ ), సమన్విత ( చైల్డ్ ఆర్టిస్ట్ ), ప్రొడ్యూసర్స్: కె . వి రాజమహి, సునీత రాజేందర్ దేవులపల్లి కో ప్రొడ్యూసర్స్ : సాయి సూరజ్, శ్రీనివాస్ కలంచ, స్టోరీ స్క్రీన్ ప్లే డైలాగ్స్ : కే. వి. రాజా మహి ,డైరెక్టర్స్ : సూరత్ రాంబాబు, కే. బ్రహ్మయ్య ఆచార్య , కృష్ణ మోహన్ మావిటి సాయి సురేంద్రబాబు , మ్యూజిక్ డైరెక్టర్ : స్వర ఎడిటర్ :మహేష్ మేకల కెమెరామెన్స్ : ముజీర్ మాలిక్ అక్షయ్ శ్రీధర్ వెంకట్ మన్నం ఆర్ట్ డైరెక్టర్ :కృష్ణ చిత్తనూరు లిరిక్స్ : మామిడి అక్షిత బోయిన సంపత్ గడ్డం లక్ష్మయ్య అడిషనల్ డైలాగ్స్ ( మౌన శ్రీ మల్లిక్ ) రచన సహకారం :భైరి నిరంజన్ అండ్ దేవేందర్ వి ఎఫ్ ఎక్స్ సతీష్ కోరుకొండ పి.ఆర్వో. శ్రీపాల్ చొల్లేటి పాల్గొన్నారు.

# 'స్వయంభూ' నుండి కొత్త పోస్టర్ విడుదల




భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నిఖిల్ సిద్ధార్థ తన తదుపరి చిత్రాన్ని ప్రకటించిన సంగతి అందరికి తెలిసిందే. ఈ చిత్రానికి 'స్వయంభూ' అనే టైటిల్ ని మూవీ మేకర్స్ లాక్ చేసారు. తాజాగా మూవీ మేకర్స్ మర్యాద పురుషోత్తం అని కూడా పిలువబడే భగవంతుడు శ్రీరాముని వేడుకను జరుపుకుంటూ ఈ పాన్ ఇండియా చిత్రం నుండి కొత్త పోస్టర్‌ను విడుదల చేసారు. ఈ చిత్రంలో నిఖిల్ సరసన జోడిగా సంయుక్త నటిస్తుంది. ఈ పాన్ ఇండియా సినిమాకి రవి బస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ఎం ప్రభాహరన్ సెట్టింగ్స్ డిజైన్ చేయగా, వాసుదేవ్ మునెప్పగారి డైలాగ్స్ అందిస్తున్నారు. ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెల్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

## కొత్త టెలివిజన్ ప్రీమియర్ తేదీని
# లాక్ చేసిన 'స్కంద'



పవర్‌ఫుల్ డైరెక్టర్ బోయపాటి శ్రీను దర్శకత్వంలో టాలీవుడ్ ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని నటించిన పాన్-ఇండియా సినిమా 'స్కంద ది ఎటాకర్' యొక్క శాటిలైట్ రైట్స్ ని స్టార్ మా సొంతం చేసుకున్న సంగతి అందరికి తెలిసిందే. ముందుగా ఈ చిత్రం జనవరి 21, 2024న సాయంత్రం 05:30 గంటలకు స్టార్ మాలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌ను ప్రదర్శించనుంది అని మేకర్స్ ప్రకటించారు కానీ కొన్ని తెలియని కారణాల వాళ్ళ ఈ చిత్రం జనవరి 28, 2024న సాయంత్రం 05:30 గంటలకు స్టార్ మాలో వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్‌ను లాక్ చేసినట్లు సామాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741